


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 287 • పేజీలు : 12 • మంగళవారం 9 జూలై 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


## నీట్ లీక్‌పై సుప్రీం ఆగ్రహం



- నీట్ పేపర్ లీక్ ఎంతమందికి చేరింది
- పేపర్ లీకైనట్లు స్పష్టమవుతున్నందున ఇది తేలాలి
- ఎలా లీక్ అయ్యిందో కూడా తేల్చాలి
- దర్యాప్తు నివేదికను సమర్పించాలని ఆదేశాలు
- నీట్ లీక్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ..వాయిదా

7లో

## ప్లాస్టిక్‌ను దగ్గరకు రానీయకండి





- మట్టి వినాయకులనే పూజించండి - ఆలయాల్లో ఆకుల్లో ప్రసాదాలు ఇవ్వాలి
- పిఠాపురం ఆలయాల నుంచి మొదలు పెట్టండి - అధికారులకు డిప్యూటీ సిఎం పవన్

అమరావతి,జూలై 8 (ఆంధ్రపత్రిక): మరికొన్ని రోజుల్లో వినాయక చవితి పండగ రానున్న నేపథ్యంలో వేడుకల్ని పర్యావరణహితంగా చేసుకోవాలని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి రోజున మట్టి వినాయకుడినే పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు పవన్ ఆదేశించారు. పిఠాపురంలో మట్టి వినాయకుడి మిగతా 7లో

## వైఎస్ఆర్‌ను ఎన్నడూ మరిచిపోలేం



- మంగళగిరిలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు
- షర్మిలను గెలిపించే బాధ్యత మేము తీసుకుంటాం..
- జయంతి వేడుకల్లో పాల్గోన్న సీఎం రేవంత్,భట్టి విక్రమార్క
- ప్రజల పక్షాన వైఎస్ఆర్ అలుపెరుగని పోరాటం..
- ఇందిరమ్మ ఇళ్లు కట్టించిన గొప్ప నాయకుడు వైఎస్ఆర్

మంగళగిరి,జూలై 8 (ఆంధ్రపత్రిక): మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి సీఎం రేవంత్ పాల్గొన్నారు. వైఎస్ఆరు తాము కుటుంబ సభ్యుడిగా భావిస్తామని, ఎన్ని ఏళ్లు గడిచినా ఆయన్ను మరిచిపోలేమని అన్నారు. ఈ సభలోనే సీఎం రేవంత్ ఆసక్తిర వ్యాఖ్యలు మిగతా 7లో

## డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

- రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?
- ఫలించని దిద్దుబాటు చర్యలు



ముంబయి,జూలై 8 : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. ఇది మరింతగా అగాథం లోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.83.47కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి మిగతా 7లో

## బలపరీక్షలో నెగ్గిన సోరెన్



- అనుకూలంగా 45 మంది ఓటు

రాంచి,జూలై 8 : ఝార్ఖండ్ అసెంబ్లీలో నిర్వహించిన బల పరీక్షలో జేఎంఎం నేత, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నెగ్గారు. సోమవారం ఝార్ఖండ్ అసెంబ్లీలో స్పీకర్ రవీంద్రనాథ్ మెహతో సమక్షంలో ఈ బల పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం హేమంత్ సోరెన్‌కు అనుకూలంగా మిగతా 7లో

## 22 నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

అమరావతి,జూలై 8 (ఆంధ్రపత్రిక): ఈ నెల 22 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నటు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టే అంశంపై ఆర్థికశాఖ తర్జన భర్జన పడుతోంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్నే కొనసాగిస్తూ ఆర్డినెన్స్ తెచ్చే అంశంపై ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు మిగతా 7లో




## ఎమ్మెల్సీ స్థానంపై ఈసికి ఆదేశాలు

ఆ ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్నట్లు నోటిపై చేయొద్దు: ఏపీ హైకోర్టు



అమరావతి, జూలై 8 (ఆంధ్రపత్రిక):ఎమ్మెల్సీగా అనర్హత వేటు వేయడంపై జంగా కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్నట్లు నోటిపై చేయొద్దని ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. జంగా కృష్ణమూర్తి మిగతా 7లో

## వికసిత్ భారత్‌కు ప్రజల ఓటు



- దేశాభివృద్ధి కోసమే మోదీ ఆలోచన
- బిజెపి కార్యవర్గ సమావేశాల్లో పురంధేశ్వరి

రాజమండ్రి,జూలై 8 (ఆంధ్రపత్రిక): వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రజలు ఓటు వేశారని భాజ పా ఏపీ రాష్ట్ర మిగతా 7లో

## ఇడుపులపాయలో వైఎస్ జయంతి వేడుకలు..

- నివాళి అర్పించిన జగన్,షర్మిల - ఇద్దరితోనూ ప్రార్థనల్లో పాల్గొన్న విజయమ్మ



కడప,జూలై 8 (ఆంధ్రపత్రిక): వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకుని ఇడుపులపాయలో జగన్,షర్మిలలు వేర్వేరుగా నివాళి అర్పించారు. తొలుత వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ ఇడుపులపాయలో తన తండ్రికి నివాళులు అర్పించారు. ముందుగా వైఎస్ఆర్ మిగతా 7లో

## ఎపిలో మహిళలకు శుభవార్త



- మహిళలకు నెలకు రూ.1500
- తాజాగా మరో కొత్త పథకం అమలు?

అమరావతి,జూలై 8 (ఆంధ్రపత్రిక): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో తామిచ్చిన హామీలను మిగతా 7లో

## సమగ్ర విచారణ జరగాలి

- దొంగను పట్టుకోకుండా ఇసుక పంచితే సాక్ష్యం తొలగించినట్లవుతుంది..
- అక్రమాలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలి
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, జూలై 8 (ఆంధ్రపత్రిక): నియోజకవర్గంలోని గబ్బడ ఇసుక డిపోలో అక్రమ నిల్వలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమగ్ర విచారణకు ఆదేశించారు. అక్రమంగా మిగతా 7లో

## పట్టిసీమతో సిరుల సీమగా కృష్ణాడెల్టా..!



7లో

- నదుల అనుసంధానానికి ఆద్యుడు చంద్రబాబు
- వృథా గోదావరి జలాలలను కృష్ణా ఆయకట్టుకు తరలించారు
- పట్టిసీమ సంగమ ప్రాంతంలో పూజలు చేసిన మంత్రి నిమ్మల

## టెట్ షెడ్యూల్‌లో మార్పులు



- ఎపి టెట్ కొత్త షెడ్యూల్ విడుదల
- ఆగస్ట్ 3 వరకు ఫీజుల చెల్లింపు
- విద్యార్థుల వినతి మేరకు మార్పులు
- అక్టోబరు 3 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు

అమరావతి, జూలై 8 (ఆంధ్రపత్రిక): ఏపీలో టెట్ 2024 జులై సెషన్‌లో విద్యాశాఖ మార్పులు చేసింది. దరఖాస్తు గడువును మిగతా 7లో

## అమల్లోకి వచ్చిన ఉచిత ఇసుక విధానం

- జీవో విడుదల చేసిన చంద్రబాబు ప్రభుత్వం.. - స్టాక్ పాయింట్ల వద్ద వాహనాలు బారులు - హర్షం వ్యక్తం చేస్తున్న కార్మికులు,ప్రజలు



అమరావతి, జూలై 8 (ఆంధ్రపత్రిక): ఏపీలో ఉచిత ఇసుక పాలసీ అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో వచ్చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఇసుక జీవోను సోమవారం మధ్యాహ్నం విడుదల చేసింది. పాత ఇసుక విధానం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ మిగతా 7లో



ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# పోలవరంలో వేగం?

"పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సౌకర్యాలు వుంటాయి" అంటున్నారు బిజెపి నేత,రాష్ట్ర మంత్రి సత్యకుమార్. పోలవరం విషయంలో మొదటి నుంచీ కేంద్ర సహకారం సంపూర్ణంగా అందుతోందని గుర్తుచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడిగా భావించే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కి,ప్రజలకు మేలు జరిగితే అంతకంటే కావలసింది ఏముంది? త్వరితగతిన ప్రాజెక్టు పూర్తయ్యే విధంగా బాధ్యత తీసుకుంటామని ప్రధాని నరేంద్రమోదీ కూడా చెబుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే పట్టుకున్న ప్రాజెక్టులలో అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తిచేయడం ప్రధానంగా కనిపిస్తున్నాయి. పోలవరం వెళ్లి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ కూడా చేశారు. విదేశీ నిపుణులను కూడా రంగంలోకి దింపుతున్నారు. నిరంతరం సమీక్షలు చేస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారులతోనూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. అధికారం చేపట్టాక, ప్రధానమంత్రిని కలిసిన ప్రతిసారీ పోలవరం గురించి గుర్తుచేస్తున్నారు. ఎంత వేగంగా చేసినా నాలుగేళ్లు పట్టవచ్చునని నిపుణుల మాటలను బట్టి అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే చెబుతున్నారు. త్వరగా జాతికి అంకితం చెయ్యాలని చూస్తున్నారు. ఇవన్నీ బాగానే వున్నాయి. కానీ! అన్నింటికంటే ముఖ్యం నిధులు.ఇక్కడ కేంద్ర సంపూర్ణ, సత్వర సహకారం కీలకం. రాష్ట్రంలోనూ,కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నడుస్తోంది. పైపెచ్చు ఆంధ్రప్రదేశ్‌తో, చంద్రబాబుతో మోదీకి రాజకీయంగా చాలా అవసరాలు వున్నాయి. కేంద్రం నుంచి ఏ పని చేయించుకోవాలన్నా ఇదే మంచి తరుణం. ఇదంతా చంద్రబాబుకు తెలియనిది కాదు. ఐనప్పటికీ ప్రతి క్షణం యుగంగా భావించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. ప్రభుత్వంలో భాగస్వామ్యులైన జనసేన, బిజెపికి కూడా వుంది. పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఉపముఖ మంత్రిగా కూడా వున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా వున్న పురందేశ్వరి ప్రస్తుతం లోక్ సభ సభ్యురాలుగానూ వున్నారు. కేంద్రమంత్రి మండలిలోనూ టీడీపీ సభ్యులు వున్నారు. వీరంతా కలిసి కేంద్రంపై ఒత్తిడి తెస్తారని విశ్వసిద్దాం. రాష్ట్రానికి జీవనాడిగా అభివర్ణించే పోలవరం ప్రాజెక్టు గురించి మరోసారి గుర్తు చేసుకుందాం. గోదావరి,కృష్ణా నదులను అనుసంధానిస్తూ పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఈ ప్రాజెక్ట్ బహుళార్ధ సాధక నీటి పారుదల పథకం. ఇది ఆంధ్రప్రదేశ్ లోని కోట్లాది ప్రజల జీవగర్ర. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర పునర్విభజనలో భాగంగా చట్టం చేసింది.ఆ మధ్య డబ్బులు లేవంటూ యూ టర్న్ తీసుకుంది.అది ఏ మాత్రం ఎప్పటికీ న్యాయం కాదు. ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు తెలంగాణ ప్రాంతానికి హైదరాబాద్ వంటి అన్ని వసతులు, ఆదాయ వనరులు కలిగివున్న రాజధాని దక్కింది. ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేదు. ఆదాయం పెద్దగా లేదు.ఇవ్వన్నీ గుర్తెరిగి పార్లమెంట్‌లో అప్పుడు చట్టం చేశారు.ప్రత్యేక హోదా ఇస్తామని తిరుమలస్వామి పాదాల చెంత సాక్షాత్తు ప్రధాని నరేంద్రమోదీ మాట ఇచ్చి తప్పారన్నది చేదునిజం. ఇప్పుడు దీని సంగతి స్తబ్దుగా వుంది. అప్పట్లో కేంద్ర ఆర్ధిక మంత్రిత్వ శాఖ పోలవరం ప్రాజెక్టు వ్యయాన్ని 20వేల కోట్ల రూపాయలకే కుదిస్తూ, ఆర్థిక సాయం చేయలేమని చేతులెత్తేసింది. ఇలా చాలా అన్యాయమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. కరోనా వ్యాక్సిన్లు,తదితర అంశాల పేరు చెప్పి, తమ దగ్గర డబ్బులు లేవని కేంద్ర ప్రభుత్వం అప్పట్లో చెప్పింది. ఇప్పుడు అవే మాటలు వల్లెవేసే పరిస్థితులు లేవు. జగన్ ప్రభుత్వంపై చంద్రబాబు- బాబు తప్పులపై జగన్ విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకోవడం వల్ల వనకూరేది ఏమీ లేదు.పార్టీల రాజకీయాలు ఎప్పుడూ వుంటాయి. గత వైసీపీ ప్రభుత్వంలో వలె ఇప్పుడు కూడా రాష్ట్రంలో డబ్బులు లేవు. అప్పులు ఇంకా పెరిగిపోయాయి. అవసరాలు మరింత పెరిగాయి ఈ ప్రాజెక్టును భరించే శక్తి రాష్ట్ర ప్రభుత్వానికి అస్సలు లేదు. పోలవరం ప్రాజెక్టు ఖర్చును సమీక్షిస్తే స్థూలంగా రెండు రకాలు. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం, భూసేకరణ,పునరావాస ప్యాకేజిలు మొదలైనవి. ఇవన్నీ కలిపి మొత్తంప్రాజెక్టు ఖర్చుగా అంచనా వెయ్యాలి. ఎప్పుడో 1930-40లోనే సర్ ఆర్థర్ కాటన్ నదులను అనుసంధానం చెయ్యమని సూచించారు. 1941లో అప్పటి ప్రభుత్వ ప్రధాన ఇంజనీర్ దివాన్ బహుద్దర్ ఎల్.వెంకటకృష్ణయ్య అయ్యర్ గోదావరిపై పోలవరం వద్ద జలాశయాన్ని నిర్మించాలని ప్రతిపాదించాడు.1946-47లో ప్రఖ్యాత ఇంజనీర్ కె ఎల్ రావు రామ పాద సాగరం పేరుతో ప్రాజెక్టు నివేదిక ఇచ్చారు.తర్వాత చాలా ఏళ్ళ తర్వాత,అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేశారు. 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఈ ప్రాజెక్టులో పురోగతి ప్రారంభమైంది. 2015లో జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించింది.డబ్బులు సంపూర్ణంగా అందుబాటులో వుంటే? ఒక సంవత్సర కాలంలోనే ప్రాజెక్టు సంపూర్ణమవుతుందని ఇంజనీరింగ్ నిపుణులు అప్పుడు అంచనా వేశారు. ప్రాజెక్టు అంచనాలు వివిధ దశల్లో మార్పులకు గురైన సంగతి తెలిసిందే. ప్రారంభంలో 16,716 కోట్లుగా ఉంది. 2017-2018 సమయానికి ప్రాజెక్టు వ్యయం 55వేల కోట్లకు పైగా చేరింది ఇది సవరించిన అంచనా. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,కేంద్ర జలసంఘం,టారిఫ్ నిర్ణయించే ఇంజనీరింగ్ కమిటీ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అందరూ ఈ వ్యయాన్ని అంగీకరించారు. తదనుగుణంగా అనుమతులు కూడా వచ్చాయి. ప్రాజెక్టు ప్రారంభంలో అంచనా ఒక రకంగా ఉన్నా,నిర్మాణ క్రమంలో ఖర్చులు మారుతుంటాయి. ఇది చాలా సాధారణమైన అంశం. దీన్ని కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. కాబట్టి, సంపూర్ణంగా కేంద్రం బాధ్యత తీసుకోవాల్సిందే. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వున్న సమయంలో అంచనాలు భారీగా పెంచారని, అనునూయులకే ప్రాజెక్టులు కట్టబెట్టారని,కోట్లాది రూపాయలు చేతులు మారాయని, పెద్ద స్థాయిలో అవినీతి జరిగిందని వైసిపి ఇప్పటికీ ఆరోపణలు చేస్తోంది. వైసీపీ అవినీతిమయమైన పాలన అందించిందని నేడు టీడీపీ ప్రతిదాడి చేస్తోంది. ఎత్తిపోతల పేరుతోనూ ఇదే తంతు నడిచిందనే విమర్శలు గత చంద్రబాబు ప్రభుత్వంపైన వచ్చాయి. అనవసరంగా ఎత్తిపోతల పేరుతో కోట్లాది రూపాయలు వృధా చేశారని,అసలు ఆ డబ్బుతోనే ప్రాజెక్టు పూర్తి చేయవచ్చనే విమర్శలూ ఉన్నాయి. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత, వాళ్ళ అనునూయులకే ప్రాజెక్టులు కేటాయించారని తెలుగుదేశం విమర్శిస్తోంది. ఈ విమర్శలు, రాజకీయాలు పక్కనే పెడితే, పోలవరం ప్రాజెక్టు సత్వరమే పూర్తి కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతం ప్రభుత్వం తప్పులు, ఇప్పటి ప్రభుత్వం తప్పులు, కేంద్ర ప్రభుత్వం తప్పులు అంటూ ఒకరినొకరు తప్పుల చిట్టా చదవడం వల్ల వల్ల కాలయాపన తప్ప ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదు.అవినీతి జరిగివుంటే, విచారణ నిజాయితీగా జరగాలి. దోషులకు తగిన శిక్షలు పడాలి, పడి తీరాలి కూడా. ప్రస్తుత అంశం,ప్రాజెక్టు పూర్తి చెయ్యడమే. కేంద్ర ప్రభుత్వమే చొరవ తీసుకొని, ప్రపంచ బ్యాంకు నుంచో, ఆసియన్ డెవలెప్ మెంట్ బ్యాంకు నుంచో, ఏవో బ్యాంకుల నుంచి కేంద్ర ప్రభుత్వం హామీగా ఉండి ప్రాజెక్టుకు నిధులు సమకూర్చడమే ముందున్న ప్రధాన కర్తవ్యం.ఇంతవరకూ ఎంత శాతం పని పూర్తయింది, ఎంత ఖర్చయింది,కేంద్ర ప్రభుత్వం ఎంత ఇచ్చింది,ఆ డబ్బు ఏ విధంగా ఇప్పటి వరకూ ఖర్చు పెట్టారు, ఇంకా జరగాల్సిన పని ఎంత, ఎంత ఖర్చవుతుంది, ఎంత సమయం పడుతుందనే అంశాలపై కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సమీక్ష నిర్వహించాలి. తొలిగా కేంద్ర,రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రులు, అధికారులు సమావేశమవ్వాలి.తర్వాత ప్రధాన మంత్రితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భేటీ అవ్వాలి. ప్రస్తుతానికి కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, బిజెపి-టీడీపీ మధ్య, ప్రధానమంత్రి నరేంద్రమోదీ-ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్య స్నేహపూర్వక వాతావరణమే నడుస్తోంది. ఈ తరుణంలో ఇద్దరూ కలిసి సాగాలి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా కేంద్రానికి అప్పచెప్పడమే సరియైన పద్ధతి.వారు ఏ కాంట్రాక్టర్‌కు ఈ ప్రాజెక్టును కేటాయించినా, బడ్జెట్ విషయం ఎంతైనా, పూర్తిగా కేంద్ర నిర్ణయానికి వదిలివెయ్యడమే వివేకమైన చర్య. ఇది తప్ప ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి ఇంకొక మార్గం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి తన బలాన్ని పెంచుకోవాలనే ఆలోచనలో ఉంది.ప్రత్యేక హోదా ఇవ్వలేదనే కోపం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉంది.2019ఎన్నికల్లో బిజెపికి ఘోరమైన ఫలితాలు రావడానికి ప్రత్యేక హోదా కూడా ఒక ప్రధానమైన కారణమే. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి బలపడటానికి పోలవరం ప్రాజెక్టును ఒక బలమైన ఆయుధంగా ఉపయోగించుకోవచ్చని కొందరు రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.ఈ అంశంలో అధికారంలో ఉన్న టీడీపీ,బిజెపి రాష్ట్ర నాయకులు వ్యూహాత్మకంగా ముందుకు సాగి,కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకోవడమే శరణ్యం. జనసేన నేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ముఖ్యభూమిక పోషించాలి. ఢిల్లీలో తనకున్న పరపతిని ప్రయోగించాలి. ఇలా చేస్తే జనసేనకు, అధినేతకు మంచి జరుగుతుంది. ఇది అనుకున్నట్లుగా పూర్తయితే కోట్లాది మంది ప్రజలతో పాటు, కూటమి మొత్తానికి ఆయా స్థాయిలలో రాజకీయమైన ప్రయోజనం నెరవేరుతుంది.

అందరికీ మంచి జరుగుతుంది.

# పారిశ్రామిక పెన్నిధి, రాజకీయ నిధి

# బోళ్ళ బుల్లి రామయ్య



ఆయనకు రాజకీయాలు తెలియవు. అయిదు పదుల వయసు దగ్గర పడుతున్నా, రాజకీయాలవైపు దృష్టి సారించిన సందర్భాలు లేవు. తాను చదివిన ఉన్నత చదువులను సార్థకం చేసుకోటానికే ఆయనకు సమయం సరిపోయేది కాదు. తాను నిర్వహిస్తున్న పారిశ్రామిక రంగాన్ని ఉన్నత స్థానంలో చూడాలన్నదే వారి తపన, తాపత్రయం కూడా."శోధించితే సాధించలేనిది లేదు" అంటారు. ఆ మాటను ఆయన సార్థకం చేశారు. భారత అంతరిక్ష పరిశోధనారంగంలో కీలక భూమిక పోషించే రాకెట్ ఇంధనాన్ని, తన పరిశ్రమ ద్వారా అందించగలిగిన ధీశాలి. ప్రపంచ కీర్తి నార్జించిన ధీరోదాత్తుడు. అటు పారిశ్రామిక రంగంలో అత్యున్నత స్థాయిలో కీర్తి పతాకాన్నెగరవేస్తూ, ఇటు రాజకీయ రంగంలో అడుగుపెట్టారు. తొలి అడుగుతోనే పార్లమెంటులో కాలు మోపారు. తనను పార్లమెంటుకు పంపిన నియోజకవర్గం నుంచే నాల్గుసార్లు ఎం.పి.గా విజయం సాధించిన విజయ దురంధరుడు బోళ్ళ బుల్లిరామయ్య. 1946 జూలై 9న బోళ్ళ బుల్లిరామయ్య తూర్పు గోదావరి జిల్లా తాటిపాకకు సమీపంలోని పెదపట్నం అగ్రహారంలో జన్మించారు. తల్లి రామలక్ష్మి. తండ్రి వీర వెంకన్న. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి షుగర్ టెక్నాలజీలో బి.యస్.సి. ఆనర్స్ డిగ్రీ అందుకొన్నారు. కెమికల్ జీవితంలో స్థిరపడటానికి, ప్రపంచ కీర్తి నార్జించటానికి అది మొదటి సోపానం. అక్కడితో ఆయన సరిపెట్టుకొని ఇతర రంగాలవైపు దృష్టి సారించి వుంటే సాధారణ, సామాన్య మనిషిగా చరిత్రలో నిలిచిపోయేవారే ! సాధించిన వానితో సరిపెట్టుకోవటం పొరపాటని పెద్దలు అంటారు. బుల్లిరామయ్య అలా సరిపెట్టుకోలేదు. అమెరికా వెళ్ళారు. విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజనీరింగ్లో పి.జి. చేశారు. అరిబోనా యూనివర్సిటీ నుంచి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో డాక్టరేట్ అందుకొన్నారు. స్వదేశానికి తిరిగి వచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా దొమ్మేరు గ్రామానికి చెందిన వెంకట రమణమ్మను వివాహమాడారు. ప.గో. జిల్లాను పారిశ్రామికరంగంలో గుర్తింపు తెచ్చిన ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్కి వెంకట రమణమ్మ మేనకోడలు. విదేశాల్లో ఉన్నత చదువులుచదివిన బుల్లిరామయ్యను 1953లో తన సంస్థ ఆంధ్ర షుగర్స్‌కి ఆహ్వానించారు హరిశ్చంద్ర ప్రసాద్. ఆంధ్ర షుగర్స్ ఉద్యోగిగా చేరిన బుల్లిరామయ్య అంచెలంచెలుగా ఎదిగారు. తణుకులోని చక్కర కర్మాగారంలో ఉద్యోగ జీవితం ప్రారంభించిన బుల్లిరామయ్య ఆ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టరు లాంటి ఉన్నతస్థాయి పదవులను సమర్ధవంతంగా నిర్వహించారు. చక్కర రంగానికి, ఇంధన రంగానికి అవినాభావ సంబంధం ఉంది. మనకు నిత్య అందుబాటులో ఉండే పెట్రోలు చెరకు ఆధారంగానే తయారవుతుంది. చెరకు రసాన్ని చక్కరగా మార్చే ప్రక్రియలో 'మలాసిస్' అనే వ్యర్థ పదార్థం వెలువడుతుంది. ఆ వ్యర్థపదార్థాల ఆధారంగా పెట్రోలు రూపొందించ బడుతుంది. అలాంటి ప్రక్రియను ఆంధ్రప్రదేశ్లో ప్రారంభించింది 'ఆంధ్ర షుగర్స్' అని చెపుతుంటారు. కాలగమనంలో మరికొన్ని ఫ్యాక్టరీలకు పెట్రోలు తయారీ విస్తరించింది. ఆ దశలో బుల్లిరామయ్య దృష్టి రాకెట్ ఇంధనం తయారీ వైపు మళ్ళింది. ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ప్రోత్సహించారు. కొంత కాలానికి, కొన్ని ప్రయోగాల తర్వాత రాకెట్ ఇంధనాన్ని తయారు చేసి, అంతర్జాతీయ కీర్తిని ఆంధ్ర షుగర్స్కి అందించారు. మేధావుల జీవితం ఒకే బాటలో నడవదంటారు. బుల్లిరామయ్య జీవితం అందుకు ఉదాహరణ. పారిశ్రామికరంగంలో తల మునకలై, కొత్త ఆవిష్కరణల కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న బుల్లిరామయ్య జీవితంలో 1983 కొత్త రూపు తెచ్చింది. నటరత్న నందమూరి తారక రామారావు "తెలుగు దేశం" పార్టీని స్థాపించారు. కొత్త నాయకత్వాన్ని రాజకీయాలకు అందించే ప్రయత్నంలో ముందుకు సాగుతున్న రామారావుకు బుల్లిరామయ్య గురించి తెలిసింది. పార్టీలోకి రమ్మని ఆహ్వానించారు. ఆంధ్ర షుగర్స్ అధినేత ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్కి అంతకుముందే రాజకీయాలతో సంబంధాలున్నాయి. 1955 తణుకు శాసనసభా స్థానం నుంచి హరిశ్చంద్ర ప్రసాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి, సుమారు 7 వేల ఓట్ల తేడాతో సి.పి.ఐ. అభ్యర్థి సి.యస్. చౌదరిని ఓడించారు. 1962లో కూడా అదే నియోజకవర్గం నుంచి పోటీచేసి, స్వతంత్ర అభ్యర్థి పి.హెచ్.ఇంద్రను 111 ఓట్ల స్వల్ప తేడాతో ఓడించిన హరిశ్చంద్ర ప్రసాద్ 1967 ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. అటు తర్వాత ఆయన ప్రత్యక్ష రాజకీయాల నుంచి వైదొలగి పారిశ్రామిక రంగానికే పరిమితమయ్యారు. ఆ దశలో దగ్గర బంధువు, పరిశ్రమలో సహచరుడు అయిన బుల్లిరామయ్యకు తెలుగుదేశం నుంచి ఆహ్వానం రావటంతో హరిశ్చంద్ర ప్రసాద్ ప్రోత్సహించి ముందుకు నడిపించారు. ఆ విధంగా బుల్లిరామయ్య తెలుగుదేశంలో చేరారు.1983లో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 200 కి మించి స్థానాల్లో గెలిచి, అధికారం చేపట్టింది. 1984లో పార్లమెంటు ఎన్నికలు అనివార్యమయ్యాయి. ప.గో. జిల్లా ముఖ్య పట్టణమైన ఏలూరు నుంచి పార్లమెంటుకు పోటీచేయమని ముఖ్యమంత్రి ఆదేశించారు. 1,11,652ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి వి.వి.ఆర్. పార్థసారధిని తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన బుల్లిరామయ్య ఓడించారు. 1991లో కూడా ఏలూరు నుంచి పోటీచేసి, కాంగ్రెస్ అభ్యర్థి ఘట్టమనేని కృష్ణ (సినీ నటుడు) ను 47,655 ఓట్ల తేడాతో ఓడించారు.1996లో మళ్ళీ ఏలూరునుంచే పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి మాగంటి వెంకటేశ్వర రావు (బాబు)కు 1,635 ఓట్ల స్వల్ప తేడాతో ఓడించారు. 1999లో మళ్ళీ అక్కడే పోటీచేసి చిరకాల ప్రత్యర్థి మాగంటి వెంకటేశ్వరరావును 62,221 ఓట్ల తేడాతో ఓడించారు. 1989లో జి.కృష్ణ చేతిలో ఓటమి పాలైన బుల్లిరామయ్య, 1998లో మాగంటి వెంకటేశ్వరరావు చేతిలో ఓటమి పాలై హ్యాట్రిక్ విజయాన్ని కోల్పోయారు. యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థిగా ఇ.కె. గుజ్రాల్ భారత ప్రధానిగా కొనసాగిన కాలంలో ఏలూరు నుంచి యం.పి.గా గెలిచిన బుల్లిరామయ్య వాణిజ్యశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించటంతో పాటు, పలు పార్లమెంటు స్థాయీ సంఘాల్లో సభ్యుడిగా కొనసాగారు. ప.గో. జిల్లాలో పార్లమెంటు సభ్యునిగా నాల్గుసార్లు గెలిచినవానిగా గుర్తింపు పొందారు. పారిశ్రామిక రంగంలో ఉన్నత ప్రమాణాలు సాధిస్తూ, పెద్దల బలవంతం మీద రాజకీయాల్లో చేరినప్పటికీ, దానిలో కూడా రాణించిన ఘనుడు బుల్లిరామయ్య. దేశ ప్రయోజనాల కోసం పారిశ్రామిక రంగాన్ని, సమాజ ప్రయోజనాల కోసం రాజకీయ రంగాన్ని సవ్యసాచిలా నడిపించారు. వారి సహాయ సహకారాలతో ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పబడ్డాయి. ప్రతిక్షణం ప్రజల కోసం, ప్రజాశ్రేయస్సు కోసం పరితపించిన బోళ్ళ బుల్లిరామయ్య 2018 ఫిబ్రవరి 14న కన్ను మూశారు.

- దాసరి ఆళ్వారస్వామి

# బోనాలు తెలంగాణ

# సంస్కృతికి ప్రతీక



గ్రామదేవతల పూజలకు ఉద్దేశిత మైనది, తెలుగు జానపదుల సంస్కృతిక వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలుస్తున్నది బోనాల పండుగ. ఇది తెలంగాణ సాంప్రదాయాల ప్రత్యేకతను, విశిష్టతను చాటిచెప్పే పండగ. జూలై లేదా ఆగస్టు మాసంలో వచ్చే ఆషాడం వచ్చిందంటే, తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో జాతర సందడి నెలకొంటుంది. ఎక్కడ చూసినా భక్తిశ్రద్ధలతో మహిళలు సమర్పించే బోనాలే దర్శన మిస్తాయి. ప్రాచీన కాలంలో ఋతువులు మారి, ఆషాడంలో వర్షాలు కురిసి, వాతావరణ మార్పులతో, కలరా ప్లేగు లాంటి మహమ్మారి వ్యాధులు సంక్రమించే క్రమంలో, వైద్య సౌకర్యాలు లేని స్థితిలో, దేవతలను కొలవడం జరిగేది. 1813 లో భాగ్యనగరంలో వేలాది మంది గురైన సందర్భంలో, మహంకాళిని కొలవడం వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టిందని, అప్పటి నుండి రాష్ట్ర రాజధాని లోనూ, బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు వాడుక. గోల్కొండ కోటలో జగదాంబికా ఆలయంలో, అబుల్ హసన్ తానీషా పాలనా సమయంలో, ప్రధాని సైనికాధికారులుగా ఉన్న అక్కన్న, మాదన్నల కాలంలో, బోనాల ఉత్సవాలు ప్రారంభమైనట్లు కథనాలు. 1908లో మూసీకి వరదలు వచ్చినప్పుడు, నిజాం మీర్ మెహబూబ్ అలీ ఖాన్, మంత్రి కిషన్ ప్రసాద్ ను, ఏమి చేయాలని సలహా కోరగా, ఇది అమ్మవారి ఆగ్రహం ఫలితమేనని, ఆమెను శాంతింప చేయడానికి, పూజలు నిర్వహించాలని మంత్రి, ప్రభువుకు వివరించిన సందర్భంలో, నిజాం ప్రభువు లాల్ దర్వాజా సింహ వాహిని మహంకాళి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, ముత్యాలు, పట్టు వస్త్రాలు, సమర్పించి పూజలు నిర్వహించిన ఫలితంగా, వరదలు తగ్గుముఖం పట్టాయని చెబుతారు. తర్వాత కాలంలో, స్థానికులు సదరు ఆలయాన్ని పునరుద్ధరించి, 1968లో కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురువులచే, విగ్రహ ప్రతిష్ట చేయించడం జరిగింది. 7వ నిజాం కాలం నుండి, సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయంలో, బోనాల ఉత్సవాలు జరుగు తున్నాయి. హైదరాబాద్ లో ప్రస్తుతం వందలాది చిన్న, పెద్ద ఆలయాలలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావ అనంతరం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వ అనుసరణీయమైన పండగైన బోనాలను, "రాష్ట్ర పండుగ"గా నిర్వహిస్తున్నారు. "భోజనం" ప్రకృతి కాగా "బోనం" వికృతి. జానపదులు తమకు ఇష్టమైన గ్రామ దేవతలకు సమర్పించే "నివేదనలే బోనాలు". పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, అంకాలమ్మ, డొక్కలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ, నాయకమ్మ, మొదలైన పేర్లతో పిలిచే దేవతల గుళ్ళను, ఈ సందర్భంగా దేదీప్య మానంగా అలంకరిస్తారు. బోనాన్ని కొత్త కుండలో వండి, దానితోపాటు పాలు, పెరుగు, బెల్లం, కొన్ని చోట్ల ఉల్లిపాయలతో కలిపిన బోనాన్ని, మట్టి లేక రాగి కుండలో నుంచి తమ తలపై ఉంచుకొని, ఆటగాళ్ళతో, డప్పుల తదితర వాద్యాలతో, గుడికి చేరుకుంటారు. ఈ బోనాల కుండలను, చిన్న చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక తడి తెల్ల ముగ్గుతో, అలంకారం చేసి, దానిపై దీపాన్ని ఉంచుతారు. ఆషాడ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వెళుతుందని గ్రామీణుల విశ్వాసం. అందుకే తమ కూతురు తమ సొంత ఇంటికి లేదా ఆమె పుట్టింటికి వచ్చిన భావనతో ప్రేమానురాగాలు, పుట్టి పడగా, భక్తిశ్రద్ధలను మేళవించి, బోనాలను నివేదిస్తారు. గత కొంత కాలంలో వేరు వేరు ప్రాంతాలలో దీనిని "పెద్ద పండగ", "ఊర పండగ" లాంటి పేర్లతో పిలిచేవారు. తర్వాతి కాలాన బోనాలుగా పిలుస్తున్నారు. పూర్వకాలంలో దుష్టశక్తులను పారద్రోలేందుకు, ఆలయ ప్రాంగణం బలి ఇవ్వడం జరిగేది. నేడు యాటల పేరున మేకలను లేదా కోడిపుంజులను బలి ఇవ్వడం ఆచారమైంది. పండుగ సందర్భంగా, స్త్రీలు కొత్త బట్టలు, పట్టు చీరలు, నగలు ధరించి, బోనాలు మోస్తూ వెళుతుండగా, మోసుకెళ్తున్న కొందరికి పూనకం (అమ్మవారు ఆ వహిస్తారని నమ్మక) రాగా, వారిని శాంతింప చేసేందుకు, ఆలయ సమీపాన వారి పాదాలపై నీళ్ళు కుమ్మరిస్తారు. అమ్మవారి ఇ సోదరుడైన పోతరాజును, ప్రతిబింబించే ఒక బలిష్టకాయుడు, ఒంటిపై పసుపు, నుదుటిపై కుంకుమ, కాళ్ళకు గజ్జలు కలిగి, చిన్న ధోవతి ధరించి, వాద్య ధ్వనులకు అనుగుణంగా నర్తిస్తాడు. పూజారంభకునిగా, భక్త జన రక్షకునిగా భావించబడతాడు. కొరడాలతో కొట్టుకుంటూ, వేపాకులను చుట్టుకుని, పూనకం వచ్చిన భక్తులను, అమ్మవారి సన్నిధికి తీసుకెళ్తాడు. అమ్మవారికి నివేదన అనంతరం విందు భోజనాలు ఆరగిస్తారు. ఈ కార్యక్రమంలో జాతర అనంతరం, పోతరాజుకూ పూనకం రాగా, వికృతమైన ఆగ్రహాన్ని శాంత పరచుటకు, కొమ్ములున్న మేకపోతును అందించగా, పోతరాజు తన దంతాలతో, మేక తల మొండెం వేరు చేసి, పైకి ఎగరవేస్తారు. పండుగ మొదటి రోజు నుండి, చివరి నిమజ్జనం దాకా, అత్యంత భక్తి తత్పరతతో వాతావరణం ఉంటుంది. బోనాల సమర్పణ వల్ల, ప్రధానంగా దేవతలు శాంతించి, అంటురోగాల బారిన పడకుండా కాపాడుతానని భక్తుల విశ్వాసం. బోనాల ఉత్సవాలు గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఈ నెల 7వ తేదీన గోల్కొండ బోనాలతో పండుగ ప్రారంభం కాగా, జూలై 29న అంబారీ ఊరేగింపుతో ఉత్సవం ముగుస్తుంది. జూలై 21న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు, 22న ఉదయం 9:30 గంటలకు రంగం కార్యక్రమాలు ఉంటాయి. ఇక జులై 29న అక్కన్న, మాదన్న ఆలయం దగ్గర అంబారీ ఊరేగింపు ఉంటుంది రాష్ట్రంలోని 28 ఆలయాల్లో ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తామని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.

- రామ కిష్టయ్య సంగనభట్ల

# మండోదరి

మండోదరి నిజానికి ఒక దేవత. చాలా అందగత్తె. ఒకసారి ఆమె కైలాసంలో శివపార్వతులను దర్శించుకునేందుకు వెళ్లడమూ, అదే సమయానికి పార్వతీ దేవి తన కుమారులను చూసేందుకు పక్కకు వెళ్లడమూ జరిగాయి. అప్పుడు మండోదరి చూపు శివుడిపై పడింది. ఈ విషయాన్ని గ్రహించిన పార్వతీ దేవి మండోదరిని కప్పగా మారమని శాపం పెడుతుంది. ఆమె కప్పగా మారాక పార్వతి ఆమెను బావిలో పడేస్తుంది. మండోదరి అసలు పేరు మధుర. కానీ శాపవశాన కప్పగా మారడం వల్ల ఆమెకు మండోదరి అనే పేరు వచ్చింది. అయితే శివుడు మండోదరికి 12 ఏళ్ల తరువాత శాప విముక్తి అవుతుందని, అనంతరం ఆమె మునుపటిలాగే అందగత్తె అవుతుందని చెబుతాడు. 12 ఏళ్లు పూర్తయ్యాక మండోదరికి శాప విముక్తి అవుతుంది. కానీ బావిలోనే ఉండి సహాయం కోసం పిలుస్తుంది. అదే సమయానికి అటుగా వచ్చిన మయాసురుడు, అతని భార్య హేమలు మండోదరి అరుపులు విని బావి దగ్గరకు వచ్చి చూస్తారు. అనంతరం వారు మండోదరిని బావి నుంచి రక్షిస్తారు. అయితే వారు మండోదరిని తమకు దేవుడిచ్చిన పుత్రికగా భావించి తమతో రమ్మంటారు. ఆమె వారితో వెళ్లిపో తుంది. తరువాత కొంత కాలానికి రావణుడు మండోదరిని చూసి ఆమెను పెళ్లి చేసుకుంటానని మయాసురున్ని అడుగుతాడు. అందుకు అతను ఒప్పుకో గానే ఇద్దరి పెళ్లి జరుగుతుంది. ప్రస్తుతం జోధ్‌పూర్‌లో ఉన్న మండోర్ అనే ప్రాంతాన్ని మండోదరి జన్మస్థలం అని చెబుతారు. రావణున్ని పెళ్లి చేసుకున్నాక ఆమె అతనితో కలిసి లంకకు వెళ్తుంది. రావణుడు క్రూరుడు. కానీ అతని భార్య మండోదరి చాలా అణకువ కలిగిన, జాలి, దయ ఉన్న వ్యక్తి. సీతను అపహరించుకు వచ్చాక ఎంత చెప్పినా సీత రావణుడితో ఉండేందుకు అంగీకరించదు. సీతను రావణుడు చంపాలని చూస్తాడు. కానీ మండోదరి వద్దని వారిస్తుంది. సీత కోసం హనుమంతుడు లంకకు వచ్చినప్పుడు మండోదరిని చూసి సీత అని భ్రమిస్తాడు. కానీ సీత అయితే అంతఃపురంలో సంతోషంగా ఎందుకు ఉంటుంది? అని అనుమానం వచ్చి లంకంతా గాలించి సీతను వెదికి పట్టుకుంటాడు. మండోదరికి ముగ్గురుకుమారులు. మేఘనాథుడు, అక్షయ కుమారుడు, అతికాయుడు. సీతను వదిలేయమని, రాముడికి అప్పగించమని మండోదరి చెబుతుంది. అయినప్పటికీ రావణుడు వినిపించుకోడు. రావణుడు చనిపోయాక మండోదరి ఆత్మహత్య చేసుకోవాలనుకుంటుంది. కానీ రాముడు వారిస్తాడు. పాపాలను హరించే పంచకన్యలలో మండోదరి ఒక కన్య అని చెబుతారు.



-సేనాధిపత్యం రమేష్

# సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రమాద ఘటన

## మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం

- సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు చాలా దురదృష్టకరం
- యాజమాన్యం, ప్రభుత్వం నుంచి క్షతగాత్రులకు తక్షణ సాయం
- నష్టపరిహారంపై త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రి ప్రకటన
- శ్రీ వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య బీమా సేవల శాఖ మంత్రివర్యులు



**జగ్గయ్యపేట, జూలై 8, (ఆంధ్రపత్రిక) :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటన బాధితులను రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య బీమా సేవల శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. సోమవారం విజయవాడలోని మణిపాల్ (8 మంది), ఆంధ్రా ఆస్పత్రుల్లో (8 మంది) చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిన ఘటన చాలా దురదృష్టకరమన్నారు. మొత్తం 16 మంది గాయపడ్డారని, వీరిలో మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మరణించారని తెలిపారు.

### మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం

మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందించేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు వెల్లడించారు. బాధితుల కుటుంబసభ్యులకు ప్రమాద సమాచారం పంపించడం జరిగిందన్నారు. క్షతగాత్రుల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్మికులకు ఈఎంఐ, ఇన్సూరెన్స్ వంటి పథకాలను కార్మికులకు సదరు సిమెంట్ ఫ్యాక్టరీ వర్తింపజేస్తున్నదీ లేనిదీ విచారించి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. క్షతగాత్రులకు యాజమాన్యం, ప్రభుత్వం నుంచి తక్షణ సాయం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



### నష్టపరిహారంపై త్వరలోనే ప్రకటన..

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందుతోందని, మృతుడు ఆవుల వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. గాయపడినవారిలో స్వామి, అర్జునరావు, గోపీ నాయక్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు పేర్కొన్నారు. పేలుడు ధాటికి సైదా అనే వ్యక్తికి గొంతు వద్ద బలమైన గాయం జరిగిందని, మరో క్షతగాత్రుడు శివనారాయణ కంటిచూపు 95 శాతం దెబ్బతిందని వెల్లడించారు. బాధితులందరికీ నష్టపరిహారంపై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఫ్యాక్టరీ పేలుడు ఘటన బాధితులను పరామర్శించి మాట్లాడుతూ.. ప్రభుత్వం వారిని అన్నివిధాల ఆదుకుంటుందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ కమిషనర్ ఎం.శేషగిరిబాబు, విజయవాడ ఆర్డీవో బి.హెచ్. భవానీ శంకర్, డీఎంహెచ్‌వో ఎం. సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

# 3వ డివిజన్‌ను మోడల్ గా తీర్చిదిద్దుతాం

## డొంకరోడ్డులో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం
## డివిజన్ పర్యటనలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్





**విజయవాడ, జూలై 8, (ఆంధ్రపత్రిక) :** నియోజకవర్గంలోని 3వ డివిజన్లో సమస్యలన్నింటిని పరిష్కరించి మోడల్ డివిజన్గా తీర్చిదిద్దుతానని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ కామినేని నగర్ డొంక రోడ్డు ఏరియాలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించి స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కామినేని నగర్ డొంక రోడ్డులో రూ.8.13 లక్షలతో మురుగు కాలువ మరమ్మత్తుల పనులకు గద్దె రామమోహన్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. శానిటరీ సిబ్బందిని పిలిపించి పొంగుతున్న డ్రైనేజీలను వెంటనే క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజను తాను దత్తత తీసుకుని డివిజన్లోని ప్రధాన సమస్యలు అయిన డ్రైనేజీ, రహదారుల సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. కొద్ది పాటి వర్షానికే ఇక్కడి రోడ్లు వరద ముంపునకు గురవ్వుతున్నాయని, అందువల్ల ఇక్కడి సమస్యలపై తాను ప్రత్యేకంగా దృష్టి పెట్టి పరిష్కరిస్తానని చెప్పారు. ఇక్కడ వరదనీటి ముంపు సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేకంగా సంప్పు నిర్మాణం చేస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఏపీఐఐసీ కాలనీలో ఇదే విధంగా ఉన్న సమస్యను సంప్ నిర్మాణంతో పరిష్కరించామని చెప్పారు. వరద నీటి ముంపు సమస్య పరిష్కారం అయిన తర్వాత ఈ డొంకరోడ్డులోని వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హౌసింగ్ స్కీమ్లో భాగంగా ఇక్కడి వారికి ప్రభుత్వమే పక్కా ఇళ్ళు నిర్మాణం చేయించేలా చూస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ముందుగా డ్రైయిన్ సమస్యను పరిష్కరించి ఆ సమస్య నుంచి వీరికి బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తునని చెప్పారు. ప్రభుత్వం నిధులతో పాటుగా నా వ్యక్తి గత నిధులతో కూడా ఈ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించి మోడల్ డివిజన్గా తీర్చిదిద్దుతానని చెప్పారు. 'ఐలా' ఛైర్మన్ సుంకర దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ మురికికూపంగా ఉన్న 3వ డివిజన్లో సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చి నెల రోజులు కాకుండానే ఈ స్థాయిలో అభివృద్ధి జరుగుతుంటే ఇక ఐదు సంవత్సరాల్లో మరెంతగానే అభివృద్ధి చెందుతుందనే నమ్మకం కలుగుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటోనగర్ పనులతో కళకళ లాడుతుందన్నారు. ఆటోనగర్లో వ్యాపారం జరగడం ద్వారా ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో ఆదాయం వస్తోందని, కార్మికులకు మెండుగా ఉపాధి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, గుత్తికొండ కృష్ణమోహన్, గద్దె రమేష్, యలమంచిలి రాజేంద్ర ప్రసాద్, గుంజా ఏసుబాబు, నక్కా ఓంకార్, ఈశ్వర్ పేరేపి, కోడూరు ఆంజనేయ వాసు తదితరులు ఉన్నారు.

## ఆయిల్ పామ్ రైతుల కోసం తమిళనాడులో మొదటి సమాధాన్ కేంద్రాన్ని ప్రారంభించిన గోద్రెజ్ అగ్రోవెట్




**విజయవాడ, జూలై 8, (ఆంధ్రపత్రిక) :** గోద్రెజ్ ఆగ్రోవెట్ యొక్క ఆయిల్ పామ్ ప్లాంటేషన్ వ్యాపారం, తమిళనాడులోని తంజావూరులో తన మొదటి సమాధాన్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు వెల్లడించింది. ఆయిల్ పామ్ రైతులకు సమగ్ర విజ్ఞానం, ఇన్‌పుట్‌లు, సాధనాలు, సేవలు, పరిష్కారాల సమగ్ర ప్యాకేజీని అందించే ఈ ఏకీకృత పరిష్కార కేంద్రం.. రైతులు తమ దిగుబడిని పెంచుకోవడానికి, వారి లాభదాయకతను మెరుగుపరచడంలో కీలకంగా నిలువనుంది. అత్యాధునిక సాంకేతికత, ప్రపంచ అత్యుత్తమ పద్ధతులతో రైతులకు సాధికారత కల్పిస్తూ, ఆయిల్ పామ్ సాగులోకి ప్రవేశించడం గురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి సమాధాన్ రైతులకు సహాయం చేస్తుంది. తద్వారా వారి ఆదాయంలో స్థిరమైన వృద్ధిని సాధించవచ్చు.

## బీజెడ్53ఎల్ డిస్‌ప్లేతో సోనీ ప్రో బ్రావియా శ్రేణి టీవీలు



**విజయవాడ, జూలై 8, (ఆంధ్రపత్రిక) :** సోనీ ఇండియా యొక్క ప్రొఫెషనల్ బ్రావియా డిస్‌ప్లే ఫ్యామిలీ కొత్త 98 ఇంచుల బీజెడ్53ఎల్‌తో విస్తరిస్తోంది. కార్పొరేట్, విద్య, రిటైల్ అప్లికేషన్‌లకు అనువైన ఈ డిస్‌ప్లే సోనీ యొక్క వినూత్నమైన డీప్ బ్లాక్ నాన్-గ్లేర్ కోటింగ్ టెక్నాలజీతో పాటు, అదనపు ఫీచర్‌లను కలిగి ఉంటుంది. 98 మోడల్ సోనీ యొక్క ప్రస్తుత డీప్ బ్లాక్ నాన్-గ్లేర్ అవకాశాలైన 55, 65, 75, 85 ఇంచుల ఎంపికలను సంపూర్ణం చేస్తుంది. బీజెడ్53ఎల్ ప్రొఫెషనల్ బ్రావియా డిస్‌ప్లే ఈ నెల 15వ తేదీ నుండి రూ. 20 లక్షల ధరలో అందుబాటులో ఉంటుంది.

# నూజివీడులో ఘనంగా వైఎస్సార్ జయంతి




**నూజివీడు, జూలై 8, (ఆంధ్రపత్రిక) :** నూజివీడు పట్టణంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన వైసిపి నాయకులు, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు హాజరయ్యారు. స్థానిక చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను వైసీపీ నాయకులు కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నటికీ మర్చిపోలేని మరవలేని ఏకైక నాయకుడు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన దారిలోనే ఆయన కొడుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ఆయన అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ప్రతి ఒక్కరికి అందేలా చేశారని ప్రస్తుతం అధికారం లేకపోయినా మరల రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తప్పకుండా అధికారం లోకి వస్తారని తెలిపిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌ఈ అన్నారు కార్యక్రమం లో నూజివీడు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళి, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, పట్టణ వైసిపి అధ్యక్షులు శీలం రాము, కౌన్సిలర్లు వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## నగరనాడు అధ్యక్షుడు పోతిన వరప్రకాష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, జూలై 8, (ఆంధ్రపత్రిక):** మాజీ ముఖ్యమంత్రి, పేదలపాలిట పెన్నిధి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు నగరనాడు రాష్ట్ర అధ్యక్షులు పోతిన వరప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సోమవారం స్థానిక 52వ డివిజన్‌లోని స్వర్గీయ వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించి మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతిన వరప్రకాష్ మాట్లాడుతు స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి తన పరిపాలన ద్వారా ప్రజల్లో చెక్కుచెదరని స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీలిమ, మంజుభార్గవి, శ్రీను, బైపిల్ల రమేష్, ముదిలి ప్రసన్న, శంకర్ నాయుడు, కళ్యాణ్, రాజేష్, రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యరడ్ల ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, జూలై 8, (ఆంధ్రపత్రిక) :** అపభగీరథుడు, పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆపద్బాంధవుడుగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమం 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి ఆద్వర్యంలో ఘనంగా జరిగింది. సోమవారం 40వ డివిజన్ బ్యాంక్ సెంటర్ వైయస్సార్ విగ్రహం దగ్గర తొలుత రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కేకు కటింగ్ పేదలకు పండ్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ షేక్ ఆసిఫ్ పాల్గొన్నారు. వైసీపీ నాయకులు పోతిరెడ్డి సుబ్బారెడ్డి, మల్లెల శ్రీనివాసరెడ్డి, ఎస్‌విఆర్ .రమణయ్య, కొండలరావు, కళ్ళం కృష్ణరెడ్డి, కేసరి లక్ష్మిరెడ్డి,వీరారెడ్డి , దొడ్డ రాజశేఖర్‌రెడ్డి, రవి, ఉస్మాన్, ఇమామ్ ,నారాయణ, శివరామిరెడ్డి, బాల కాశిరెడ్డి, కేసరి శ్రీకాంత్, నాగార్జున, అనిల్ ,40వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,స్థానికులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిచిపోయే సమయాలు

**నూజివీడు జూలై 8, (ఆంధ్రపత్రిక) :** మంగళ వారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు గవర్నర్ పేట సెక్షన్, సిటీ సబ్ స్టేషన్, 11కేవీ అరండల్ పేట ఫీడర్ మరియు 11కేవి అన్నదాన సమాజం రోడ్డు ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు మరియు మైంటెనెన్సు నిమిత్తము విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేయట మైనది టౌన్ ట్రాన్స్కో ఏఈ బీవీ సుధాకర్ అన్నారు. సరఫరా నిలుపు ప్రదేశాలు అన్నదాన సమాజం రోడ్డు, గోగవారి స్ట్రీట్, దాసువారి స్ట్రీట్, మసీద్ స్ట్రీట్, రెహమాన్ స్ట్రీట్, కోదండరామిరెడ్డి స్ట్రీట్, మల్లాదివారి రోడ్డు , రామ చంద్ర రావు రోడ్డు, రామ మందిరం రోడ్డు, శేషాద్రి శాస్త్రి స్ట్రీట్ మరియు కాళేశ్వర రావు రోడ్డు ఏరియాలలో విద్యుత్ సరఫరా ఆపబడును. కావున ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు

## 18న కొత్తపేటలోని శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం షాపుల వేలం

### దేవస్థానం కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు

**విజయవాడ పశ్చిమ, జూలై 8, (ఆంధ్రపత్రిక):** స్థానిక విజయవాడ కొత్తపేటలోని శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన 8 షాపులకు లైసెన్సు హక్కులకు టెండర్ కం బహిరంగవేలం కార్యక్రమం ఈనెల 18వ తేదీన ఉదయం 11 గంటలకు దేవస్థానము ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు దేవస్థానం అధ్యక్షులు వంజరపు సూర్యారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు పూర్తి వివరాల కోసం దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించి టెండరు ఫారములు, నిబంధనలు తదితర వివరాలను పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే తనను సెల్‌నంబర్ 98481 45438 నందు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.


**బాపట్ల పురపాలక సంఘం**
**"ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన"**

**ఆర్.ఓ.సి. నెం.516(1)/2020/ఇ1** **తేది. 05.07.2024**

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు విధానము ద్వారా అర్హతగల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurement place) వద్ద చూడగలరు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

**పనుల సంఖ్య :- 1**
**అంచనా విలువ:- రూ.. 1,43,92,030/-**

1) టెండరు బిడ్లు ప్రారంభపు తేది 06.07.2024 ఉదయం 10.00 గం..లకు
2) టెండరు బిడ్లు వేయుటకు ఆఖరు తేది 20.07.2024 ఉదయం 10.00 గం..లకు
3) టెండరు బిడ్లు స్వీకరించు చివరి తేది 20.07.2024 ఉదయం 11.00 గం..లకు

**కమీషనరు(ఎఫ్.ఎ.సి),**
**బాపట్ల పురపాలక సంఘం**



# గోల్కొండ బోనాలు ఆధ్యాత్మిక సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక

## బెస్ట్ ఆర్టిస్టు అవార్డ్ గ్రహీత నేదునూరి సరిత కుమారి





'రాజేంద్రనగర్ డివిజన్ 'అత్తాపూర్ హైదరాబాద్' జూలై 8 (ఆంధ్రపత్రిక) ; తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి అద్వర్యంలో జూలై 7వ తేదీ ఆదివారం నాడు గోల్కొండలో శ్రీ 'శ్రీ 'శ్రీ 'జగథాంభిక 'అమ్మ వారికి బోనం దూప' దీప నైవేద్యం సమర్పించే కార్యక్రమం జరిగింది. తెలంగాణ కుమ్మర గోల్కొండ బోనాల ఉత్సవ సమితి నిర్వహించిన కుమ్మర్ల తొలి బోనాల జాతరలో బోనమెత్తిన తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు నేదునూ రి కనకయ్య గారి సతీమణి ' బెస్ట్ ఆర్టిస్టు అవార్డ్ గ్రహీత' నేదునూరిసరిత కుమారి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి' సాంప్రదాయాలకు ప్రతీక అయిన హైదరాబాద్ గోల్కొండ బోనాలు కుమ్మర్లు అమ్మవారికి తొలి బోనం సమర్పించే కుమ్మర్లబొనాల పండుగ సమాజం లో ఆధ్యాత్మిక 'సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక అని అమ్మ వారి స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించేట్లు శక్తి యుక్తులు సంతరించుకొని మహిళా సాధికారిక ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించే సారదులుగా ఎదగాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమం లో తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ 'అధ్యక్షులు నేదునూరి' కనకయ్య అతిథిగా పాల్గొ ని మాట్లాడుతూ తెలంగాణ కుమ్మర్ల సామాజిక సాంస్కృ తిక 'ఆధ్యాత్మిక కుమ్మరవృత్తి 'నైపుణ్యం' కళావైభవాన్ని చాటడంలో బోనాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని అనాదిగా గోల్కొండలో అమ్మవారికి కుమ్మరి కుండలో(మట్టికుండలో) అన్నం వండి కుమ్మర్లు అమ్మ వారికి నైవేద్యంగా సమర్పిస్తారు. మట్టికుండలో బోనం శ్రేష్ఠమైనదని శాస్త్రీయతకు 'పర్యావరణ పరిరక్షణకు 'ప్రజారోగ్య రక్షణకు దోహదపడుతుందని అన్నారు. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి' ప్రధాన కార్యదర్శి' తెలంగాణ కుమ్మర సంఘంబీ 880/ 2014 రాష్ట్ర శాఖ 'ప్రధాన కార్యదర్శి' కొల్లూరి అనిల్ కుమార్ మాట్లాడుతూకుండ సమాజంలో శుభకార్యక్ర మాలకు నిదర్శనమని "ప్రకృతే పరమాత్మ" అని ప్రకృ తిలోని మట్టితో తయారు చేసిన కుండలోనే అమ్మవారికి భోజనం నైవేద్యంగా సమర్పించడం వల్ల శుభాలు కలుగుతాయన్నారు. కుమ్మర్లనుగ్రామ దేవాలయాల్లో పూజారులుగా నియమించి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి కమిటీ చైర్మన్ 'చెలిమల ప్రేమ్ కుమార్ 'అధ్యక్షులు' ఆర్' విజయ్ కుమార్ 'ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ 'ఉపాధ్యక్షులు' కాకుకారం శంకర్ 'రావులకొల్లు ప్రకాష్' కుమ్మరి' నరసింహులు శ్రీ సిలివేరి లాలయ్య' సహాయ కార్యదర్శి 'కుమ్మరి రామచంద్రయ్య ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ 'చంద్రమోహన్' రావులకొల్లు రాంకుమార్ 'ధామ నంధ కుమార్ పాల్గొన్నారు.

## నా వంతు కృషి చేస్తా!



విజయవాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక) : ఎల్ఐసి ప్రీమియంపై వేసిన జీఎస్టీ ని రద్దు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ హామీ ఇచ్చారు. గురునానక్ నగర్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విజయవాడ ఎంపీని కలిసి వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ముందుగా పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఆయన ఆదేశాల మేరకు పార్లమెంట్లో ఈ విషయాన్ని ప్రస్తావించడం జరుగుతుందన్నారు. ఇన్సూరెన్స్ యూనియన్ నాయకులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు న్యాయ సమ్మతంగా ఉన్నాయని, వీటివల్ల పాలసీదారులకు ఆర్థిక వేసులు బాటు చేకూరుతుందన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా వ్యాపారం బాగా జరిగే అవకాశం ఏర్పడుతుందన్నారు. అనంతరం యూనియన్ కార్యదర్శి జి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఎల్ఐసి, మెడికల్, తదితర చెల్లింపులు పై విధించిన జీఎస్టీ ని రద్దు చేయాలని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ దృష్టికి తీసి వెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. గతంలో ఈ అంశాన్ని పార్లమెంట్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చెల్లింపులు పై విధించిన జీఎస్టీ ని రద్దు చేయడంతో పాటు, ప్రభుత్వ రంగ సాధారణ భీమా సంస్థలు ఉన్న నాలుగింటిని కలిపి ఒక కంపెనీ గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశాలపై అన్ని పార్టీలకు చెందిన ఎంపీలకు వినతి పత్రాలు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపీ ని కలిసిన వారిలో యూనియన్ డివిజన్ జాయింట్ సెక్రెటరీ సిహెచ్.కళాధర్, వైస్ ప్రెసిడెంట్, షేక్.రహీముద్దీన్, విజయవాడ స్థానిక నాయకులు గుర్రం శ్రీనివాస్, వి. వి. ఎస్. సాయి తదితరులు ఉన్నారు.

# ఆరోపణల్లో నిజం లేదు

- ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే కిడ్నీ మార్పిడి చికిత్స
- ఆరుగురు సభ్యులతో కూడిన అధికారిక కమిటీ అనుమతితోనే కిడ్నీ మార్పిడిచికిత్సనిర్వహించాం
- కిడ్నీ క్రయవిక్రయాలతో ఆసుపత్రికి ఏ సంబంధం లేదు?
- ఆరోగ్యశ్రీ పథకంలో ద్వారా, ఎటువంటి లాభాపేక్ష లేకుండా కిడ్నీ మార్పిడి చికిత్స
- స్వార్ధ ప్రయోజనాల కోసమే ఆసుపత్రిపై ఆరోపణలు
- శరత్స్ ఇనిస్టిట్యూట్ అధినేత, ప్రముఖ కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ నిపుణులు డాక్టర్ జి. శరత్ బాబు



విజయవాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక) ; తమ ఆసుపత్రిలో జరిగిన కిడ్నీ మార్పిడి చికిత్సకు సంబంధించి వచ్చిన ఆరోపణలు ఏ మాత్రం నిజం కాదని, ప్రభుత్వ మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తూ సదరు కిడ్నీ మార్పిడి చికిత్సను నిర్వహించామని శరత్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ అధినేత, ప్రఖ్యాత కిడ్నీ మార్పిడి చికిత్సా నిపుణులు డాక్టర్ జి. శరత్ బాబు వెల్లడించారు. ఆసుపత్రిలో ఇటీవల నిర్వహించిన కిడ్నీ మార్పిడి చికిత్స గురించి ఇటీవల కొన్ని వార్తా కథనాలు వెలువడిన నేపథ్యంలో, వాస్తవాలను తెలియజేసేందుకు సోమవారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. సూర్యారావుపేటలోని శరత్స్ ఇనిస్టిట్యూట్ లో జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ జి. శరత్ బాబు మాట్లాడుతూ, కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం కంచడం గ్రామానికి చెందిన కేతినేని వెంకట స్వామికి గత నెలలో కిడ్నీ మార్పిడి చికిత్స నిర్వహించామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలన్నింటినీ పాటించి, ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా చికిత్స పూర్తిచేశామని తెలియజేశారు. అవయవ దానంలో ఎటువంటి ఆర్థిక లావాదేవీలకు తావుండదని, అవయువాల క్రయ విక్రయాలకు పాల్పడినవారు చట్టప్రకారం శిక్షార్హులని వెల్లడించారు. పేషెంట్ కుటుంబ మిత్రుడైన గార్లపాటి మధుబాబు కిడ్నీ దానం చేశారని.. దాత, గ్రహీతలిరువురూ ఒకే గ్రామానికి చెందిన వారని తెలిపారు. కిడ్నీ దానం ఇచ్చేందుకు పేషెంట్ రక్త సంబంధీకులను పరీక్షించగా మ్యాచ్ కాలేదని తెలిపారు. రోగి డయాలసిస్ చేయించుకుంటూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు, మధుబాబు తన కిడ్నీ దానమిచ్చేందుకు ముందుకొచ్చాడని అన్నారు. అవయువ మార్పిడి అనుమతులిచ్చే అధికారిక కమిటీ నుంచి అనుమతి పొందిన తర్వాతే, కిడ్నీ మార్పిడి చేశామని స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖ, పోలీసు శాఖల వారు సమర్పించిన ధ్రువపత్రాల విశ్లేషణ అనంతరం, సమగ్రంగా విశ్లేషించి.. ఆరుగురు సభ్యులతో కూడిన అధికారిక కమిటీ కిడ్నీ మార్పిడికి అనుమతి ఇచ్చిందని వెల్లడించారు. తమ ఆసుపత్రిలో ఇప్పటివరకు అనేక కిడ్నీ మార్పిడి చికిత్సలను నిర్వహించామని.. పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు లోబడి కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్లు చేస్తున్నామని అన్నారు. పేషెంట్ ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా చికిత్స చేసిన తమ ఆసుపత్రిపై స్వార్ధ ప్రయోజనాల కోసం బురద చల్లాలని చూడటం తమను విస్మయానికి గురి చేసిందన్నారు. సదరు కిడ్నీ మార్పిడికి సంబంధించిన అన్ని అనుమతి పత్రాలు, తాము పాటించిన ప్రోటోకాల్ వివరాలు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స చేసినట్లుగా ధ్రువీకరణ పత్రం.. వీటన్నింటినీ పరిశీలిస్తే, వాస్తవాలను సులభంగా అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. తమ ఆసుపత్రి ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డాక్టర్ శరత్ బాబు తెలియజేశారు. ఈ సమావేశంలో హాస్పిటల్ చైర్మన్ జి. వెంకట్రావు, శరత్స్ ఇనిస్టిట్యూట్ వైద్యులు డాక్టర్ ఎన్. హరిప్రసాద్, డాక్టర్ జి. ప్రశాంతి పాల్గొన్నారు.

## జిల్లాలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్..

### కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి.. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ!!!





మచిలీపట్నం జూలై 8 (ఆంధ్రపత్రిక) ; జిల్లాలో జూలై 1 నుంచి చేపట్టిన స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పటిష్టవంతంగా నిర్వహించాలని, జిల్లాలో ఎక్కడా డయేరియా కేసులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ లో మున్సిపల్ కమిషనర్లు, వైద్య, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఐసిడిఎస్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి డయేరియా నియంత్రణ కార్యక్రమం స్టాప్ డయేరియా నిర్వహణపై సమీక్షించారు. జిల్లాలో మున్సిపాలిటీల్లో వార్డు సచివాలయం ఎమినిటీస్ సెక్రటరీలు, గ్రామాల్లో వార్డు సచివాలయంలోని ఇంజనీర్ అసిస్టెంట్లు వారి పరిధిలోని పైపులైనులన్నీ తనిఖీ చేశారని, గుర్తించిన లీకేజీలు అరికట్టి సర్టిఫికెట్ లు సమర్పించారని అధికారులు తెలుపగా, కలెక్టర్ వాటిని స్వయంగా ఈ సమావేశంలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామాల్లో/ పట్టణాల్లో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు రెగ్యులర్గా తనిఖీ చేసి, క్లీనింగ్ చర్యలు చేపట్టడంతో పాటు, క్లోరినేషన్ చేయాలని, అదేవిధంగా తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు క్లీనింగ్ చేసినట్లు చుట్టుపక్కల వారితో సంతకం తీసుకోవడం, వారి ఫోన్ నెంబర్ నమోదు చేయడం జరగాలని, తాను స్వయంగా ర్యాండంగా గ్రామాల్లో పట్టణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రిజిస్టర్లు పరిశీలిస్తామన్నారు. కావున రికార్డు పక్కాగా నిర్వహించాలన్నారు. తాగు నీటిని సరైన విధంగా క్లోరినేషన్ చేయాలని, ఇది చాలా ప్రాముఖ్యం అన్నారు. నీటి శాంపుల్స్ పరీక్షలు జరపాలన్నారు. వీటికి కూడా సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. ప్రైవేట్ ఆర్ ఓ ప్లాంట్లను కూడా తనిఖీ చేసి నీటి పరీక్షలు నిర్వహించి ద్రవ పత్రాలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చేతులు శుభ్రం చేసుకోవడం, పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత పట్ల పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారీ విధానంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీలు గుర్తిస్తే, వెంటనే ఆ విషయం ఆయా పంచాయతీ కార్యదర్శులు లేదా ఎంపీడీవో లేదా మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది ఏఎన్ఎం అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తి భాగస్వామ్యంతో వ్యక్తిగత పరిశుభ్రత పై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ సల్ఫేట్ టాబ్లెట్లు ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు. జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు రెండు నెలల పాటు నిర్వహించే డయేరియా నియంత్రణ ప్రచార కార్యక్రమాన్ని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, ఆరోగ్య సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, ఈ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి. గీతాబాయి, డిపిఓ ఎస్వీ.నాగేశ్వర నాయక్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి. శివప్రసాద్, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప, పెడన మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, బాలసుబ్రమణ్యం, పి. వెంకటేశ్వరరావు, ఎం. వెంకటేశ్వరరావు, బి. వెంకట్రామయ్య, ఐసిడిఎస్ పిడి ఎస్. సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి

### జిల్లా అధికారులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆదేశించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ..!



మచిలీపట్నం జూలై 8 (ఆంధ్రపత్రిక) ; ప్రజల సమస్యల పట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని జిల్లా కేంద్రానికి వస్తుంటారని వారి పట్ల తగినంత శ్రద్ధ చూపి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 152 అర్జీలను జిల్లా యంత్రాంగం స్వీకరించింది. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి కంకిపాడు కు చెందిన కోలవెన్ను గుణశేఖర్ మాట్లాడుతూ తన తండ్రి సుబ్బారావు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పని చేస్తూ గత సంవత్సరం జనవరి లో అనారోగ్యంతో చనిపోయారని తాను బీటెక్ చదువు చదువుకున్నానని తనకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బంటుమిల్లి మండలం ఆముదాల పల్లె గ్రామానికి జన్ను వీర అర్జున మాట్లాడుతూ రామవరపు మోడీ రెవెన్యూ పరిధిలో ఉన్న తన సాగు భూమిలో సార్వా వరి పంట సాగు చేసుకున్నానని, ఓఎన్ జి సి వారు కెమికల్ వాటర్ కారణంగా తనకు పంట నష్టం జరిగిందని, ఎకరా పంటకు 50 వేలు ఖర్చు చేశానని, పంట కోయకుండానే కుళ్లిపోయిందని నష్టపరిహారం చెల్లించమని గత డిసెంబర్ లో కోరానని, నష్టపరిహారం చెల్లించడంలో ఓఎన్జిసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారిపై తగిన చర్యలు తీసుకుని తనకు నష్టపరిహారం చెల్లించేలాగా చూడాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేశారు.కృత్తివెన్ను మండలం పల్లెపాలెం గ్రామానికి చెందిన పెదసింగు దావీదు రాజు మాట్లాడుతూ గ్రామ సర్పంచు కొల్లాటి పోతురాజు అర్హత లేకపోయినప్పటికీ మత్స్యకార భరోసా పొందారని, ప్రత్యేక అధికారిచేత విచారణ జరిపి అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జీవీ సూర్యనారాయణ, జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డిఐసి జిఎం వెంకటరావు, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి ఏపీఎంఐపీ అధికారి విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్.ఈ.విజయ కుమారి, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

### రోగుల పట్ల శ్రద్ధ వహించండి

### డాక్టర్లకు సూచించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం జూలై 8 (ఆంధ్రపత్రిక) ; వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారికి సూచించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గన్నవరం మండలంలోని పెద్దఔటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని మందులు, ఓపి రిజిస్టరు, ప్రయోగశాల పరిశీలించి కేంద్రంలో చేస్తున్న 63 రకాల పరీక్షలు, పాము కాటు, కుక్క కాటులకు అవసరమైన మందులు ఉన్నాయా? లేదా? అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షయ వ్యాధి కేసులు వివరాలు అడిగి వ్యాధిగ్రస్తులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సరిగా మందులు ఇస్తున్నారో లేదో అడిగి తెలుసుకొని సంతృప్తి చెందారు.అలాగే సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. హై రిస్క్ కేసులు, మలేరియా కేసుల వివరాలు, కుష్టు వ్యాధి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని అడగగా ఒకటి లేదా రెండు ప్రసవాలు జరుగుతున్నట్లు డాక్టర్ సుజిత కలెక్టర్ కి వివరించారు.ఈ తనిఖీలో డాక్టర్ సుజిత, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



ఎ. కొండూరు జూలై 8 (ఆంధ్రపత్రిక) ; ఇబ్రహీంపట్నం... జగదల్పూర్ జాతీయ రహదారిపైఎన్టీఆర్ జిల్లాఎ. కొండూరు మండలం చీమలపాడు సినిమా హాలు ఎదురుగా మెయిన్ రోడ్డు పై యువకునికి తిరువూరు వైపు నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం ఎ. కొండూరు మండలంలోని గ్యామా తండా కు చెందిన బాణావతు రవి ( 38) ఆదివారం రాత్రి రోడ్డు పక్కన కూర్చొని ఫ్రైడ్ రైస్ తింటుండగా తిరువూరు వైపు నుండి అతివేగంగా అజాగ్రత్తగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఎ.కొండూరు ఎస్సై చల్లా కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

### తిరువూరు ఏఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి

## ఘనంగా జన్మదిన వేడుకలు



ఎ.కొండూరు జూలై 8 (ఆంధ్రపత్రిక) ; తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరువూరు ఏఎంసి మాజీ చైర్మన్ అల వాల రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు అతని స్వగృహానికి చేరుకొని భారీ కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీనవర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి ఆపదలో ఉన్నవారికి తనకు చేతనైన ఆర్థిక సహాయం అందించి ఆదుకునే మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తిరువూరు నియోజక వర్గస్థాయిలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తిరువూరు ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) గెలుపునకు ఆహర్నిశలు కృషి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు ఎంపీ కేసినేని శివనాథ్( చిన్ని) అలవాల రమేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలవాల రమేష్ రెడ్డి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండి తెలుగుదేశం పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని పలువురు దేశం నేతలు పేర్కొన్నారు అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# బంటుమిల్లిలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



బంటుమిల్లి 08 జూలై (ఆంధ్రపత్రిక) : స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా బంటుమిల్లి మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలవెల చిన్న బాబు గారు తిరుమాని శ్రీనివాసరావు పిన్నింటి మహేష్ ఎంపీటీసీ కమల్ భాష వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

### దాతల సేవలను, ప్రభుత్వ సేవలను వినియోగించుకొని

## చదువులలో రాణించండి



ఆగిరిపల్లి జూలై 8 (ఆంధ్రపత్రిక) : ఆగిరిపల్లి మండలం ఈదుల గూడెం గ్రామంలో మండల పరిషత్ పాఠశాల యందు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇమేజ్ వారి ఇమేజ్ లయన్స్ మల్టీ సర్వీస్ ట్రస్ట్ ద్వారా ఈరోజు విద్యార్థులకు రాత పుస్తకాలు, భోజన పళ్ళాలు వితరణ చేసి విద్యార్థులకు భోజన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత కేవీ రామారావు మాట్లాడుతూ లయన్స్ సేవలను వినియోగించుకుని విద్యార్థులు అందరూ చదువులలో మేటిగా రాణించాలని చెబుతూ విద్యార్థులకు రాత పుస్తకాలు, భోజనం ప్లేట్లు షుమారు 40 వేల రూపాయల విలువగల సామాగ్రి అందజేశారు. మండల విద్యాశాఖ అధికారి ఆనంద కుమార్, గ్రామ సర్పంచి చిట్టినేని శేషగిరిరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో, అంకిత భావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను హసీనా బేగం, కోటమ్మ, ప్రధానోపాధ్యాయుడు తాడి ప్రసాద్ ను అభినందించారు. 9, పదవ తరగతిలో విద్యార్థులకు కెరీర్ గైడ్స్ పై ఎం సాంబశివరావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మేడా పూర్ణచంద్రరావు, ఓవి శశిధర్, ఆర్ కన్నన్, ఎన్ సి ఎస్ శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ జే కృష్ణవేణి మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మైలవరం బీసీ కళాశాల బాలికల హాస్టల్ షిఫ్ట్ చేయడాన్ని విరమించుకోవాలి

## ఎస్ఎఫ్ఐ డిమాండ్



మైలవరం, జూలై 8: (ఆంధ్రపత్రిక) : మైలవరంలోని బిసి కళాశాల బాలికల హాస్టల్ను షిఫ్ట్ చేయటాన్ని విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థులను పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. వెంకటేశ్వరరావు కోరారు. మైలవరం లో ఉన్న బీసీ కళాశాల బాలికల హాస్టల్ షిఫ్ట్ చేయడాన్ని విరమించుకోవాలని, హాస్టల్ లో విద్యార్థులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్పై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో డి.ఆర్.ఓకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మైలవరంలోని బీసీ కళాశాల బాలికల హాస్టల్ ను షిఫ్ట్ చేస్తున్నామని అడ్మిషన్స్ జరుగుతున్న సమయంలో హాస్టల్ ఓపెన్ చేయకుండా ఉన్నారని, హాస్టల్ తెరవాలని విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేసిన తర్వాత హాస్టల్ ఓపెన్ చేశారని అన్నారు. హాస్టల్లో జాయిన్ అయిన విద్యార్థులు భోజనం గానీ ఇతర సదుపాయాలు ఏమి కల్పించకుండా నిర్లక్ష్యంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యార్థులే బోజనాలు బయటనుంచి తెచ్చుకొని తింటున్నారని, పేద విద్యార్థులు బయట నుంచి బోజనాలు తెచ్చుకునే స్తోమత లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కావున నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డెన్ గారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు, ఏబిసిడబ్ల్యూఓ హరిబాబు హాస్టల్ను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ ను మైలవరం లోనే కొనసాగిస్తామని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు సిహెచ్.సుధాకర్ మండల నాయకులు పి.సాయి, ఎం.దివ్య, ఎం.మైత్రి, హర్షిత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాక్షసుడిని బుద్ధిమంతుడు అనడం హాస్యాస్పదం



ఎ. కొండూరు జూలై 8 (ఆంధ్రపత్రిక) : వైసిపికిచెందిన కాలసాని చెన్నారావు(రాడ్డు) లాంటి అరాచక శక్తిని,రాక్షసుడిని రౌడీషీటర్.ను బుద్ధిమంతుడు అని సర్టిఫికెట్ ఇస్తున్నావు పూర్తి స్పృహలో ఉండే మాట్లాడుతున్నావా? అని నియోజకవర్గ వైసిపి ఇన్ చార్జ్ నల్లగట్ల స్వామిదాసుపైఎ. కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా ఎ. కొండూరు మండలంకంభంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాలసాని చెన్నారావుని బుద్ధిమంతుడు అంటున్నావ్ ఏ రకంగా బుద్ధిమంతుడు ఎంత మందిని కొట్టాడో నీకు తెలియదా కంభంపాడు తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ సభ్యులు చిట్టిబోతుల మురళీకృష్ణ (సిపాయి) కారు అద్దాలు పగల కొట్టి ప్రజా ఆగ్రహానికి గురయ్యాడు ఇంకా ఎంతోమంది దేశం నేతలపై దాడులకు పాల్పడి ఈ గ్రామంలో అలాగే మండలంలో ఎన్నో అక్రమాలకు పాల్పడిన రాడ్ ను వెనుక వేసుకుని వస్తున్నావ్ రాబోయే కాలంలో నీవు చేసే అక్రమాలను అన్యాయాలను మొత్తం ఎండగట్టి నీ ఇంటిని ముట్టడిస్తామని స్వామిదాసును హెచ్చరించినగడ్డి కృష్ణారెడ్డి. సార్వత్రిక ఎన్నికల సమయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కంభంపాడు గ్రామంలో ఎన్నికల సరళిని పరిశీలించడానికి పోలింగ్ కేంద్రానికి వస్తే కాలసాని చెన్నారావు ( రాడ్ )అతని అనుచరులతో కలిసి చిన్ని కాన్వాయ్ పై రాళ్లు రువ్వి కవ్వింపు చర్యలకు పాల్పడ్డాడు కంభంపాడు లో ఎంతోమంది యాదవులపిల్లలు చదువుకున్న వారు ఉన్నారు ఆ పిల్లల కోసం పోరాడు నీస్వాలాభం కోసం అక్రమాలకు పాల్పడుతూ అన్యాయాలు చేయొద్దని రాడ్ పై ధ్వజమెత్తిన గడ్డి కృష్ణారెడ్డి స్వామిదాస్ గతంలో టిడిపిలో ఉండి వైసీపీకి సపోర్ట్ చేసి ఇప్పుడు రౌడీ పార్టీ వైసిపిలో చేరాడు నువ్వు ఎప్పటికీ ఎమ్మెల్యే అవ్వలేవు ఎన్నో నామినేటెడ్ పోస్ట్,లు అంగన్వాడిఆయా పోస్టులను టిడిపిలో ఉండి టిడిపి కార్యకర్తలను పట్టించుకోకుండా వైసిపి వాళ్లకు డబ్బు కోసం అమ్ముకున్నావు అందుకే ప్రజలు నీకు తగిన సమయంలో తగిన రీతిలో బుద్ధి చెప్పారు కనీసం వార్డు నెంబర్.గా కూడా గెలవలేవు, నీవు టిడిపిలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగాగెలిచిన నియోజకవర్గానికి నువ్వు చేసినఅభివృద్ధి శూన్యం నీ భార్యకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని ఇచ్చారు,ఎన్ని చేసినా డబ్బు మీద ఉన్న బుద్ధిని నువ్వు చూపించుకున్నావు అని స్వామిదాసుపై ధ్వజమెత్తినగడ్డి కృష్ణారెడ్డి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) కంభంపాడును అభివృద్ధి చేసి కాలసాని చెన్నారావు లాంటి అరాచక వాది కబంధ హస్తాల నుండి కంభంపాడును విముక్తి కల్పించి ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం కల్పిస్తామన్నారురాడ్ కంభంపాడులో కొందరి స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి బిల్డింగ్ నిర్మాణం చేపడుతున్నాడని బాధితులు కొందరు తిరువూరు లో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుదృష్టికి తీసుకొస్తే బాధితులకు న్యాయం చేయడానికి బిల్డింగ్ ని పరిశీలించడానికి వచ్చినపుడు కంభంపాడు లో జరిగిన ఆక్రమణలనివారణ కోసం సరైన సమయంలో సరైన మగాడు ఇక్కడ దిగాడని అతనికి మద్దతుగా కొన్ని వేల మంది వచ్చారు కాలసాని చెన్నారావు ఎన్నో అక్రమాలకు పాల్పడి కొన్ని వందల కోట్లు సంపాదించుకున్నాడు దాన్ని సమర్థిస్తూ స్వామిదాస్ బుద్ధిమంతుడు అని సర్టిఫికెట్ ఇచ్చాడు స్వామి దాస్ఏనాడైనా పేద ప్రజల కోసం ఒక్క 500 రూపాయలైనా ఖర్చు చేశావా కార్యకర్తలు పేదలకు సహాయం చేసి అప్పుల పాలు అవ్వడం తప్ప నీవు చేసింది ఏమీ లేదు అందుకే ప్రజల నీకు తగిన బుద్ధి చెప్పి ఎమ్మెల్యే కొలికపూడిని 23 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు కొలికపూడి తిరువూరు గడ్డపై అడుగుపెట్టాక సహాయం కోసం బాధితులు మా దగ్గర కూడా రావడం లేదు కొలికపూడి ఉన్నదాంట్లోనే నిరుపేదలకు చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు లాప్.ట్యాబ్ లు ఆర్థికపరంగా అనేక సహాయ సహకారాలు అందిస్తున్నారని గడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు భీమాల నాగేశ్వరావు చిట్టిబోతుల మురళీకృష్ణ (సిపాయి) రేపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి దుర్గారావు పోలిశెట్టిపాడు గ్రామ సర్పంచ్ బొల్లె పోగు చిట్టిబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రపంచస్థాయి గుర్తింపు కలిగిన కొండపల్లి బొమ్మల కళాకారులతో

# మమేకమైన మంత్రి ఎస్.సవిత

### ఎమ్మెల్యే కృష్ణప్రసాదు విజ్ఞప్తి మేరకు బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్లో 8,9 తరగతులలో 40 సీట్ల చొప్పున పెంపునకు మంత్రి ఆమోదం



మైలవరం, (కొండపల్లి మున్సిపాలిటీ), జూలై 8: (ఆంధ్రపత్రిక): ప్రపంచ స్థాయి గుర్తింపు కలిగిన కొండపల్లి బొమ్మల కళాకారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి సంక్షేమ శాఖ, ఆర్థికంగా వెనుకబడిన, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత మరియు జౌళి శాఖ మాత్యులు ఎస్.సవిత సోమవారం మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆమె కొండపల్లి బొమ్మల కళాకారుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఇప్పటికే మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వెల్లడించారు. కొండపల్లి బొమ్మల కళాకారుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు. అలాగే ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఇప్పటికే చేసిన విజ్ఞప్తి మేరకు కొండపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్లో 8,9 తరగతులలో 40 సీట్ల చొప్పున పెంపునకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు చొరవతో హాస్టల్లో సీట్ల పెంపుదల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, బీజేపీ, జనసేన, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ఏబివిపి బంటుమిల్లి శాఖ ఆధ్వర్యంలో

# భారీ శోభయాత్ర



బంటుమిల్లి 08 జూలై (ఆంధ్రపత్రిక) ; జూలై 09 ఏబీవీపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ స్థాయిలో జూలై 09 న జాతీయవిధ్యర్ధుల దినోత్స వం జరుపుకుంటున్న సంగతి తెలిసిందే ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముందస్తుగా సోమవారం ఉదయం పెడన నియోజవర్గం బంటుమిల్లి నగరం లో వేంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి లక్ష్మీపురం సెంటర్ ని కలుపుతూ బస్ స్టాండ్ సెంటర్ వరకు ఏబీవీపి బంటుమిల్లి శాఖ ఆధ్వర్యంలో భారీ శోభాయాత్ర జరిగింది .విద్యార్థినీ విద్యార్థి కోలాహ లా నడుమ బంటుమిల్లి సెంటర్ మొత్తం కాషాయ మయం అయ్యింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. ఏ బీ వి పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యాగంటి.వెంకట గోపి , స్టేట్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గ స్వామి,నగర కార్యదర్శి వరుణ్ తేజ్,నగేష్ ,ఈశ్వర్ లక్ష్మణ్, ప్రదీప్, నరసింహ,నంద కిషోర్,హేమంత్, లోకేష్,విద్యార్థి నాయకులు, వాగ్దేవి,సాయి సిద్ధార్థ విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సారథి గెలిచిన సందర్భంగా

# తిరుపతి యాత్ర




ఆగిరిపల్లి జూలై 8 (ఆంధ్రపత్రిక) : ఆగిరిపల్లి నూజివీడు అసెంబ్లీ కూటమి అభ్యర్థిగా సారధి గెలిచిన సందర్భంగా మరియు చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆగిరిపల్లి మండలం నూగొడ పల్లి గ్రామ ప్రజలు ఈరోజు " 42 మంది"నూగొడపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు మోర్ల నాగరాజు ఆధ్వర్యంలో ఆగిరిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెరసు సతీష్ జెండా ఊపగా తిరుపతి యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సారథి గెలుపు గెలుపు కోసం తిరుమల వస్తామని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుం టామని కోరుకోవడం చాలా సంతోషమని, చంద్రబాబు పేదల పక్షపాతి అని, మంత్రి కొలుసు పార్థసారధి తన ప్రచారంలో ఆగిరిపల్లి మండలమనకు ఇచ్చిన ఎన్నికల హామీలన్ని పూర్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మల్లవల్లి కోటేశ్వరరావు, శ్రీనివాస గౌడ్, మట్ట వేణు, ఏసు పాదం, రాజులపాటి హరిబాబు, జోషి, నక్కన బోయిన వేణు మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

### పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఏం సి మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని )





కలిదిండి జూలై 8 (ఆంధ్రపత్రిక) : ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం వెంకటాపురం గ్రామంలో టిడిపి కార్యకర్త అయిన దేశి రాజేష్ చిన్న కుమారుడు మొదటి సంవత్సరం పుట్టినరోజు సందర్భంగా మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని) పుట్టినరోజు జరుపుకుంటున్న రాజేష్ చిన్న కుమారుడికి ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ పుట్టినరోజు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు, మార్గాన్ని శ్రీనివాసరావు, సానబోయిన విష్ణుమూర్తి, దాసరి శ్రీనివాసరావు, సిరివెళ్ల అయ్యన్న, పేరం వెంకన్న, కోల శ్రీకాంత్, పరస వెంకన్న, కట్ట నాగబాబు, దేశి నాగబాబు, తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎసిబి రైడ్ అనుమానంతో సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం ఖాళీ

నూజివీడు, జూలై 8 (ఆంధ్రపత్రిక) : ఏసీబీ రైడ్ అనుమానంతో ఖాళీ అయిన నూజివీడు సబ్ రిజిస్టర్ కార్యాలయం మరియు డాక్యుమెంట్ రైటింగ్ షాపులు 7 గంటల వరకు నిర్వహించే సబ్ రిజిస్టర్ ఆఫీస్ మరియు సమీపంలో ఉన్న డాక్యుమెంట్ రైటర్ కార్యాలయాలు మూసివేసిన వైనం నూజివీడు పట్టణంలో ఏసీబీ అధికారులు వచ్చారన్న సమాచారంతో ఒక్కసారిగా తాళాలు వేసి పరారైన సబ్ రిజిస్టర్ ఆఫీస్ సిబ్బంది మరియు డాక్యుమెంట్ రైటర్లు..సబ్ రిజిస్టర్ కార్యాలయం చుట్టూ ఉండే డాక్యుమెంట్ రైటర్ల ఆఫీసులు కూడా మూసివేసి పరారైన డాక్యుమెంట్ రైటర్లు..

### జననేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన

# సువర్ణ యుగం

### ఉప్పాల రమేష్ (రాము)



పెడన 08జూలై (ఆంధ్రపత్రిక) ; దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన కాలం ఓ సువర్ణ యుగమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పాల రమేష్( రాము) కొనియాడారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 జయంతి కార్యక్రమంను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెడన పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్సీపి పెడన నియోజవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత స్థానిక 16 వార్డులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉప్పాల రాము స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం రాము వాహనాల ర్యాలీతో వెళ్లి బందర్ రోడ్ లోని పెట్రోల్ బంక్, బస్టాండ్ సెంటర్, బంటుమిల్లి రోడ్డు చౌరస్తా, తోటముల ప్రాంతాలలోని వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉప్పాల రాము మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సామాన్య మధ్యతరగతి వర్గ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లక్షలాది మంది పేదలు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్య సేవలు పొందాలని పేర్కొన్నారు. దీంతోపాటు జలయజ్ఞం పథకంలో భాగంగా పులిచింతల, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి బీజం వేశారని తెలిపారు. 108,104 వాహనాల సర్వీసులను చేపట్టి క్షతగాత్రులకు క్షణాల్లో వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టారని తెలిపారు. వైయస్సార్ పరిపాలనలో ఆదర్శంగా తీసుకుని దేశవ్యాప్తంగా అనేక ముఖ్యమంత్రులు పరిపాలన కొనసాగించారని తెలిపారు. వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్మోహన్ రెడ్డి జననేత వైయస్సార్ ను స్ఫూర్తిగా తీసుకుని నవరత్నాలు పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను ఎంపీపీలు రాజులపాటి వాణి అచ్యుతరావు, సంఘ మధుసూదన్ రావు, వేలివేల చినబాబు, కునసాని తాతాజీ, జడ్పిటిసిలు వేముల సురేష్, మైల రత్నకుమారి, మలిశెట్టి వెంకటరమణ రాజబాబు, ఏపీ ఆర్టీసీ రీజినల్ మాజి చైర్మన్ పిన్నింటి మహేష్, పెడన మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా, కౌన్సిలర్లు సిరివెళ్ల జయేష్, కోమట్ల అనిల్, వైసిపి టౌన్ పెడన, గూడూరు, బంటుమిల్లి,కృత్తివెన్ను మండల పార్టీ అధ్యక్షులు బండారు మల్లి, కొండవీటి నాగబాబు, పర్ణం పెదబాబు, సుజ్ఞానం మహేష్, వైదాని వెంకట్రావు, పెడన టౌన్ జెసిఎస్ కన్వీనర్ మతిన్ ఖాన్, వైఎస్ఆర్సిపి నాయకులు బూరగడ్డ శ్రీకుమార్, గరికపాటి రామానాయుడు, గుడిసేవ శీను, జన్ను నాగమల్లేశ్వరరావు, కాగిత వెంకన్న, బోడావుల గాంధీ, తిరుమని శీను, కమల్ భాష, మరియు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

# ఉచిత ఇసుక విధానంతో నిర్మాణ రంగానికి ఊతం



**బాపట్ల,జూలై 8 (ఆంధ్రప్రతిక ):** ఉచిత ఇసుక విధానంతో నిర్మాణరంగం ఊపందుకుని రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కొల్లూరు మండలం జువ్వలపాలెం ఇసుక రేవు సమీపంలోని స్టాక్ పాయింట్ వద్ద ఉచిత ఇసుక విధానాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు కలిసి సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం లేకుండా ప్రజలకు ఉచితంగా ఇసుకను అందిస్తుందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. గత జీవోలను రద్దు చేస్తూ ఇసుక విధానాల్లో మార్పునకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారని వివరించారు. గృహ నిర్మాణదారులు ఇబ్బందులు పడకుండా ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 43ను జారీ చేసిందన్నారు. ఇసుక కావలసిన ప్రజలు తమకు నచ్చిన వాహనాలతో వచ్చి లోడింగ్ చార్జీలు చెల్లించి నేరుగా ఇసుక తీసుకుని వెళ్లవచ్చన్నారు. జిల్లాలోని 6 ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద నుంచి ఇసుక పంపిణీ ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 72,736 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. వినియోగదారులు వాహనాలు తెచ్చుకుని ఇసుక తీసుకుని వెళ్లొచ్చన్నారు. ఒక వ్యక్తి ఒక రోజులో కేవలం 20 టన్నులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. కొల్లూరు మండలం జువ్వలపాలెంలో ఒక టన్ను ఇసుక కేవలం రూ. 197లకే ప్రజలకు అందుబాటులో ఉందని ప్రకటించారు. గృహ నిర్మాణదారులకు ఉచితంగా ఇసుక అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ నూతన విధానాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదన్నారు. అధిక ధరలకు విక్రయించడం, ఒకే చోట ఇసుకను డంపు చేసి నల్ల బజారులో ఇసుక విక్రయిస్తే వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. వారి వాహనాలను సీజ్ చేయడం, రూ.రెండు లక్షల జరిమానా, కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే అమల్లోకి తెచ్చారని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చెప్పారు.

ఇసుక అందుబాటులో లేక నిర్మాణరంగం కుదేలయ్యిందన్నారు. లక్షలాది మందికి ఉపాధి లేక ఇబ్బందులు పడటాన్ని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చారన్నారు. నాణ్యమైన ఇసుకను వాహనాలకు ఎక్కించడానికి అయ్యే కూలి ఖర్చులతోనే ఉచితంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి ప్రజలకు మంచి పాలన అందిస్తారని చెప్పారు. ప్రజల మన్ననాలను పొందేలా ప్రభుత్వం పాలన సాగిస్తుందని వర్ణించారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ ఎడి రాజేష్, డిఎస్పీ మురళీకృష్ణ, తాసిల్దార్ పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా అభివృద్ధికి తోడ్పడండి

## - జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



**ఒంగోలు ,జూలై 8 (ఆంధ్రపత్రిక ):** ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటును అందించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి లోక్ సభ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఈ నెల 8వ తేదీన ఒంగోలులో కలిసి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లో బాగా వెనుకబడిన జిల్లా లలో ఒక్కటిగా ఉన్న ప్రకాశం జిల్లాను అభివృద్ధి చెందిన జిల్లాగా మార్చడానికి ఆవిరళ కృషి చేయాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం, గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లను పున ర్నిర్మించడం, మార్కాపురం ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించడం, నిమ్జ్ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడటం, త్రిబుల్ ఐటీ మరియు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయనికి శాశ్వత భవనాలు నిర్మించడం, కొత్తపట్నం సముద్ర తీర ప్రాంత అభివృద్ధికి హర్బర్ ను ఏర్పాటు చేయ డం తదితర అభివృద్ధి కార్యక్రమాలను చొరవ తీసుకుని పూర్తి చేయాలని కోరారు. లోక్ సభ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి స్పందిస్తూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను సహచర శాసనసభ్యులతో కలిసి ప్రకా శం జిల్లా అభివృద్ధిపై చర్చించి తగిన ఆర్థిక వనరులను పొంద టానికి కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభు త్వం వద్ద పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను గుర్తించి వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తామన్నారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి కి ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రకాశం జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వలేదని నేడు ఎన్ డి ఎ ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండరాదు



**బాపట్ల జులై 8 (ఆంధ్రపత్రిక) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. 89అర్జీలు నమోదు కాగా, వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. తన పరిధిలోని వాటిని తక్షణమే ఆయన పరిష్కరించగా, వీడియో సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులతో ఆయన మాట్లాడి పరిష్కార మార్గం చూపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల వేదిక కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

అధికారులు నిర్లిప్తత ప్రదర్శిస్తే కుదరదన్నారు. చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నీటి పన్నులు ఖచ్చితంగా వసూలు చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు గైర్హాజరైన అధికారులకు ఛార్జి మెమోలు జారీ చేయాలన్నారు.

# పశు సంచార అంబులెన్స్ వాహనం నందు ఉద్యోగ అవకాశాలు

**బాపట్ల జులై 8 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల జిల్లా నందు 1962 పశు సంచార అంబులెన్స్ వాహనం నందు 4 ఖాళీగా ఉన్న డ్రైవర్స్ పోస్టులను భర్తీ చేయడం కొరకు బాపట్ల జిల్లా మేనేజర్ ఫ్లీట్/కోఆర్డినేటర్ ఎం.రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఉద్యోగాల భర్తీలో భాగంగా పైలెట్ పోస్ట్ కి గాను పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి హెవీ లైసెన్స్ లేదా బ్యాడ్జి లైసెన్స్ అర్హత కలిగి, 2 సంవత్సరాలు అనుభవం ఉండాలి. పైన చెప్పినటువంటి అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 12 వ తేదీన జరుగు ఇంటర్వ్యూలో హాజరు అవ్వాలని కోరారు. బాపట్ల జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ కార్యాలయం నందు 1962 ఆఫీస్ నందు హాజరుకగలరు .పూర్తి వివరాల కోసం కింది నెంబరు లో సంప్రదించాలి అన్నారు 9542571285

# డెంగ్యూ వ్యాధి వ్యతిరేక మాసోత్సవం



**బాపట్ల జులై 8 (ఆంధ్రపత్రిక) :** స్టాఫ్ డయోరియా, కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా మలేరి యా కార్యాలయ ఆరోగ్య సిబ్బంది సబ్ యూనిట్ అధికారి మహ మ్మద్ యూసఫ్ షకీల్, బాపట్ల పట్టణ మలేరియా కార్యాలయ ఆరోగ్య పర్యవేక్షకులు జూ గుంట. రాంబాబు అధ్వర్యంలో అవగా హన కార్యక్రమం చేపట్టారు. స్థానిక యందు డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు దోమలు,వాటి వలన సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. దోమ కాటు వలన వచ్చే డెంగ్యూ, మలేరియా ,చికెన్ గునియా, బోధకాలు ,మెదడువాపు వంటి వ్యాధుల గురించి వివరించారు. ఈ వ్యాధులు రాకుండా, పరిసర ప్రాంతాలలో గృహాలలో ఉన్న నీటి ఆవాసాలలో దోమల పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎవరికైనా జ్వర లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తని సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్త: రమాదేవి, ఆశా కార్యకర్త: స్వాతి, పాఠశాల విద్యార్థులు పాఠశాల బోధన సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# యానాదులకు గుర్తింపు పత్రాలు ఇవ్వాలి



**కొరిశపాడు జూలై 8 (ఆంధ్రపత్రిక ):** సంచార జాతులకు చెందిన యానాదులకు ఆధార్, రేషన్ వంటి గుర్తింపు పత్రాలు కల్పించి ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( గ్రీవెన్స్) లో చీరాల మండలం ఈపూరు పాలెం కి చెందిన యానాదులతో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చీరాల ఏరియా కోఆర్డినేటర్ వి భగవాన్ దాస్ మాట్లాడుతూ ఇపురుపాలెం కాల్వకట్టపై 35 కుటుంబాలు యానాది కులానికి చెందినవారు నివసిస్తున్నారని వారిలో కొందరికి నేటికీ ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వలన సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని అన్నారు. వారిలో ఒక యువకుడు తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడని ప్రభుత్వ పరంగా అతనికి పెన్షన్ రావాల్సి ఉన్నప్పటికీ ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వలన అతను పెన్షన్ పొందలేకపోతున్నాడని పేర్కొన్నారు. ఈ విధంగా సంచార జాతులు వారికి అనేకచోట్ల ఆధార్ రేషన్ ఇతర ధ్రువీకరణ పత్రాలు లేవని కావున ఈ తెగలు నివసిస్తున్న ప్రాంతాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని కోరారు.ఎస్సీ ఎస్టీ కాలనీలలో గ్రామసభలు కౌలు రైతులకు కార్డులు మంజూరు చేయాలి అని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కో-ఆర్డినేటర్ దార్లకోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వేలాది సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ బీసీలు కౌలు రైతులుగా ఉన్నారని భూపత్రాలను ఇచ్చి అంగీకారం తెలుపకపోవడంతో కౌలు రైతులు పొందుతున్న లబ్ధిని వీరు పొందలేకపోతున్నారని, కావున ఎస్సీ ఎస్టీ కాలనీలలో గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా సిసిఆర్సి కార్డులు ఎస్సీ ఎస్టీ కౌలు రైతులకు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏరియా కోఆర్డినేటర్ నూతలపాటి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తాం

## పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు : జులై 8( ఆంధ్రపత్రిక ):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గత ప్రభుత్వ అసమర్థ పాలనలో భాగంగా లబ్దిదారులను వివిధ కారణాలను చూపి తొలగించటం హేయమయిన చర్య అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గళ్ళా మాధవి కార్యాలయంలో ప్రజాసమస్యలు మరియు వినతి పత్రాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి ప్రజా సమస్యలతో పాటు పెన్షనల తొలగింపు వినతిపత్రాలు అధికంగా వచ్చాయని, వికలాంగుల పెన్షన్ కు 300 యూనిట్ల బిల్లులను సాకుగా చూపారని, ఇది ఏ మాత్రము సమంజసం కాదని, సమాజములో వికలాంగులు అనేక సవాళ్ళను ఎదురుకుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వారికి చేయూత అందించే బాధ్యత ప్రభుత్వాలదే అని, దానికి తమ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి పెన్షన్ ను రూ 6000/- చేసి వారికి అండగా నిలబడ్డారని, త్వరలోనే తొలగించిన పెన్షన్లను పరిశీలించి, అర్హులయ్యిన వారికి ఖచ్చితంగా న్యాయం చేస్తామని గళ్ళా మాధవి హామీనిచ్చారు.

# ఎమ్మెల్యే కొండయ్యను కలిసిన డిజిటల్ అసిస్టెంట్లు



**వేటపాలెం, జూలై 8 (ఆంధ్రపత్రిక):** మండలంలోని వివిధ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు సోమవారం చీరాల నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యను తన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం డిజిటల్ అసిస్టెంట్లు తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసి పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ డిజిటల్ అసిస్టెంట్ల సమస్యలపై సచివాలయ మంత్రిని కలిసి చర్చిస్తామని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండలంలోని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# యువత కోసం వ్యాపార వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం.

**గుంటూరు ,జూలై 8 (ఆంధ్రపత్రిక ):** గుంటూరు నగరము నందు సైబర్ కంప్యూటర్ ఎడ్యుకేషనల్ ఆకాడమీ వారి శిక్షణా సెంటర్, విద్యానగర్ 1వ లైను నందు నిస్ బడ్ వారి సహకారముతో 15 రోజుల వ్యాపార వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ కార్యక్రమము నిర్వహింటడం ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమము 11వ తేది జులై 2024 నుండి ప్రారంభించబడును అని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో స్థిరమైన జీవనోపాధి అవకాశాలు వ్యవస్థాపక ప్రాజెక్టులు/నమూనాలను గుర్తించడంలో సహాయాన్ని అందించడం కమ్యూనిటీ విధానంపై సమగ్రమైన మరియు స్థిరమైన జీవనోపాధి వెంచర్ల వైపు వ్యూహాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వం నైపుణ్యం మరియు వ్యవస్థాపకత అభివృద్ధికి సంబంధించిన పథకాలు ఫైనాన్షియల్, మార్కెటింగ్, టెక్నాలజీ మరియు క్వాలిటీ కంట్రోల్ మరియు స్కిల్ ఏజెన్సీలతో వివిధ రకాల లింకేజీలపై జ్ఞానాన్ని పొందడం వంటి వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమము నందు ముఖ్యంగా వ్యాపార అవకాశాల గుర్తింపు, మార్కెట్ సర్వే , పరిశోధన, వ్యాపార ప్రణాళిక (బిపి)ని సిద్ధం చేయడం, మార్కెట్ మరియు మార్కెటింగ్ ఎంటర్ప్రైజ్ క్రియేషన్, ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా వ్యాపారం ప్రారంభించాలి అనుకునే వారికి అనే వారికి కావలసిన తోడ్పాటు ఇవ్వడం జరుగుతుంది. ఏదైనా వ్యాపారము స్థాపించడానికి ఆసక్తి కలిగి ఉండి 18 నుండి 50 సంవత్సరాలు లోపు వయస్సు ఉన్నవారు లేదా వ్యాపారము చేసేవారు ఈ కార్యక్రమమునకు హాజరు కావచ్చు. 60 సీట్లు మాత్రమే కలవు అని మరింత పూర్తి సమాచారం కోసం ఫోన్ నెం. 9985020728 సంప్రదించాలి అని తెలిపారు.

# ఎస్సీ ఎస్టీల పై దాడులు అరికట్టి బాధితులకు న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు కృషి చేయాలి

## సామాజికవేత డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర్ బాబు




**గుంటూరు : జులై 8( ఆంధ్రపత్రిక ):** 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు జరిగే తేదీన మరియు ఫలితాలు ప్రకటించిన రోజున రాష్ట్రవ్యాప్తంగా వందలాది గ్రామాల్లో ఎస్సీ ఎస్టీల పై దాడులు జరగటం విచారించాల్సిన విషయం అని, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజాసుందర్ బాబు అన్నారు. జూలై 8 వ తారీఖున ఉదయం 11 గంటలకు గుంటూ రు నగరం అంకమ్మ నగర్ ఇద్వా కార్యాలయము నుంచి భారీ ఊరేగింపుగా వందలాదిమంది అత్యాచార బాధితులు బయలుదేరి, జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్నారు. ధర్నా సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ గోళ్ళమూడి రాజాసుందర్ బాబు మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా పెద్ద మొత్తంలో భారీ సంఖ్యలో ఎస్సీ ఎస్టీల పై దాడులు జరిగాయని, వీటిని నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే పరిష్కరించ గలుగుతారని తమకు ఆశ ఉన్నదని, గతంలో భారత దేశంలో మొట్ట మొదటిసారిగా రాష్ట్రస్థాయి ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు, దానికి ప్రథమ చైర్మన్ గా జస్టిస్ పున్నయ్య లాంటి హైకోర్టు జడ్జిని నియమించి వేల సంఖ్యలో అత్యాచార బాధితులకు సహాయం చేసిన ఘనత ఆయనకున్నదని ఎన్నికల సందర్భంగా మే నెల జూన్ మాసాల్లో జరిగిన సంఘటనలోని బాధితులు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఆయన రెండోసారి ముఖ్యమంత్రి అయిన సందర్భంలో 2000 సంవత్సరం నుంచి 2003 దాకా ఎస్సీ ఎస్టీ ప్రజల స్థితిగతులు తెలుసుకునేందుకు జస్టిస్ పున్నయ్య అధ్యక్షతన ఏకసభ్య కమిషన్ ని నియమించి ఎస్సీ ఎస్టీలకు సామాజిక న్యాయం అందించేందుకు చంద్రబాబు తీవ్రమైన కృషి చేశారని డాక్టర్ గొల్లమూడి రాజసుందర్ బాబు స్లాగించారు. 2003 వ సంవత్సరంలోనే తమ ఐడియా సంఘం డిమాండ్ మేరకు రాజ్యాంగానికి 85వ సవరణ చేయించి, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్ విధానం కల్పించేందుకు జీవో నెంబర్ 5 ని జారీ చేశారని చంద్రబాబు సేవలను గుర్తు చేశారు. ఎస్సీ కమిషన్ ఎస్టీ కమిషన్ లకు,జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్కమిటీలకు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో మంచి అనుభవం సాధించిన లా డిగ్రీ కలిగిన వారిని కమిషన్ చైర్మన్ గా, జిల్లా కమిటీలో మెంబర్లుగా నియమించి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల పట్ల జరుగుతున్న అత్యాచారాలను, నిర్మూలించాలని డాక్టర్ గోళ్ళమూడి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమాజంలో అంటరానితనం అత్యాచారాల రూపుమాపేందుకు కోసం పౌరుహక్కులను కాపాడేందుకోసం, జస్టిస్ పున్నయ్య 42 సిఫార్సులను అమల లోకి తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ గోళ్ళమూడి అన్నారు. నాలుగేళ్లుగా ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు లేక ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు రుణ పథకాలను ఇచ్చే వ్యవహారం లేకుండా పోయిందని, నేటి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు రుణ పథకాలను పునరుద్ధరించి న్యాయం చేయాలని డాక్టర్ గోళ్ళమూడి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తదనంతరం, కరుణాచలపాలెం గ్రామ దళిత బాధితులు తో పాటు పలు గ్రామాల నుండి వచ్చినబాధితులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కి 9 సమస్యల పైన మెమోరాండం సమర్పించారు. ఫిరంగిపురం సిఐ వీరేంద్రబాబుని సస్పెండ్ చేయాలని, ఆ గ్రామ దళితులు సాంఘిక బహిష్కరణ గురైన విషయాన్ని కూడా ఎఫ్ఐఆర్లో చేర్చాలని కోరుతూ ఎస్పీ కార్యాలయంలో బాధిత మహిళలు పిటిషన్ ని అందించారు. ర్యాలీలో ధర్నాలో, జిల్లా కలెక్టర్ ని కలుసుకున్న వారిలో దళిత నాయకులుపిల్లి రాజు,ఏపీ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు కె కోటేశ్వరరావు, బాధితుల తరపున నాయకులు వేల్పురి మరియరాణి జోత్స్న, విజయ శాంతి కుమారి సాగర్, రవీంద్రబాబులు పాల్గొన్నారు.

# విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం



**బాపట్ల జులై 8 (ఆంధ్రపత్రిక) :** విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం అని బాపట్ల విద్యుత్ ఈఈ జి.ఆంజనేయులు హెచ్చరించారు. సోమవారం బాపట్ల రూరల్ మండల పరిధిలోని విద్యుత్ సర్వీసులను ఈఈ నాయకత్వంలో అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. 40 బ్యాచ్‌లు ఆపరేషన్ సిబ్బంది, విజిలెన్స్ విభాగానికి చెంది న 4 బ్యాచ్ లు తనిఖీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 3127 సర్వీసులు తనిఖీ చేయగా....విద్యుత్ చౌర్యానికి సంబంధించి 13 కేసులకు రూ 17,000,అదనపు లోడ్ కింద 109 సర్వీసులకు గాను 4,78,000 రూపాయలు,మాల్ ప్రాక్టీస్ కు సంబంధించి 2 కేసులకు 15,000 మొత్తం 5,10,000 రూపాయలు జరిమానా విధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు విద్యుత్ విజిలెన్స్ ఈఈ కె.వి.యల్.యన్.మూర్తి,డిప్యూటీ ఈఈ లు బీ. హరి ప్రసాద రావు , యం.శ్రీనివాసరావు, అర్.విజయ శ్రీనివాస బాపట్ల రురల్ ఏ ఈ.కోటేశ్వర రావు, బాపట్ల డివిజన్ డిఈఈ లు, ఎఇ లు, విజిలెన్స్ ఎఇ లు, డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాలకు, ప్రాంతాలకు అతీతంగా గుంటూరు నగర సమగ్రాభివృద్ధికి కృషి

## నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు



**గుంటూరు , జులై 8( ఆంధ్రపత్రిక ):** రాజకీయాలకు, ప్రాంతాలకు అతీతంగా గుంటూరు నగర సమ గ్రాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా కృషి చేస్తామని, ఈ నెల 20 వ తేదీన నగర పాలక సంస్థ సాధారణ సమావేశం జరుగుతుందని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. సోమవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్ లో మేయర్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగర పాలక సంస్థ బడ్జెట్ సమావేశాల అనంతరం ఎన్నికల కోడ్ వలన సమావేశాల ఏర్పాటులో జాప్యం జరిగిందని, ఈ నెల 20న సాధారణ సమావేశం జరుగుతుందన్నారు. సాధారణ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన గుంటూరు తూర్పు, పశ్చిమ మరియు ప్రత్తిపాడు నియోజకవర్గాల యం.యల్.ఎ లు గుంటూరు నగర పాలక సంస్థ ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉండటానికి ఆమోదం తెలిపారన్నారు. చాలా ఏళ్ల తరువాత గుంటూరు యం.పి కేంద్ర మంత్రివర్గంలో ఉండటం జరిగిందని, గుంటూరు నగరంలో కేంద్ర ప్రభుత్వ అనుబంధంగా జరగాల్సిన పెండింగ్ ఆర్.యు.బి లు, ఆర్.ఓ.బి ల నిర్మాణానికి మార్గం సుగమం అవుతుందని ఆకాంక్షిస్తు న్నామన్నారు.

గుంటూరు నగరానికి ఐకానిక్ వంటి పి.వి.కె నాయుడు మార్కెట్ నిర్మాణం చేయాల్సి ఉందని, ప్రస్తుతం అందులో ఉన్న వ్యాపా రస్తులకు నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్ నందు స్థానం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 2019 లో వై.యస్.ఆర్.సి.పి అధికారంలోకి వచ్చిన అనంతరం సుధీర్ఘ కాలం పాలక వర్గం లేని గుంటూరు నగర పాలక సంస్థకు ఎన్నికలు నిర్వహించడం, వై.యస్.ఆర్.సి.పి విజయం సాధించుట జరిగింద న్నారు. నాటి నుండి గుంటూరు నగరంలోని ప్రతి వార్డు ప్రతి ప్రాంతం పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా సమగ్ర అభివృద్ధికి అధికారులు ప్రజా ప్రతినిధులు అందరం కలిసి కృషి చేశామన్నారు. ముఖ్యంగా నగరంలో మౌలిక సదుపాయాలు, త్రాగు నీటి సరఫరా మరియు పార్కులను అభివృద్ధి చేశామన్నారు. అలాగే రానున్న కాలంలో కూడా అందరం సమైఖ్యంగా నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించుటం మరియు నగరాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

# వైఎస్ఆర్‌కు ఘన నివాళి



**చీరాల,జులై 8( ఆంధ్రపత్రిక ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం చీరాల నియోజకవర్గం పందిళ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ నివాసం నందు వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ వై ఎస్ ఆర్ సేవలు ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన నాయకులు వై ఎస్ అర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమంచి తో పాటు మాజీ ఏఎంసి చైర్మన్ మార్పు గ్రెగోరి, చీరాల మండల పార్టీ అధ్యక్షులు మేడిబోయిన బలరామి రెడ్డి, వేటపాలెం మండల జడ్పీటీసీ బండ్ల రామాదేవి, బండ్లబాబు, మున్సిపల్ కౌన్సిలర్ షేక్ రెహమాన్, మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు, మాజీ సర్పంచ్ సుధాకర్ ప్రభృతులు పాల్గొన్నారు.

# సమగ్ర విచారణ జరగాలి

(మొదటిపేజీ తరువాయి)

నిల్వ ఉంచిన 65 వేల టన్నుల ఇసుకపై విచారణ చేపట్టాలన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని తెలిపారు. వందల కోట్లు దోచుకున్న ఇసుక మాఫియాను బయటపెట్టాలన్నారు. దొంగను పట్టుకోకుండా ఇసుక పంచితే సాక్ష్యం తొలగించినట్లవుతుందని పేర్కొన్నారు. విచారణ జరిపి కేసు నమోదు చేశాక ఇసుక బయటకు తీయాలని సూచించారు.

# టెట్ షెడ్యూల్‌లో మార్పులు

(మొదటిపేజీ తరువాయి)

పెంచడంతోపాటు.. పరీక్షల తేదీల్లోనూ మార్పులు చేసింది. టెట్‌కు, డీఎస్సీకి సన్నద్ధమవుతున్న అభ్యర్థులు తమకు పరీక్షల కోసం మరింత సమయం కావాలని, ఒక్కో పరీక్షకు కనీసం 90 రోజుల వ్యవధి ఉండాలని చేసిన వినతులకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు కొత్త షెడ్యూలును విద్యాశాఖ ప్రకటించింది. ఏపీటెట్ ఫీజు చెల్లింపు పక్రియ జులై 3న ప్రారంభంకాగా.. ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియ జులై 4న ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఏపీ టెట్ ఫీజు చెల్లింపు గడువు జులై 16తో, దరఖాస్తు గడువు జులై 17తో ముగియాల్సి ఉంది. అయితే ఆగస్టు 3 వరకు ఫీజు చెల్లింపు, దరఖాస్తు గడువును పొడిగించారు. పరీక్ష ఫీజు కింద అభ్యర్థులు ఒక్కో పేపరుకు (పేపర్-1ఎ, పేపర్-1బి, పేపర్-2ఎ, పేపర్-2బి) రూ.750 వేర్వేరుగా చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్‌లైన్ నెంబర్లు: 9505619127, 9705655349, 8121947387, 8125046997 ద్వారా సంప్రదించవచ్చు. కొత్తగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. అక్టోబరు 3 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. కంప్యూటర్ ఆధారిత విధానంలో ఈ పరీక్షలు జరుగనున్నాయి. ఆయా తేదీల్లో ప్రతిరోజూ రెండు సెషన్లలో టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్‌లో, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను సెప్టెంబరు 22 నుంచి అందుబాటులో ఉంచనున్నారు.

# ఎమ్మెల్సీ స్థానంపై ఈసికి ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)

పిటిషన్పై విచారణను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. హైకోర్టుకు లేళ్ల అప్పిరెడ్డి వైకాపా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. కేసుకు సంబంధించి పూర్తి వివరాలను సమర్పించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది.

# వికసిత్ భారత్‌కు ప్రజల ఓటు

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన భాజపా రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్డీయే కూటమి విధానాలకు అనుకూలంగా ప్రజలు ఓటు వేశారన్నారు. ఐదో ఆర్థికశక్తిగా భారత్ ఎదగడం వల్లే అభివృద్ధి సాధ్యమైందని చెప్పారు. దేశాభివృద్ధి కోసమే ప్రధాని నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ ఆలోచిస్తారని కేంద్ర మంత్రి మురుగన్ అన్నారు. మూడోసారి బాధ్యతలు చేపట్టాక పేదలకు 3 కోట్ల ఇళ్ల పథకంపై ప్రధాని మోదీ మొదటి సంతకం చేశారని చెప్పారు. రైతుల ఖాతాలకు రూ.20 వేల కోట్లను జమచేస్తూ రెండో సంతకం చేశారని గుర్తు చేశారు. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు. వైసీపీ పాలన ఏపీలో ఎమర్జెన్సీని తలపించిందని పురందేశ్వరి వ్యాఖ్యలు చేశారు. జగన్ పాలనలో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు. జగన్ ఎంత నొక్కేసారో ప్రజలు గమనించి ఎన్నికల్లో ఓడించారని తెలిపారు. బాధ్యతతో మెలుగుతూ ఏపీ అభివృద్ధికి సహకరిద్దామని ఎంపీ పురందేశ్వరి వెల్లడించారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా భారతదేశం ఎదిగిందన్నారు. 2019లో బీజేపీకి 23 కోట్ల ఓట్లు వచ్చాయని.. 2024 ఎన్నికల్లో 24 కోట్ల ఓట్లు వచ్చాయని తెలిపారు. బీజేపీకి గత ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో ఓట్ల సంఖ్య పెరిగిందన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఎంపీ సీట్ల సంఖ్య కొంచెం తగ్గిందన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిందన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి ఏపీకి సుపరిపాలన అందిస్తుందని ప్రజలు అధికారం ఇచ్చారని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. రాజమండ్రిలో నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, కేంద్ర మంత్రులు మురుగన్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎంపీలు సీఎం రమేష్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కామినేని శ్రీనివాస్, ఆదినారాయణ రెడ్డి, విష్ణుకుమార్ రాజు, సుజనాచౌదరి, ఈశ్వరరావు, పార్థసారథి హాజరయ్యారు. కార్యక్రమంలో సోము వీర్రాజు తదితర కూడా పాల్గొన్నారు.

# ఇడుపులపాయలో వైఎస్ జయంతి వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

విగ్రహానికి పూలమాలవేసిన తరువాత తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్దకు చేరుకున్నారు. వైఎస్ జగన్ కంటే ముందే వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరకున్న తల్లి విజయమ్మను.. వైఎస్ జగన్ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ దివంగతనేత వైఎస్ఆర్ స్మారకంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాతోపాటు కడప జిల్లా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో ఒక సందేశాన్ని ఇచ్చారు. వైఎస్ఆర్ 75వ పుట్టిన రోజు తమకు పండుగ రోజని.. అలాగే కోట్లాది కుటుంబాలు ఇవాళ మహానేతను జ్ఞాపకం చేసుకుంటున్నాయని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు రాజన్న పుట్టిన రోజు సందర్భంగా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం మీరు చూపిన మార్గం తమకు శిరోధార్యం అని కీర్తించారు. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో చూపిన ధైర్యసాహసాలు తమకు మార్గం అని అన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా, కోట్లాది కుటుంబాల క్షేమమే ధ్యేయంగా చివరివరకూ తాము కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ తనయ వైఎస్ షర్మిల కూడా ఇడుపులపాయకు చేరుకుని తండ్రి రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించారు. ఆమెతో కూడా తల్లి విజయమ్మ పాల్గొనడం ఆసక్తిని కలిగించింది. ఒక తల్లిగా ఇద్దరు బిడ్డలను సమానంగా చూస్తానన్న సందేశాన్ని దివంగత నేత వైఎస్ఆర్ ఘాట్ సాక్షిగా తెలిపారు. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతో పాటు భర్త అనిల్, కొడుకు, కోడలు, కుమార్తె, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ ఘాట్ లో తండ్రికి నివాళి అర్పించిన తరువాత వైఎస్ షర్మిల మంగళగిరి బయలుదేరి వెళ్లారు. ఇరు పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అన్నా చెల్లెళ్లు ఇటీవల రాకీయంగా విడిపోయారు. దీంతో వారి మధ్య సఖ్యత కూడా కొరవడింది. దీంతో వేర్వేరుగా నివాళి అర్పించారు.

# ఎపిలో మహిళలకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేసేదిశగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచిన పింఛనును ప్రారంభించగా, డీఎస్సీ ప్రకటన వెలువడింది. ఉచితంగా ఇసుక ఇవ్వడం, నైపుణ్య గణన, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటిన్లపై వరుసగా నిర్ణయాలు తీసుకోవడంతోపాటు తాజాగా మరో కొత్త పథకాన్ని అమలు చేయబోతున్నారు. ఇది కూడా ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన పథకమే.

# 22 నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం. మరో నాలుగు నెలలపాటు ఓటాన్ అకౌంట్ కొనసాగేలా ఆర్డినెన్స్ తేవాలని ఆర్థిక శాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొంచెం ఆర్థిక వెసులుబాటు, వివిధ శాఖల్లోని ఆర్థిక పరిస్థితిపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. వాటిపై స్పష్టత వచ్చాక సెప్టెంబరులో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టొచ్చని యోచిస్తున్నట్లు సమాచారం. ఆర్డినెన్స్ ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు ఆమోదం కోసం ఆర్థిక శాఖ ఎదురు చూస్తోంది.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

(మొదటిపేజీ తరువాయి)

చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యథేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.83.47 వైపు చూస్తున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయ గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు.

# నీట్ లీక్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,జూలై 8 :** దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ యూజీ 2024 పరీక్ష అక్రమాల వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఎక్కడ ఎలా లీకైందీ, ఎంతమందికి చేరిందన్నది కూడా తెలు సుకోవాల్సి ఉందన్నారు. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీ-టెస్ట్‌కు ఆదే శించే ముందు.. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉందని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఇది 23లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం అయినందున.. 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని వెల్లడించింది. నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకైందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో మొత్తం 38 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకైంది అన్న విషయం స్పష్టమైంది. పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీ-టెస్ట్‌కు ఆదేశిస్తాం. ఈ సందర్భంగా కేంద్రానికి న్యాయస్థానం కీలక ప్రశ్నలు సంధించింది. పేపర్ లీక్ తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారు.. కానీ, అది 23లక్షల మంది జీవితాలతో ముడి పడిన అంశం. అందువల్ల, లీక్ ఎలా జరిగింది అనేది తెలుసుకోవాలి. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో గుర్తించారా? ఎలా చేరిందో తెలుసు కున్నారా? లీకేజీతో లబ్దిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు? ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్‌లో ఉంచారు? వీటికి సమాధానాలు కావాలి. వీటన్నిటిపై సమగ్ర దర్యాప్తు జరగాలని ధర్మాసనం ఆదేశించింది. అన్నీ పరిశీలించిన తర్వాత దీనిపై తీర్పు చెబుతామని వెల్లడించింది. నీట్ వ్యవహారంపై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో తెలుపుతూ తమకు నివేదిక సమర్పించాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. ప్రశ్నపత్రం తొలిసారి ఎప్పుడు లీకైందన్న విషయాన్ని వెల్లడించాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి సూచించింది. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు.

అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావ డంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన 1563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్‌టీఏ విడుదల చేసింది. తాజా పరిణామాలతో అటు కౌన్సెలింగ్‌ను కూడా వాయిదా వేసింది.

# రష్యా చేరుకున్న ప్రధాని మోదీకి ఘన స్వాగతం

**మాస్కో, జూలై 8 :** ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. మోదీ కోసం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇవాళ రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. రష్యా ఐదవ తరం ÷టైర్ జెట్ సుఖోయ్ 57కు సంబంధించి ఇద్దరు నేతలు చర్చించ నున్నారు. యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారు చేయడంపై ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. ప్రధాని మోదీ రష్యా పర్యటనలో రక్షణ, చమురు రంగాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించ నున్నారు. ద్వైపాక్షిక సదస్సు పేరుతో మోదీ-పుతిన్ భేటీ జరుగుతున్నప్పటికీ.. ఈ సమావేశం ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. చెన్నై- వ్లాడివోస్టాక్ కారిడార్‌లో పెట్టుబడి ప్రణాళిక కూడా సిద్ధంగా ఉంది. రష్యా పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ అక్కడి ప్రవాస భారతీయులతో సమావేశం కానున్నారు. భారతీయ సమాజాన్ని కూడా కలవనున్నారు. భారత్, రష్యాలు తమ ఆర్థిక సంబంధాలను పటిష్టం చేసుకునేందుకు దీర్ఘకాలిక దృక్పథాన్ని అనుసరిస్తున్నాయి. దీనిపై దృష్టి సారిస్తూ ఇరు దేశాలు ముందుకు సాగుతున్నాయి. భారతదేశం రష్యాను తన బలమైన స్నేహితుడిగా భావిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రష్యా



అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. వాటిలో ప్రధానంగా ఒప్పందం. భారత దేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్ర మకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. మ్యాంగో ఆర్మర్-పియర్సింగ్ ట్యాంక్ రౌండ్ ఫ్యాక్టరీ డీల్, సైనిక లాజిస్టిక్స్ ఒప్పందంపై చర్చ, ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు ప్రాధాన్యత, ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చర్చ, రక్షణ, చమురు, గ్యాస్‌కు సంబంధించిన అంశాలపై ఇద్దరు నేతలు చర్చించ నున్నారు. 2019 తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత తొలిసారిగా పుతిన్ ఆహ్వానం మేరకు మోదీ మాస్కో వెళున్నారు. మాస్కోలో నివసిస్తున్న భారతీయులు ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలకనున్నారు. గత 10 ఏళ్లలో ప్రధాని మోదీ రష్యాలో పర్యటించడం ఇది ఆరోసారి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు 22వ భారత్-రష్యా వార్షిక సదస్సులో ప్రధాని మోదీ పాల్గొననున్నారు.

# వైఎస్ఆర్‌ను ఎన్నడూ మరిచిపోలేం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. కడప ఎంపీ సీటుకు ఉప ఎన్నిక వస్తే వైఎస్ షర్మిలను గెలిపించే బాధ్యత తాము తీసుకుంటామని, కడపలో షర్మిలకు మద్దతుగా తాను ప్రచారం చేస్తానని వెల్లడించారు. "శాసనమండలిలో నేను మాట్లాడినప్పుడు వైఎస్ఆర్ నన్ను ప్రోత్సహించారు. ప్రతిపక్ష సభ్యుల విషయంలోనూ ఆయన ఎంతో ఉదారంగా ఉండేవారు. కార్మికులు, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నించేవారు. ఏ పదవీ రాకున్నా పార్టీని వీడలేదు. గతంలో వైఎస్ఆర్ పోషించిన ప్రతిపక్ష పాత్రే ఇప్పుడు షర్మిల పోషిస్తున్నారు. ప్రజల పక్షాన ఆమె అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ఆ పోరాటం వృథాగా పోదు" అని రేవంత్ అన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వైఎస్ఆర్ తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ ఎందరో జీవితాలను మలుపు తిప్పిందని అన్నారు. రైతుల కోసం ఉచిత కరెంట్ తీసు కొచ్చిన.. ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించిన గొప్ప నాయకుడు వైఎస్ఆర్ అని తెలిపారు.

# అమల్లోకి వచ్చిన ఉచిత ఇసుక విధానం

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. 2024 ఇసుక విధానం రూప కల్పన వరకూ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. కాగా.. సోమ వారం నుంచి ఉచిత ఇసుక పాలసీ అమలులోకి వస్తుండటంతో ఉదయం నుంచే స్టాక్ పాయింట్స్ వద్ద వహనాలు బారులు తీరాయి. అయితే ఉదయం ఇసుక పాలసీపై ప్రభుత్వం నుంచి జీవో ఇంకా విడుదల కాకపోవడంతో అధికారులు ఎదురు చూపులు చూశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు.. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జీవో విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మధ్యాహ్నానికి ఉచిత ఇసుక పాలసీపై ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. అధికారుల మధ్య సమన్వయ లోపమే జీవో విడుదలకు ఆలస్యం అని కింద స్థాయి అధికారులు తెలిపారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేయగా.. అందుకు అనుగుణంగా జిల్లాల యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసింది. ముందుగా అన్ని చోట్లా స్టాక్ ఉన్న కేంద్రాల్లో ఇసుక డంప్‌ల నుంచి ఉచితంగా ఇసుకను అందిస్తుంది. ఇందుకోసం రూపాయి కూడా చెల్లించ నవసరం లేదు. అయితే, నిర్వహణ ఖర్చుల కింద టన్నుకు రూ.20, సీనరేజ్ కింద టన్నుకు రూ.88 వసూలు చేస్తారు. నిల్వ కేంద్రాల నుంచి తరలించే ఇసుకకు వే బిల్లులు జారీ చేస్తారు. అదే వాగులు, వంకలు, చిన్న చిన్న నదుల్లోని ఇసుకను ఎండ్ల బండ్ల ద్వారా ఫ్రీగా తీసుకెళ్లొచ్చు. సమీప గ్రామాల ప్రజలు తమ నిర్మాణ అవసరాలు, అక్కడి ప్రభుత్వ నిర్మాణాలకు ఎండ్ల బండ్ల ద్వారా మాన్యువల్‌గా ఇసుకను తరలించుకోవచ్చు. ఇప్పటివరకూ కాంట్రాక్టర్లు కొన్ని జిల్లాల్లో చిన్న నదుల్లో సైతం ఇసుక తవ్వి విక్రయించేవారు. అయితే, నూతన ప్రభుత్వ నిర్ణయంతో ఉచితంగానే ప్రజలకు ఇసుక అందనుంది. ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రభుత్వం నిఘా ఉంచుతుంది..

# జమ్ము కథువాలో ఉగ్రదాడి..నలుగురు జవాన్లు మృతి

**శ్రీనగర్,జూలై 8 :** జమ్ము కశ్మీర్ కథువా జిల్లాలో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డారు. సైన్యాన్ని లక్ష్యంగా చేసుకుని జరిపిన ఉగ్రదాడిలో నలుగురు జవాన్లు మృతిచెందారు. ఈ దాడిలోనే మరో ఆరుగురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. మచెడి ప్రాంతంలో కిండ్లీ-మల్హార్ రోడ్‌లో పాట్రోలింగ్ నిర్వహిస్తున్న ఆర్మీ వాహనాలపై ఉగ్రవాదులు దాడి చేశారు. గ్రెనేడ్ విసిరి.. కాల్పులకు దిగారు. ప్రతిగా సైన్యం దాడికి దిగగా.. ఉగ్రవాదులు సమీపంలోని అడవుల్లోకి పారిపోయారు. ఈ ఘటనలో నలుగురు సైనికులు మృతిచెందినట్లు అధికారులు ప్రకటించారు. గాయపడిన వాళ్లకు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మరోవైపు.. మచెడి అడవుల్లో ఉగ్రవేట కొనసాగుతున్నట్లు



భారత సైన్యం ప్రకటించింది. ఇదిలా ఉంటే.. జమ్ములో గత 48 గంటల్లో ఉగ్రవాదులు జరిపిన రెండో దాడి ఇది. ఆదివారం రాజౌరీ జిల్లాలోని ఆర్మీక్యాంప్‌పై ముష్కరులు జరిపిన దాడుల్లో ఓ సైనికుడు గాయపడ్డాడు. ఇంకోవైపు శనివారం కుల్గాంలో ఉగ్రవాదులకు, సైన్యానికి మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు మరణించగా, ఓ సైనికుడు గాయపడ్డాడు. అప్పటి నుంచి ఉగ్రవాదుల్ని సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుండగా.. రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఆరుగురు ఉగ్రవాదుల్ని సైన్యం మట్టుబెట్టింది.

# పట్టిసీమతో సిరుల సీమగా కృష్ణాడెల్టా..!

**విజయవాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక):** దీక్ష, దక్షతకు, సీఎం చంద్రబాబు ముందుచూపుకు పట్టిసీమ నిదర్శనం అని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నదుల అను సంధా నం ద్వారా కరవు నిర్మూలించవచ్చని కెయల్ రావు చెప్పారని, దానిని అమలు చేసి రైతులకు నీరు ఇచ్చిన నేత చంద్ర బాబు అని కొనియాడారు. గోదావరి నుంచి మూడు వందల టీఎంసీల నీరు సముద్రంలోకి వదులుతున్నారని, వృథా అవుతున్న నీరుని కృష్ణాడెల్టాకు మళ్లించారని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకుంటే మనకు అవసరాలు తీరుతాయని అన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు సోమవారం గోదావరి, కృష్ణా నదుల పవిత్ర సంగమం వద్ద పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని , మాజీ మంత్రి దేవినేని ఉమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ.. శ్రీశైలం నీరు రాయలసీమకు ఇచ్చి కరవును పారదోలాలని సీఎం చంద్రబాబు భావించారని, పోలవరం పూర్తికి ఆలస్యం అవుతుందనే పట్టిసీమ నిర్మాణం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మొత్తం 24 పంపులను విడతలవారీగా రన్ చేసి ఎనిమిది వేల క్యూసెక్కుల నీరు డెల్టాకు అందిస్తున్నామని చెప్పారు. గోదావరి నీరు వృథా కాకుండా కృష్ణా నదిలో కలపడం గొప్ప విషయమన్నారు. చంద్రబాబు ముందుచూపుతో పది లక్షల ఎకరాలకు సాగు నీరు, ముప్పై లక్షల మందికి తాగు నీరు ఇచ్చారని తెలిపారు. పట్టిసీమ కాదు ఒట్టిసీమ అన్న జగన్ రాజకీయాలకు అనర్హుడని, కనీసం అవగాహన లేకుండా ప్రాజెక్టులను పూర్తి గా నాశనం చేశారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో 50 వేల కోట్ల ఆదాయం రైతులకు పట్టిసీమ ద్వారా వచ్చిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అసలు రాజకీయాలకు జగన్ అనర్హుడని, రైతులు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. పట్టిసీమ లేకపోతే అసలు కృష్ణా డెల్టా పరిస్థితి ఏమిటో అందరూ ఆలోచన చేయాలన్నారు. పులిచింతల నిండాలంటే శ్రీశైలం, సాగర్ నిండితేనే వచ్చే పరిస్థితి అని అన్నారు. ప్రతి యేడాది 35 టీఎంసీల నీటిని నిల్వ పెట్టుకుని రైతులు పంటలు పండిస్తారని, గత ఐదెళ్లల్లో జగన్ పాలనలో పులిచింతలను కూడా ఎండ పెట్టారని మంత్రి దుయ్యబట్టారు. కనీసం అర టీఎంసీ నీరు కూడా లేకుండా జగన్ చేయడం సిగ్గు చేటన్నారు. ప్రజలను భక్షించే విధంగా జగన్ పాలన సాగిందని, పోలవరం పూర్తి అయ్యే వరకు పట్టిసీమ డెల్టాని కాపాడుతుందన్నారు. మూడు రోజుల్లో 12 అడుగుల నీటి మట్టం చేరుతుందని, ఆ తరువాత సాగు, తాగు నీటిని కిందకి విడుదల చేస్తామని నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ.. నదుల అనుసంధానం సృష్టి కర్త సీఎం చంద్రబాబు అని, 2014 లోనే ముందు చూపుతో పట్టిసీమ నిర్మాణం చేశారని అన్నారు.

# ప్లాస్టిక్‌ను దగ్గరకు రానీయకండి

(మొదటిపేజీ తరువాయి)

విగ్రహాలతోనే పూజలు జరిపేలా ఏర్పాటు చేయాలని సూచించారు. మన వేడుకలు, ఉత్సవాల్లో పర్యావరణహిత వస్తువులను వాడటం మేలు. వినాయక చవితి వేడుకల్లో మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గేలా ప్రజలకు అవగాహన కల్పించాని అన్నారు. దేవాలయాల్లో ప్రసాదాన్ని బటర్ పేపర్‌తో చేసిన కవర్లలో ఇవ్వడం సరికాదు. ప్రసాదాల పంపిణీకి ప్లాస్టిక్ కవర్లను కాకుండా తాటాకు బుట్టలు, ఆకుల దొన్నెలు వాడాలి. ఈ తరహా ప్రయోగం పిఠాపురం ఆలయాల నుంచే మొదలుపెట్టాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు. వినాయక చవితి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు కీలక సూచన చేశారు. పర్యావరణ హితంగా వినాయక చవితి నిర్వహించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయక చవితిని మట్టి వినాయకులే పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలని కోరారు. కాగా వినాయక చవిత సమీపిస్తోంది. సెప్టెంబర్ 7న పండుగ జరగనుంది. తెలుగు రాష్ట్రాలతో దేశవ్యాప్తంగా ఈ పండుగ వేడుకలు ఏవిధంగా జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

# మరపురాని మహానేత వైఎస్సార్

- ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్



**గూడూరు,జూలై 8 (ఆంధ్రపత్రిక):** దివంగత రాజశేఖర్ రెడ్డి ఆశయాలు నెరవేర్చుతూ వైసీపీ శ్రేణులు ఆయన చూపిన మార్గంలో నడుస్తారని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు . గూడూరు పట్టణంలోని దివంగత నేత రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . గూడూరు పట్టణం లోని సాహెబ్ పేట ప్రాంతం లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ మురళీధర్ వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం గూడూరు పట్టణంలోని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురళీధర్ మాట్లాడుతూ దివంగత రాజశేఖర్ రెడ్డి మరియు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి బొమ్మిడి శ్రీనివాసులు ,చేవూరు విజయ మోహన్ రెడ్డి,పాల్గొన్నారు.

# బలపరీక్షలో నెగ్గిన సోరెన్

(మొదటిపేజీ తరువాయి)

45 మంది ఎమ్మెల్యేలు ఓటు వేశారు. దాంతో ఈ విశ్వాస పరీక్షలో సీఎం హేమంత్ నెగ్గారు. అయితే మరికొద్ది గంటల్లో సీఎం హేమంత్ సోరెన్.. తన కేబినెట్‌ను విస్తరించే అవకాశముందని సమాచారం. ఈ ఏడాది జనవరి 31వ తేదీన భూ కుంభకోణంలో.. మని లాండరింగ్ వ్యవహారంలో సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే తనకు మధ్యంతర బెయిల్ కోసం పలుమార్లు ఆయన కోర్టులను ఆశ్రయి ంచారు. చివరకు లోక్ సభ ఎన్నికల్లో ప్రచారం చేసుకోవాలంటూ ఆయన కోర్టుల్లో పిటిషన్ దాఖలు చేసినా.. హేమంత్ సోరెన్‌కు బెయిల్ మంజురు కాలేదు. ఇలాంటి వేళ జూన్ 28వ తేదీన ఆయనకు జార్ఖండ్ హైకోర్టు బెయిల్ మంజురు చేయడంతో...ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఇక హేమంత్ సోరెన్ మళ్లీ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు పరిస్థితులు అనుకూలించాయి. దీంతో ఆ రాష్ట్ర సీఎం చంపాయి సోరెన్.. తన పదవి రాజీనామా చేశారు. దాంతో జులై 4వ తేదీన ఝార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు సమష్టి కృషి చేయాలి

## పోస్టర్ ఆవిష్కరణలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**విశాఖపట్టణం, జూలై 8 (ఆంధ్రపత్రిక):** కుష్టు వ్యాధి నిర్మూలనకు అధికారులంతా సమష్టి కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖకు, కుష్టు నివారణ అధికారులకు ఇతర శాఖల అధికారులు సహకరించాలని సూచించారు. జూలై 18 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు జిల్లాలో చేపట్టనున్న వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా కలెక్టర్ ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి. జగదీశ్వరరావు, జిల్లా కుష్టు నివారణ అధికారి పూర్ణేంద్ర, ఇతర జిల్లా స్థాయి అధికారులు భాగస్వామ్యమయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుష్టు వ్యాధి నిర్మూలనకు అధికారులంతా సమష్టి కృషి చేయాలని, ప్రజలందరిలో వ్యాధి లక్షణాలపై విరివిగా అవగాహన కల్పించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాలు, కళాశాలలు, ఇతర ఇనిస్టిట్యూట్లలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, తదుపరి చర్యలకు ఉప క్రమించాలని చెప్పారు. జూలై 18 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు నిర్వహించే వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని, వైద్యారోగ్య శాఖ, కుష్టు నివారణ విభాగానికి సహకారం అందించాలని ఇతర విభాగాల అధికారులను ఆదేశించారు. వ్యాధిగ్రస్తుల పట్ల ఎవరూ వివక్ష చూపరాదని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

గతంలో జిల్లాలో చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని వైద్యారోగ్య శాఖ అందించిన నివేదికను చూసి అభిప్రాయపడ్డారు. ఇప్పుడు కూడా అదేమాదరిలో సమష్టి కృషి చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించే ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నచో దగ్గర్లో ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలని డాక్టర్ జగదీశ్వర్ రావు తెలిపారు.

# అర్జీదారులతో మాట్లాడితే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది

## కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, జూలై 8 (ఆంధ్రపత్రిక):** జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడాలని, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సంబంధిత విభాగాల పరిధిలో నమోదైన ఫిర్యాదులను పూర్తిగా పరిశీలించి అందులో ఐదు విభిన్నమైన అంశాలపై ఐదుగురి అర్జీదారులకు ఫోన్ చేసి మాట్లాడాలని, వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు. ఒక జిల్లాస్థాయి అధికారి అర్జీదారుతో మాట్లాడితే వారిలో తెలియని ధైర్యం కలుగుతుందని, మనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. నిర్ణీత కాలంలో అర్జీదారు సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపి వారిలో ఆత్మవిశ్వాసం నింపాల్సిన నైతిక బాధ్యత అధికారులపై ఉందని వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యను బట్టి ఆయా శాఖలకు సిఫార్సు చేశారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులను పిలిచి అర్జీని అందజేసి పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో అధికారులను ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఏడీసీ వర్మ, ఏసీపీ టీఎస్ఆర్కే ప్రసాద్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు. అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదికలో 268 వినతులు .సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 268 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 88 ఉండగా, జీవీఎంసీకి చెందినవి 91 ఉన్నాయి. అలాగే పోలీసు శాఖకు సంబంధించి 20 వినతులు రాగా, ఇతర విభాగాలకు సంబంధించి 69 వచ్చాయి.

# ఐటీ హిల్స్ రోడ్డు తక్షణమే నిలిపివేసి, రూ. 60 కోట్లు వి ఎల్ టి వసూలు చేయాలి

## జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, జులై 8 (ఆంధ్రపత్రిక):** మధురవాడ ఐటీ హిల్స్ ప్రాంతములో రూ 17 కోట్ల తో జి.వి.యమ్.సి, సాధారణ నిధులతో ఎన్ సీసీ కన్స్ట్రక్షన్స్ వారు నిర్మిస్తున్న విల్లాలకు వెళ్ళే రహదారి నిర్మాణము పనులను తక్షణమే నిలిపివేయాలని జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ అదనపు కమీషనర్ కే.ఎస్ విశ్వనాథన్ కు సోమవారం ఫిర్యాదు చేశా రు. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్న వాటిని వెంటనే రద్దు చేయాలని,ఎన్ సీ సీ కన్స్ట్రక్షన్స్ వారు విల్లాల నిర్మిస్తున్న స్థలములో కొన్ని వివాదములలో ఉన్నవి ఎన్ సీ సీ కన్స్ట్రక్షన్స్ జి.వి.యం.సి కి చెల్లించవలసిన రూ 60 కోట్ల రూపాయల వేకండ్ ల్యాండ్ టాక్స్ వసూలు చేయాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఇచ్చి న ప్లాన్లను వెంటనే రద్దు చేయాలని, ప్రజలకు ఉపయోగం లేని రూ 17 కోట్లతో రోడ్డు నిర్మాణముపనుల కొరకు టెండర్ దశలో ఉన్న వాటినీ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గొలగాని వీరారావు (బుజ్జి) శరగడం రాజశేఖర్, గొలగాని మంగ వేణి పాల్గొన్నారు.

# పిట్టావారిపేటలో ఘనంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**మొగల్తూరు జూలై 8 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధి పిట్టవారిపేటలో సోమవారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు వైకాపా అధ్యక్షుడు అనంత సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యులు ఐతం ధనలక్ష్మి ఆకన దుర్గ దొరబాబు, రామన్నపాలెం గ్రామ పంచాయతీ 12వ వార్డు సభ్య రాలు మెట్టి కృపారాణి, కొల్లా బత్తుల సత్యానందం, మాజీ ఎంపిటిసి గన్నాబ త్తుల లక్ష్మణరావు, రామన్నపాలెం వైకాపా ఉపాధ్యక్షులు మెట్టి సువర్ణరాజు, అడ్డాల సాంబమూర్తి, కట్ట పండు, కడలి గోపి, కొల్లా బత్తుల హేమలత, పీట్ట శాంత రావు, బోనం బాబ్జి, కమల కరణ్, కొల్లా బత్తుల రాజు, మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వారతిప్ప గ్రామములో ఘనంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**మొగల్తూరు జూలై 8 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం వారతిప్ప గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొల్లాటి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో వారతిప్ప- మోడీ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు తిరుమనీ వరలక్ష్మి శివ నాగరాజు, వారతిప్ప గ్రామ వైకాపా అధ్యక్షుడు కారాడి వెంకటేశ్వరరావు, బర్రె సత్యనారాయణ, దొమ్మేటి మహాలక్ష్మి రావు, పెద్ద సింగ్ శ్రీను, ఓడుగు సోంబాబు, తిరుమనీ దుర్గ ప్రసాద్, కొల్లాటి నరేంద్ర, కౌరు ఏడుకొండలు, రాజశేఖర్ రెడ్డి అభిమానులు అధికంగా పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డికి భారతరత్న ప్రకటించాలి



**కొయ్యలగూడెం జూలై 8 (ఆంధ్రపత్రిక) :** కొయ్యలగూడెం మండలం వైయస్సార్ నగర్ లో మహానేత విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైయస్సార్ అభిమానులు దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డికి భారతరత్న పురస్కారం ప్రకటించాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం టౌన్ కన్వీనర్ సంకు కొండ ఆధ్వర్యాన వైయస్సార్ నగర్ లోని మహానేత విగ్రహం వద్ద మహనేత 75వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు భారతరత్న పుంస్కారం కొరకు కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ గంజి మాల రామారావు,పార్టీ నాయకులు మేకల అన్నవరం,గంట శ్రీనివాస్ పాల్గొన్నారు. అదే విధంగా రాజవరంలో జడ్పిటిసి దాసరి శ్రీలక్ష్మి,సర్పంచ్ చిన్న తుక్కయ్య, గవరవరంలో ఎంపీటీసీ బి రత్నకుమారి గ్రామ కన్వీనర్ చీమకుర్తి సత్యనారాయణ,అంకాల గూడెంలో సర్పంచ్ కడకట్ల గడ్డియ్య ఎంపీటీసీ జాన్ డేవిడ్, యర్రంపేటలో సొసైటీ అధ్యక్షురాలు విగ్గిన వెంకటలక్ష్మి,ఎంపీటీసీ నారాఅన్నపూర్ణ, సరిపల్లి లో మందపాటి రామకృష్ణ మట్టా సత్యనారాయణ,అచ్చుతాపురంలో ముమ్మిడి రాంబాబు,చిట్టాల దుర్గాప్రసాద్,బోడిగూడెంలో తేలే భూషణం,చొప్ప రామన్నగూడెంలో తగరం ఆశీర్వాదం, ఆమోష్, బయనగూడెంలో సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, బాలం వెంకటరామయ్యల ఆధ్వర్యాలలో మండలంలో అనేక గ్రామాలలో జయంతి కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ను కలిసిన బొడ్డు



**కోరుకొండ, జూలై 8 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ ను రాజానగరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రిగా దుర్గేష్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత బొడ్డు వెంకటరమణచౌదరి తొలిసారిగా పార్టీ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బొడ్డు వెంకటరమణచౌదరి వెంట టీడీపీ నాయకులు అడపా వీరబాబు, కందుల బాబురాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు తనకాల నాగేశ్వరరావు, గంగిశెట్టి చంటిబాబు, కేశవరావు తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర ర్యాంకుల సాధనకు కృషి

## ప్రధానోపాధ్యాయులు రామరాజు



**మొగల్తూరు జూలై 8 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగ ల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామం బండి ముత్యాలమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష రాసే విద్యా ర్థులు వచ్చే ఏడాది రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించేందుకు టార్గెట్గా పనిచేస్తున్నామని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్మత్స రామరాజు అన్నారు. సోమవారం తమ పాఠశాలలో ఆయన మా "ఆంధ్రపత్రిక ప్రతినిధి"తో మాట్లాడారు. ప్రస్తుతం ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలలో 119 మంది హాజరుకాగా వానిలో 97 మంది ఉత్తీర్ణత సాధించి 77% సాధించినట్లు ఆయన తెలిపారు. గత ఏడాదిలో 110 మంది పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా వానిలో 70 మంది ఉత్తీర్ణత సాధించి 64% మాత్రమే సాధించగా గత ఏడాది కంటే ఈ ఏడాది 13 శాతం ఉత్తీర్ణత శాతం పెంచగలిగామని, దానికి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది యొక్క సహకారంతోనే అని రామరాజు తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో 240 మంది విద్యార్థిని విద్యార్థులకు నూతన అడ్మిషన్ నిర్వహించామని ఆగస్టు 31వ తేదీ లోపు సుమారుగా 300 మంది విద్యార్థినీ విద్యార్థులకు అడ్మిషన్లు చేకూర్చేందుకు లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తు తం పాఠశాలలో సుమారుగా 813 మంది విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేసి నట్లు ఆయన తెలిపారు. చుట్టుప్రక్కల ఏ పాఠశాలలోనూ జరగని అడ్మిషన్లు తమ పాఠశాలలో మాత్రమే అత్యధికంగా అడ్మిషన్లు ప్రక్రియ జరుగుతోందని ఆయన చేశారు. ఉన్నత విద్యా శాఖ అధికారులు ఆదేశాల మేరకు పాఠశాలలో విద్య అభివృద్ధికి తమ శక్తివంతంగా లేకుండా కృషి చేస్తున్నట్లు రామరాజు తెలిపారు.

# కలెక్టర్ దృష్టికి కోరుకొండ భూముల సమస్య



**కోరుకొండ, జూలై 8 (ఆంధ్రపత్రిక) :** తూర్పుగోదావరి జిల్లా నూతన కలెక్టర్ పి. ప్రశాంతిని రాజా నగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కోరుకొండ మండల ప్రజలు ఎదుర్కొంటున్న కోరుకొండ ఈనాం భూములు సమస్యను, అదే విధంగా సీతానగరం మండ లం పురుషోత్తపట్నం పంపింగ్ స్కీమ్ నిర్మాణంలో భూములు ఇచ్చిన రైతుల నష్టపరిహారం సమస్య విషయమై బొడ్డు వెంకటరమణచౌదరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి దృష్టికి తీసుకువెళ్లారు. ఈకార్యక్రమంలో బొడ్డు వెంకటరమణచౌదరి వెంట టీడీపీ నాయకులు అడపా వీరబాబు, కందుల బాబురాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి లు తనకాల నాగేశ్వరరావు, గంగిశెట్టి చంటిబాబు, కేశవరావు తదితరులు ఉన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే ఘన నివాళి

## జగన్ నాయకత్వంలో పార్టీ పూర్వవైభవానికి కృషి

### జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు




**గోకవరం, జగ్గంపేట జూలై 8 (ఆంధ్రపత్రిక) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు అన్నారు. జగ్గంపేటలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కార్యాల యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించు కొని, రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జగ్గంపేటలో జ్యోతుల చంటిబాబు కార్యాలయంలో సోమవారం ముందుగా కేక్ కట్ చేసి, వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వైస్సార్సీపీకి అనుకూలంగా రాకపోయినప్పటికీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకొని, అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు జగ్గంపేటలో చంటిబాబు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు బందారు రాజా, ఇళ్ళ అప్పారావు కాపు, దొడ్డ విజయ్, జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్ హయాం పేద బడుగు వర్గాలకు స్వర్ణయుగం

## జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు




**గుంటూరు,జూలై 8 (ఆంధ్రపత్రిక) :** గతంలో రైతులు దాహం వేస్తే ఆకాశం వైపు ఆకలేస్తే భూమి వైపు చూసే వారనీ వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ రోజులు పోయాయనీ శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పేర్కొన్నా రు. డాక్టర్ వైయస్సార్ వైఎస్ రాజశేఖ ర్ రెడ్డి 75వ జన్మదినోత్సవ సందర్భం గా గుంటూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి విడదల రజిని, మచిలీపట్నం పోర్ట్ చైర్మన్ మేకతోటి దయాసాగర్, మోదుగుల వేణుగోపాల రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు మరియు పార్టీ నాయకులు పాల్గొని వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్న మంచి భావనతో వ్యవసాయం దండగ కాదు పండగని నిరూపించిన వైయస్సార్ హయాం రైతులకు స్వర్ణయుగమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా పథకాలు రూపొందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, పథకాలతో ప్రతి పేదవాని హృదయంలో చెరగని ముద్ర వేసుకొని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మహా నాయకుడిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలిచారని అటువంటి నాయకుని నాయకుని ఆశయాలు ఆలోచన విధానాలకు అనుగుణంగా తండ్రికి తగ్గ తనయుడిగా జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో ఐదు సంవత్సరాలు అద్భుతంగా పరిపాలన కొనసాగించారని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా అవినీతి లేని పరిపాలనతో ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. రానున్న రోజుల్లో మరోసారి ఆంధ్రప్రదేశ్లో అవినీతి రహిత సమాజంగా స్థాపనే లక్ష్యము గా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాక్షిలో కథనాలపై నిరసన



**వేటపాలెం, జూలై 8 (ఆంధ్రపత్రిక):** చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పై సాక్షి పేపర్లో వచ్చిన తప్పుడు కథనాలకు నిరసనగా వేటపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు సోమవారం గడియార స్తంభం సెంటర్ వద్ద సాక్షి న్యూస్ పేపర్లు తగలబెడుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తమ ఎమ్మెల్యే పై తప్పుడు వార్తలు రాస్తూ ప్రజల్లో ఎమ్మెల్యే పై ఉన్న ప్రజా ఆదరణను, అభిమానాన్ని తగ్గించలేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పార్థసారథి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతురాజు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సుభాని, షేక్ షమీం, దేశాయిపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు పిచ్చయ్య,రామన్నపేట గ్రామ అధ్యక్షుడు పిచ్చుక శంకర్, దొగుపర్తి బాలకృష్ణ, శివారెడ్డి, పొగడదండ వెంకటేశ్వర్లు, పొగడదండ సుబ్బారావు,నరసింహ,సుబ్బారావు మరియు బూత్ కన్వీనర్లు,తెలుగుదేశం కార్యకర్తలు, జనసైనికులు అభిమానులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాఠశాలలో సరస్వతి విగ్రహ స్థాపనకు ఆర్థిక సహాయం



**వేటపాలెం, జూలై 8 (ఆంధ్రపత్రిక):** మండలంలోని అక్కయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహ నిర్మాణం కొరకు చీరాలకు చెందిన ఎన్నారై సూదన రామమోహన్ రావు వారి నాయనమ్మ శ్రీమతి సూదన లక్ష్మమ్మ జ్ఞాపకార్థం సోమవారం రూ 50000/- ప్రధానోపాధ్యాయునికి ఫోన్ పే ద్వారా చెల్లించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భవనం బద్రిరెడ్డి మాట్లాడుతూ రామమోహన్ రావుకు గ్రామంతో గాని, పాఠశాలకు గాని ఏవిధమైన సంబంధలేక పోయిన కేవలం గతంలో పాఠశాలకు వారి మిత్రులు, నా ఫేస్ బుక్ ఫ్రెండ్ అయన గోరంట్ల వాసు బాబు పాఠశాలకు డొనేట్ చేసిన బోధనోపకరణాల ప్రారంభానికి వచ్చి వారంతట వారుగా నేనేమైనా యివ్వవచ్చునా అని అడిగి ఇచ్చిన మహోన్నత వ్యక్తిత్వం ఉన్న, మనస్సున్న వ్యక్తి రామమోహన్ రావు అని కొనియాడారు. యిలాంటి దాతలు వల్ల ప్రభుత్వ పాఠశాలలకు కొన్ని కనీస అవసరాలు తీరతా యన్నారు. కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు, జయరావు, అనూరాధ, అంజమ్మ, బాలసుబ్రమణ్యం, ఖమరున్నిసా బేగం కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలు అభీష్టం మేరకు

# బిజెపి పనిచేస్తుంది



రాజమహేంద్రవరం,జూలై 8 (ఆంధ్రపత్రిక):రాష్ట్ర ప్రజలు ఆకాంక్ష, అభీష్టం మేరకు బిజెపి పనిచేస్తుందని, అప్పులాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని మార్చింది వైయస్ఆర్ సిపినే అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఎద్దేవా చేశారు. రాజమండ్రిలోనీ మంజీర కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమా వేశంలో తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలు వివరించారు. సమావేశంలో రెండు తీర్మానాలు చేసుకున్నామని, వీటిలో ఎన్నికలు, ఓటింగ్ సరళి పై సమీక్ష, మరియు చర్చించామన్నారు. మూడవ సారి ప్రధాని మోదీ అయినందుకు అభినందించి తీర్మానం చేసామన్నారు. రాష్ట్రంలో అద్భుత విజయం ఇచ్చిన ప్రజలకు అభినందనలు తెలిపే తీర్మానం చేసామన్నారు. 25 కోట్ల పేదలు పేదరికం నుండి బయటకు వచ్చారు, కాంగ్రెస్ మూడుసార్లు ఓడినా అదేదో ఘనకర్యంలా చెప్పుకుంటున్నారు. అప్పులాంధ్రప్రదేశ్‌గా వైయస్ఆర్ సిపి రాష్ట్రాన్ని మార్చేసారు.కేంద్రం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను సైతం తమవిగా వైయస్ఆర్ సీపీ ప్రచారం చేసుకుంది. రాష్ట్ర ప్రజలు ఆకాంక్ష, అభీష్టం మేరకు బిజెపి పనిచేస్తుందన్నారు. బిజెపి గతంలోనూ పోలవరం గురించి పోరాడింది, ఎన్డీయే పోలవరంపై కట్టుబడి ఉంది. రెండేళ్ల కాల పరిమితిలో పూర్తి చేస్తామని ప్రధాని గతంలో తెలిపితే వైయస్ఆర్ సీపీ పూర్తిగా విస్మరించింది. కాలపరిమితితో పోలవరాన్ని కేంద్రం నిర్మిస్తుంది. అమరావతి రాజధాని అని పూర్తిగా కట్టుబడి ఉన్నాము. కాకినాడ రాజమండ్రి జిల్లా ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు గురించి ముఖ్యమంత్రి చంద్ర బాబుతో చర్చస్తాము. వైయస్ఆర్ సీపీ

**అప్పులాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని మార్చింది వైయస్ఆర్‌సిపినే**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్**

కేంద్రం నిధులు అన్ని దారి మల్లించాయి. రాజకీయ నాయకులే కాకుండా అధికారులు సైతం పాల్గొన్నారు ఈ అంశం పై తీవ్రమైన చర్యలు ఉంటాయి. రైతులకు పీఎం కిషన్ సహాయం...ఎరువుల సహాయం. పూర్తికాని పెండింగ్ ప్రాజెక్టుల గురించి చర్చ జరిగిందన్నారు. 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ లబ్ది 30 కోట్ల సురక్ష భీమ యోజన..45 కోట్ల మందికి ముద్ర యోజన లభించిందన్నారు. 2019 కి 26.56 శాతం ఓట్లు ఉంటే 2024 నాటికి 36.56 శాతం వచ్చాయన్నారు. కూటమి ఏర్పాటుకు ప్రధాన పాత్ర పోషించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి కార్యకర్తల మధ్య సమన్వయాన్ని సక్రమంగా ఉండేల చూసిన చంద్రబాబుకు ధన్యవాదాలన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేయబడ్డాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదు ఒక్క విద్యుత్ శాఖలోనే లక్ష 30వేల అప్పులు తీసుకున్నారు. ప్రతి శాఖలోనూ పెద్దమొత్తంలో అప్పులు చూపించారు. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం తీర్చాలంటే.. కొన్ని దశాబ్దాల సమయం పట్టేలా ఉంది. అనారోగ్య శాఖగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నీ మార్చేశారు. ఆరోగ్యశ్రీలో గత ప్రభుత్వం రెండు వేల కోట్ల బకాయిలు పెట్టింది. వీటిపై సమీక్ష చేస్తున్నాం రేపు సీఎంతో భేటీ ఉంది. రాజకీయ ప్రమేయంతో పాటు కొంత మంది అధికారుల కూడా శాఖల్లో అవకతవకలు చేశారు.

## మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి



దుంబ్రిగుడ, జూలై 8 (ఆంధ్రపత్రిక):మండలంలోని కొల్లాపూటు పంచాయితీ బిట్రగండ గ్రామంలో సోమవారం నేచర్ స్వచంద సేవ సంస్థ ఆధ్వర్యంలో డీకే ఆస్ట్రియా ఆర్థిక సహాయంతో గిరి వికాసం ప్రాజెక్ట్ లో భాగంగా గ్రామంలో ఉన్న యువతి యువతకు చెడు విచ్చనాలపై ప్రతి ఒక్కరు దూరంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంసి.శాంతి మాట్లాడుతూ నేటి బాలలే... రేపటి నిర్దేక్షకులు అని తెలుపుతూ గంజాయి, కో క్రైన్ సిగరెట్ లాంటి చెడు అలవాట్లకు బానిస కావద్దని, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని యువతి యువతకు సూచించారు. అనంతరం కస్తూరి కావ్య మాట్లాడుతూ చిన్నతనంలోనే బాల్య వివాహాలు చేసుకోవడం వలన అనేక రకమైన వ్యాధులకు బారిన పడి తల్లి బిడ్డకు ప్రశవానికి సమయంలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం లేకపోలేదు అని అన్నారు. అటువంటి ఆలోచనపై దూరంగా ఉండాలని సూచించారు. యువతి యువకులు మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దీనికి కొన్ని జీవన నైపుణ్యాలు( లైఫ్ స్కిల్స్) పై మీరు అనుసరించడం ద్వారా మీ బంగారు భవిష్యత్తును ఉజ్వల భవిష్యత్తుగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజర్ సింహాచలం, యూత్ గ్రూప్ సభ్యులు ఎం.శంకర్, జె.అప్పన్న, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం..



కూనవరం,జూలై 8 (ఆంధ్రపత్రిక):డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి అనిల్ కుమార్ మరియు కూనవరం సర్పంచ్ మల్లం పల్లి హేమంత్ గాంధీ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యతిరేక ర్యాలీ జరిగింది. వర్షాకాలంలో దోమలు పెరగడం వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మొదలైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలి, నీటి నిల్వలు లేకుండా చూడాలి, నీటి డ్రమ్ములు, గాబులు పై మూతలు పెట్టాలి, ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా చూడాలి, జ్వరం లక్షణాలు ఉంటే వెంటనేడాక్టర్ గారిని సంప్రదించాలి, పరిసరాల పరిశుభ్రత పాటించాలి అని డా.సునీల్ కుమార్ తెలియ చేసారు ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది మరియు హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్‌గా కూనవరం పంచాయతీ

- అపరిశుభ్రంగా ఉన్న నీళ్ళ ట్యాంక్‌ను దగ్గరుండి శుభ్రం చేపించిన సర్పంచ్
- కూనవరం, టేకులబోరులో ఉన్న చెట్ల పొదలను తొలగింపు
- రేపటి నుండి పంచాయతీలో ప్రతీ వార్డులో శానిటేషన్ పనులు
- పంచాయతీలో సమస్యలు లేకుండా చేస్తాను అంటున్న సర్పంచ్ హేమంత్ గాంధీ



కూనవరం,జూలై 8 (ఆంధ్రపత్రిక):వర్షాలు మొదలయ్యాయి, సీజనల్ వ్యాదులు, అంటూ వ్యాధులూ మొదలవుతున్న నేపథ్యంలో కూనవరం మేజర్ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ హుటాహుటిన పంచాయతీలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి పంచాయతీని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని నిశ్చయించుకున్నారు. ప్రస్తుత తరుణంలో వరదలు మొదలవడంతో కొత్త నీరు చేరడం, బురద నీరు రావడంతో కూనవరం పంచాయతీకి అందించే మంచినీటి ట్యాంకులను దగ్గరుండి శుభ్రపరిచారు. పంచాయతీ వాసులకు ఎన్నో ఏళ్లుగా మంచినీటి ఎద్దడి ఉండగా సర్పంచ్ హేమంత్ తన బాధ్యతగా కూనవరం సెక్రటరీ సురేష్ మరియు సిబ్బంది సహకారంతో మంచినీటిని శుద్ధి చేసి పంచేయాతీకి ఫిల్టర్ చేసిన నీటిని అందిస్తున్నారు. అదే విధంగా వర్షాలు మొదలవడం దోమలు బెడద ఎక్కువ అవుతుండటంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లను, పొదలను తొలగిస్తున్నారు. అదేవిధంగా నేటి నుండి పంచాయతీలో శానిటేషన్ పనులను కూడా త్వరతగిన చేపడతాం అని, పంచాయతీలో ఎక్కడ ఏ సమస్య ఉన్న నాకు నేరుగా తెలుపగలరనీ పంచాయితీ వాసులకు సర్పంచ్ హేమంత్ తెలిపారు.

## మహానేతను మరువలేము



కూనవరం,జూలై 8 (ఆంధ్రపత్రిక):దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమాన్ని కూనవరం మండల కేంద్రంలో వైసీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ మండల ఇంచార్జ్ ఆవుల మరియ దాసు ఎంపీపీ పి.రంగమ్మ జడ్పిటిసి గుజ్జ విజయ. సర్పంచ్ కారం పార్వతి. సర్పంచ్ కట్టి లక్ష్మి సర్పంచ్ సున్నం అభిరామ్ గుజ్జబాబు పునుగు పాటి భరతమూర్తి కొమ్మని మోహన్ రావు నోముల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు

కొయ్యలగూడెం,జూలై 8 (ఆంధ్రపత్రిక): కొయ్యలగూడెం మండలం గంగవరం గ్రామం నందు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి కన్వీనర్ కంచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడిన ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఒక వైఎస్ రాజశేఖర్ రెడ్డేననీ ఏ ఒక్క వ్యక్తి కూడా అనారోగ్యాలతో ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో 108,104 ఇలా వైద్య విధానంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ ఆరోగ్య శ్రీ పేరుతో ఎన్నో వేల రోగాలకు ఉచిత వైద్యం అందించి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిని సంపాదించుకుని వైద్య విధానంలో ఎన్నో మార్పులు తీసుకురావడంలో రాజశేఖర్ రెడ్డికి సాటి ఎవరూ లేరని ఆయన అన్నారు.వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బల్లె నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతే రాజుల బ్రతకాలనే సంకల్పంతో రైతులకు ఉచిత విద్యుత్తు,పంట పొలాలు పండించుకునేందుకు పంట కాలువల నుంచి రైతులకు నిత్యం నీటిని అందించే సదుపాయాన్ని కూడా రైతులకు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన అన్నారు.ఈ జయంతి సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతయ్య, పెరవలి సుబ్బారావు,వామిశెట్టి శివాజీ, కొడారి ప్రభాకర్, చింతా రామారావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, అభిషేక్, కోదరి శ్రీను, చిట్టిబాబు, అహరోను, రాజు కుమార్ మరియు నాయకులు అభిమానులు పాల్గొన్నారు





## సోంపురంలో పూర్తి చేసిన పారిశుద్ధ్యం పనులు

వేపాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక):మండలంలోని సోంపురం గ్రామంలో గత రెండు రోజులు నుంచి చేపట్టిన పారిశుద్ధ్యం పనులు సోమవారం నాటితో పూర్తి చేశారు. గ్రామంలోని పేరుకుపోయిన పూడికను తొలగించి బ్లీచింగ్ పౌడర్‌ను పిచికారీ చేశారు. ఈ పారిశుద్ధ్యం పనులను గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ,పంచాయితీ కార్యదర్శి నాగమణి తదితరులు పర్యవేక్షించారు.

## ప్రజా సమస్యలపై సకాలంలో స్పందించాలి

**- డిఆర్వో తిప్పే నాయక్**



కాకినాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక):ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి.తిప్పే నాయక్ అధికారులను ఆదర్శించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, సీపీవో పీ.త్రినాథ్, జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈవో ఏ.శ్రీరామ చంద్రమూర్తి, డీపీవో కె.భారతి సౌజన్య, డిజాస్టర్ మేనేజ్మెంట్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్, ఎం.లావణ్య తదితరులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు రెవిన్యూ, భూ తగాదాలు, పింఛన్ల వంటి అంశాలపై సుమారుగా 405 అర్జీలు అందజేశారు. ఈ అర్జీలను పరిష్కరించాల్సిందిగా వివిధ శాఖ అధికారులను డీఆర్వో తిప్పే నాయక్ ఆదేశించారు. ఈ సందర్భంగా తిప్పే నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారాని అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజా వినతులు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు చేసి, తీసుకున్న చర్యలను అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సకాలంలో పరిష్కరించాలని డిఆర్వో అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పరిశీలించి గడువులోగా పరిష్కరించాలి

**- తహసీల్దార్ జె.ఈశ్వరమ్మ**



కె.కోటపాడు, జూలై 8 (ఆంధ్రపత్రిక):ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని తహసీల్దార్ జె.ఈశ్వరమ్మ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ ఆఫీస్‌లో తహసీల్దార్ అధ్యక్షతన జరిగిన పి.జి.అర్.ఎస్.(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో మండలంలో పలు గ్రామాల నుంచి వచ్చిన అర్జీ దార్లు తమ సమస్యలను విన్నవించు కున్నారు. గుల్లేపల్లి, దాలివలస గ్రామస్తులు తహసీల్దార్ ఈశ్వర మ్మకు వినతులు అందచేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన ప్రతి వినతిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు హాజ రు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప-తహసీల్దార్ డి.రమేష బాబు, రీసర్వే డి.టి.సూరి, మండల రెవె న్యూ ఇన్స్పెక్టర్ డి.జానకి, సర్వేయర్ కె.రామచంద్రమూర్తి, వి.అర్.ఒ.లు కృష్ణకుమార్, శివకృష్ణ, కామ రాజు, అనంత్, శంకరరావు, ముత్యాలనాయుడు, ఈశ్వర రావు, అప్పలరాజు, రత్నకుమారి, ఈశ్వరమ్మ, చెల్లమాంబ, మధు, జగదీష్, లక్ష్మి, ముత్యాలు, నాయుడు, గోవింద, సూర్యనారాయణ, వెంకటేష్, నాగేశ్వరావు, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ జయంతి వేడుకలు



ద్వారకాతిరుమల 8 జూలై (ఆంధ్రపత్రిక): ద్వారకాతిరుమలలో ఘనంగా జరిగిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు. ద్వార కాతిరుమల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్నబాబు పార్టీ నేతలతో కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్ర మంలో ద్వారకా తిరుమల గ్రామం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఏసుబాబు, రుద్ర శివ,పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి జ్యోతి, ఉమామహేశ్వర రావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చౌడువాడలో డాక్టరు వైఎస్అర్ 75వ జయంతి

కె.కోటపాడు, జూలై 8 (ఆంధ్రపత్రిక):రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టరు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో ఆ దివంగత నేత విగ్రహానికి మండల పరిషత్ అధ్యక్షుడు, మండల వై.ఎస్.అర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి జగన్ మోహన్ తదితరులు పూలమాల వేశారు. అలాగే మండలంలో మేజర్ పంచాయతీ గ్రామం చౌడువాడలో గల దివంగత నేత డాక్టరు వై.ఎస్.రాజశేఖర రెడ్డి విగ్రహానికి సీనియర్ నాయకులు దాట్ల శివాజీరాజు ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యుడు ఏటుకూరి రాజేష్, చౌడువాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ చైర్పర్సన్ ఆకుల సాయి ప్రసాద్, వై.ఎస్.అర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో వంటాకు నాయుడు, రాపేటి మల్లునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయే మహానేత వైఎస్సార్

**- గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**




ఎటపాక, జూలై 8 (ఆంధ్రపత్రిక):ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలను, ఘనంగా నిర్వహించడం జరిగిందని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి తెలిపారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, జోహార్ వైయస్ఆర్ అనే నినాదాలతో, ఘనంగా నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచడం జరిగింది. అనంతరం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, తెలుగు ప్రజల మనసులో స్థిర స్థాయిగా నిలిచిపోయే మహానేత, ఆయన అభిమానులంతా, ముద్దుగా వైయస్సార్ అని పిలుచుకునేవారు. 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి ప్రజా రంజక పాలన అందించారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108 అంబులెన్స్, మరియు జల యజ్ఞం, అంతేకాకుండా అనేక సంక్షేమ పథకాల తో మంచి పరిపాలన అందించి తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ, ఉప సర్పంచ్ సార్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దామెర్ల రేవతి, అన్నెం జై చంద్రారెడ్డి, భోగాల వీరారెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, బారెడ్డి నరేందర్ రెడ్డి, బారెడ్డి లక్ష్మారెడ్డి, అన్నెం ఏడుకొండలు రెడ్డి, సా రెడ్డి ఏడుకొండలు రెడ్డి, చందా చంద్రశేఖర్ రెడ్డి, ప్రగల రమేష్, సాంబిరెడ్డి, కమ్మిల రామ్మోహన్ రావు, గరాటు చంటి, దామెర్ల దుర్గయ్య, దామెర్ల రామకృష్ణ, సిలివేరి వీరభద్రయ్య, సిలివేరి వెంకటేష్, గుమ్మడి రాజారావు, బాస్ రెడ్డి సుబ్బమ్మ, అన్నెం నాగమణి, మంగమ్మ, లక్ష్మి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వైఎస్ఆర్సిపి సానుభూతిపరులు, మరియు పురుషోత్తపట్నం గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నన్నయ యూనివర్సిటీపై విచారణ జరిపించాల్సిందే

**అది సిఐడి అయినా.. సీబీఐ అయినా సరే..**

**2014 నుంచి అన్ని అంశాలపై విచారణ చేయించాలి**

**విచారణ జరిపించకపోతే ప్రచార ఆర్భాటమే కాగలదు**

**పాత్రికేయుల సమావేశంలో జక్కంపూడి రాజా**



కోరుకొండ, జూలై 8 (ఆంధ్రపత్రిక):నన్నయ యూనివర్సిటీలో కాంట్రాక్టులు, పనులపై సి ఐడి విచారణ జరిపిస్తామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రకటించడాన్ని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్వాగతించారు. అయితే 2014నుంచి 2024 వరకు యూనివర్సిటీలో జరిగిన ప్రతి అంశంపైనా దమ్ముంటే విచారణ జరిపించాలని, అది సిఐడి అయినా.. సీబీఐ అయినా సరేనని ఆయన సవాల్ విసిరారు. ఒకవేళ విచారణ జరిపించకపోతే ఉత్తుత్తి ప్రకటనగా, ప్రచార ఆర్భాటం కోసం చేసిన హంగామాగా అవుతుందని ఆయన అన్నారు. నన్నయ యూనివర్సిటీలో గడిచిన ఐదేళ్లలో బంధువులకు కాంట్రాక్టులు ఇచ్చుకున్నారని, ఎన్నో అక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆరోపిస్తూ, సిఐడి విచారణ కోరతామని ప్రకటించడంపై జక్కంపూడి రాజా స్పందించారు. సోమవారం కోరుకొండ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దివంగత మహానేత, మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి, మాజీ మంత్రి జక్కంపూడి రామమోహనరావు ఆలోచన మేరకు ఇక్కడ నన్నయ యూనివర్సిటీ ఏర్పడిందని గుర్తుచేశారు. యూనివర్సిటీకి పలు సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నాలు జరిగాయని, అయితే 2014నుంచి 2019వరకు పెద్దగా ఇక్కడ అభివృద్ధి గురించి పట్టించుకోకపోతే, గడిచిన ఐదేళ్లలో యూనివర్సిటీకి నిధులు మంజూరుకు ఆయా డిపార్ట్మెంట్ల చుట్టూ తిరిగామని జక్కంపూడి రాజా చెప్పారు. ఇందుకు సంబంధించిన ఫైలు కూడా తన వద్ద ఉందన్నారు. ఒకవేళ నిధుల మంజూరులో జాప్యం జరిగే పక్షంలో యూనివర్సిటీలోని అంతర్గత నిధులను ఉపాయోగించుకోడానికి అనుమతి అయినా ఇవ్వాలని కోరామన్నారు. అలాగే యూనివర్సిటీలో పలు భవనాలు కూడా నిర్మాణం అయ్యాయని ఆయన చెప్పారు. ఎన్నికల కారణంగా ఆరు మాసాల నుంచి సరైన దృష్టి పెట్ట లేకపోయామని, అయితే ఇక్కడ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న ఎమ్మెల్యే బత్తుల తక్షణం 2014 నుంచి 2024 వరకు జరిగిన అంశాలపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేసారు. ఎన్నికల సమయంలో 20వేల దొంగ ఓట్లు ఉన్నాయంటూ చేసిన ఆరోపణ ఏమైందని జక్కంపూడి రాజా ప్రశ్నించారు. కనీసం రెండువేల దొంగఓట్లు ఉన్నట్టు కూడా అధికారులు గానీ, ఎన్నికల సంఘం గానీ ధ్రువీకరించినట్లుగా ఎక్కడా లేదని అన్నారు. ఎలాంటి ఇలాంటి అబద్ధపు ఆరోపణలతో బురద జల్లే ప్రయత్నం, దుష్ప్రచారాలు చేయడం తప్ప బత్తులకు మరొకటి లేదని ఆయన విమర్శించారు. ఏడాది పాటు సమయం ఇవ్వాలని ఓర్పు, సహనంతో ఉన్నామని ఆయన అన్నారు. అయితే ఊరికే బురద జల్లి పబ్బం గడుపుకోవాలని చూస్తే, తగిన సమాధానం చెబుతామని జక్కంపూడి రాజా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నక్క రాంబాబు, వుల్లి బుజ్జిబాబు, జడ్పిటిసిలు కర్రి నాగేశ్వరరావు, వాసంశెట్టి పెద్ద వెంకన్న, సీతానగరం ఎంపీపీ గుర్రాల జోత్స్న, మండారపు వీర్రాజు, గణేశుల పోశయ్య, బొరుసు బద్రి, కొండపల్లి దుర్గారావు, కంటే వినయ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పథకాల అమలు

# భాద్యత అధికారులపై ఉంది

**జల జీవన్ మిషన్ పథకం ద్వారా చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించండి ....**

**మండల స్థాయి తొలి సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్...**



**రాజమహేంద్రవరం, జులై 8(ఆంధ్రపత్రిక):**ప్రభుత్వం ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో క్షేత్రస్థాయిలో అర్హులైన అందరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి తొలి సమీక్ష సమావేశానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై క్షుణ్ణంగా సమీక్షించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమ పాళ్లలో అందిస్తూ పరిపాలన కొనసాగించేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతల ప్రకారం అధికారులు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తామని, అంతర్గత రహదారుల అభివృద్ధిని త్వరలో చేపట్టే విధంగా కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. జల్ జీవన్ మిషన్ పనులలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో గల్లంతయిన డబ్బులు లబ్ధిదారులందరికీ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందించవలసిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి మంచి పేరును తెచ్చే బాధ్యత మనపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం పార్టీలకు అతీతంగా సేవలందించాలన్నారు. ఒక రకమైన భావజాలానికి అలవాటు పడిన అధికారులు, ఉద్యోగులు అది విడనాడి ప్రస్తుత ప్రభుత్వం అందించే విధి విధానాలు ద్వారా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అమలు అందించాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని, సీజనల్ వ్యాధు లు ప్రబలకుండా, ముందస్తు ఏర్పాటు చర్యలు చేసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. డిజాస్టర్ ప్రిపేర్ మెంట్ కోసం సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించుకోవాలని, అటువంటి సమయాల్లో పశుసంపదను కోల్పోకుండా చూసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మండలంలో అమలు వ్యవసాయం, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, సంక్షేమ పథకాలు, వివిధ రకాల. పింఛన్లు అమలుపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో తహసిల్దార్, కె.నవీన్ కుమార్, ఎంపీడీవో కే.నరేంద్రరెడ్డి, ఈఓఆర్డి జెడివి ప్రసాద్, ఎంపీపీ పాలాటి ఎల్లారీశ్వరి, వైస్ ఎంపీపీ నరహరి సరోజ, సర్పంచులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కే.శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌ను పరిశీలించిన ఎంపి సీఎం రమేష్



**అనకాపల్లి,జూలై 8 (ఆంధ్రపత్రిక):**సార్వత్రిక ఎన్నికల్లో సీఎం చంద్రబాబు ప్రజలకు ఉచిత ఇసుక సరఫరా చేస్తానన్న హామీ మంగళవారం నుండి అమలవుతున్న సందర్భంగా నక్కపల్లి ప్రాంతంలో ఉన్న ఇసుక రీచ్ ను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ఎంపి సీఎం రమేష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జగన్మోహనరెడ్డి ప్రభుత్వ ఇసుకతో వ్యాపారం చేసిందని విమర్శించారు. సామాన్యమానవునికి ఇసుకను అందని ద్రాక్షలా చేసి,గత నాయకులు కోట్లాది రూపాయలు సంపాదించారని ఆరోపించారు. కానీ..కూటమి ప్రభత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మంగళవారం నుండి ప్రజలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టడం శుభపరిణామమని అన్నారు.తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని...దానికి ఉచిత ఇసుక సరఫరాయే ఉదాహరణ అని రమేష్ పేర్కొన్నారు. జిల్లాలో నూతన ఇసుక విధానం అమల్లోకి రానుందని సీఎం రమేష్ చెప్పారు.స్టాక్ పాయింట్ల వద్ద నిల్వ ఉంచిన ఇసుకను అంచనా వేసి రెవెన్యూ సిబ్బందికి అప్పగించాలని సాంకేతిక సిబ్బందిని ఆదేశించారు.ఆధార్ కార్డు అనుసంధానంగా రోజుకి ఒకరికి 20 మెట్రిక్ టన్నుల ఇసుకను ఇస్తారన్నారు.ఎవరు మ్నొదటిగా వస్తే వారికి ముందుగా కేటాయించే పద్ధతిలో ఇసుక సరఫరా చేస్తారన్నారు.కనుక ఈ మంచి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్,సురేంద్ర మోహన్, పరుచూరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలో వినియోగంలోకి జిల్లాలోని ఇసుక రీచ్‌లు

**అవసరమైన అనుమతుల కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు**

**ప్రత్యామ్నాయంగా సరిహద్దు జిల్లాల నుండి ఉచిత ఇసుక పొందే అవకాశం**

**పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, ఇసుక కమిటీ చైర్మన్ చదలవాడ నాగరాణి**



**నర్సాపురం. జులై 8(ఆంధ్రపత్రిక):** సాధ్యమైనంత త్వరగా జిల్లాలోని ఇసుక రీచ్‌లను వినియోగంలోకి తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నామని, అప్పటి వరకు జిల్లా వాసులు సమీపంలోని కోనసీమ. తూర్పు గోదావరి జిల్లాలలోని ఇసుక నిల్వ కేంద్రాల నుండి ఉచిత ఇసుక పొందవచ్చని పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా ఇసుక కమిటీ చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో మూడు ఇసుక కేంద్రాలు భీమవరం, నర్సాపురం పట్టణాలకు 50- 60 కి.మీ.ల దూరంలో ఉన్నాయని, జిల్లాలోని 5 మండలాలకు అతి సమీపంలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. నిడదవోలు మండలం పందలపర్రు కేంద్రంలో 52,082, పెరవలి మండలం పెండ్యాల కేంద్రంలో 1,46,249, ఉసులుమర్రు లో 33,065 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. కోనసీమ జిల్లాలో మూడు ఇసుక నిల్వ కేంద్రాలు 15-30 కి.మీ.ల దూరంలో, జిల్లాలోని 5 మండలాలకు అతి సమీపంలో ఉన్నాయన్నారు. రావులపాలెం మండలంలోని రావులపాడు-1 కేంద్రంలో 34,171, రావులపాడు-2లో 82,950, కొత్తపేట కేంద్రంలో 25,897 మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలోని ఆచంట, పెనుగొండ మండలాలలోని ఆరు ఓపెన్ ఇసుక రీచ్‌లు పనిచేయడంలేదని కలెక్టర్ సి.నాగరాణి వివరించారు. విభిన్న అనుమతులు పొందవలసి ఉందన్నారు. యల మంచిలి, నర్సాపురం ప్రాంతాలలో ఐదు డీ-సిల్టేషన్ పాయింట్లు ఉండగా, జలవనరుల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి నుండి అనుమతులు తీసుకోవలసి ఉందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ఆరు ఇసుక కేంద్రాలలో ఎటువంటి నిల్వలు లేవని చదలవాడ నాగరాణి వివరించారు. రేవుల వద్ద వాహనంలోకి ఇసుక లోడింగ్ ఖర్చు, ప్రయాణ ఖర్చులు, ప్రభుత్వం వారికి చెల్లించవలసిన సీనరేజ్, జీఎస్టీ తదితర ఖర్చులు మాత్రమే ఉంటాయన్నారు. మైన్స్ అండ్ జియాలజీ వెబ్ సైట్‌లో పూర్తి వివరాలు ఉన్నాయని, వినియోగదారులు తమ ఆధార్, ఇతర ధ్రువీకరణ పత్రాలను చూపి ఇసుక పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

వినియోగదారుడి నుంచి డిజిటల్ పేమెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని నాగరాణి స్పష్టం చేసారు. ఒక వ్యక్తికి ఒక రోజులో కేవలం 20 టన్నులు మాత్రమే తీసుకు వెళ్ళడానికి అనుమతి ఉంటుందన్నారు. స్టాక్ పాయింట్ల నుండి ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుకను పొందడానికి అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద వాహనాలలోకి లోడింగ్ చార్జీలు, ప్రభుత్వానికి చెల్లించవలసిన సీనరేజ్, తదితర ఖర్చులు చెల్లిస్తే సరిపోతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజల విస్తృత ప్రయోజనం దృష్ట్యా ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## వివాదంతో మూతబడిన ఆర్వో వాటర్ ప్లాంట్




**కొయ్యలగూడెం,జూలై 8 (ఆంధ్రపత్రిక):** కొయ్యలగూడెం మండలం కన్నాపురం పంచాయతీ కార్యాలయం వద్ద మోతబడిన ఆర్వో వాటర్ ప్లాంట్. కన్నాపురం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ సోమవారం వివాద కారణంగా మూతపడింది.ఆర్వో ప్లాంట్‌ను నిర్మించిన దాతలకు పంచాయతీకి సంబంధించిన ప్రజా ప్రతినిధి బంధువుకి మధ్య ఏర్పడిన ఘర్షణ ఆర్వో ప్లాంటు తాళం వేయడం జరిగింది. వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ కొడాలి సత్యనారాయణ,కే సూర్య కుమారి తెలిపిన వివరాల ప్రకారం అవంతి ఫీడ్స్ సౌజన్యంతో సుమా రు ముప్పై లక్షల రూపాయల ద్వారా ఆర్వో వాటర్ ప్లాంట్ తో సహా ఒక షాపు మరో ఆరు చోట్ల తాగునీటి వాటర్ ట్యాంకులు గత సంవత్సరం మార్చి నెలలో నిర్మించినట్లు తెలిపారు.అయితే పంచాయతీకి సంబంధంలేని ఒక వ్యక్తి వీటిని ఆక్రమించి సుమారు సంవత్సరంన్నర నుండి షాపును అద్దెకు ఇవ్వడంతో పాటు ఆర్వో వాటర్ ప్లాంట్ పై వస్తున్న సొమ్మును, స్వాహా చేస్తున్నాడని ఆరోపించారు.పంచాయతీ ప్రజా ప్రతినిధి బంధువైన ఈ వ్యక్తి ఇప్పటి వరకు సుమారు రెండు లక్షల రూపాయలు స్వాహా చేయడంతో పాటు ప్లాంటు నిర్వహించే వ్యక్తికి పంచాయతీ ద్వారా సొమ్ములు జీతభత్యాలుగా అందజేస్తున్నారని తెలిపారు.దీని పై పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారికంగా ఆర్వో ప్లాంట్‌ను తమకు అప్పగించలేదని ఈ విషయంలో దాతలు ప్రజా ప్రతినిధులే తేల్చుకోవాలని సూచించారు అన్నారు. కాగా దాతలు నిర్మించిన ఆర్వో ప్లాంట్ ను,షాపును, తాగునీటి వాటర్ ట్యాంకులను పంచాయతీ హ్యాండోవర్ చేసుకోవాల్సిందిగా బోర్డులో తీర్మానం చేసినట్లు ఉపసర్పంచ్ ఎండి ముంతాజ్ బేగం పేర్కొన్నారు.వివాద నేపథ్యంలో ఉన్నతాధికారులు కలగజేసుకుని సమస్యను పరిష్కరించి రక్షిత త్రాగునీటి జలాల సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

### అక్షర ఉద్యమానికి పునాది వేస్తున్న

# ఉన్నత పాఠశాల

**- గుణాత్మక విద్యకు చేయూతనందిస్తున్న హెచ్.ఎం,టీచర్లు.**

**- స్టూడెంట్స్ కిట్స్ పంపిణీలో రూ.14వేలు విలువైన అట్లాసు బుక్స్ హెచ్.ఎం వితరణ - డైరీల కొనుగోలుకు రూ.4వేలు అందించిన మాజీ ఎంపీటీసీ**

**వేపాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక):**మండలంలోని నీలకంఠరాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు మూడేళ్ళుగా రాను,రాను విద్యార్థు ల సంఖ్య గణనీయంగా తగ్గుతూ వస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. విద్యార్థుల సంఖ్య ఇంకా తగ్గిపోతే ఉన్నత పాఠశాల మనుగడ ప్రమాదంలో పడినట్లే.ఈ తరుణంలో గత ఏడాది ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విచ్చేసిన సీ.హెచ్ వెంకటరావుతో పాటు పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లంతా మూకుమ్మడి నిర్ణయం మేరకు అక్షర ఉద్యమానికి శ్రీకారం చుట్టి 6వ తరగతి నుండి టెన్త్ క్లాస్ వరకూ గుణాత్మక విద్యను అందిస్తూ గట్టి పునాది వేశారు.విద్యార్థులలోను వారి తల్లిదండ్రులలోను గట్టి నమ్మకం కలిగించారు.సర్కారు బడుల్లోను విద్యా ప్రగతి సాధించవచ్చన్న నమ్మకాన్ని పెంచడంతో పాఠశాల ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరగడంతో ఈ ఏడాది సుమారు 40మంది విద్యార్థులు కొత్తగా చేరడంతో ఉపాధ్యాయుల కృషి ఫలించినట్లయింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరావు సారథ్యంలో వేసవి సెలవుల్లో ఇళ్ళ దగ్గర ఖాళీగా గడపకుండా విద్యార్థులను బడిలో చేర్పించడం కోసం పరిసర గ్రామాలలో టీచర్లంతా ఇళ్ళ బాట పట్టారు.ఆ కారణంగా మంచి ఫలితాలు రావడంతో విద్యార్థులను మరింతగా ప్రోత్సహించేందుకు హెచ్.ఎం వెంకటరావు ఉదారంగా మరో ముందడుగు వేశారు. సోమవారం నాడు పాటశాలలో జరిగిన స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ సంధర్భంగా 14వేల రూపాయల విలువైన అట్లాసు బుక్స్ ను విద్యార్థులకు పంపిణీ చేసి వేదికను అలంకరించిన మాజీ ఎంపీటీసీ వేచలపు జగ్గిబాబులో స్ఫూర్తిని నింపారు. వెంటనే ఆయన కూడా స్పందించి విద్యార్థులందరికీ డైరీలు కొనుగోలుకు రూ 4వేలను తన వంతు సాయంగా హెచ్.ఎంకు నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొటివాడ దేవి,టిడిపి నాయకులు పోతల వెంకటరమణ, వేచలపు రామకృష్ణ,కొల్లి కన్నంనాయుడు,సీఆర్పీ వి.సునంద తదితరులు పాల్గొనగా మాజీ ఎంపీటీసీ జగ్గిబాబుకు హెచ్ ఎం కృతజ్ఞతలు తెలియజేశారు.

### మొగల్తూరు హైస్కూల్ మైదాన అభివృద్ధికి

## పూర్వ విద్యార్థులు రూ.45 వేలు విరాళం



**మొగల్తూరు,జూలై 8 (ఆంధ్రపత్రిక):**మొగల్తూరు ఉన్నత పాఠశాల మైదానం అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రూ.45 వేలు విరాళం అందజేయడం అభినందనీయమని మొగల్తూరు పెనుమచ్చ రంగరాజు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్ధమాన రవిశంకర్ సర్కార్ అన్నారు. సోమవారం పాఠశాలలో 1988-89 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 45 వేలు విరాళాన్ని పాఠశాల మైదానం అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు వర్ధమాన రవిశంకర్ సర్కార్‌కి అందజేశారు. ఈ సందర్భంగా సర్కారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు గుబ్బల చంద్రమౌళీశ్వరి, రాయుడు చంద్రశేఖర్, అనంతపల్లి కృష్ణలు ఒక్కొక్కరు గ్రూప్ 10, వేలు చొప్పున 30 వేలు, అనంతపల్లి కిరణ్, రూ.5 వేలు, అనంతపల్లి రాజా పండు, రూ5 వేలు, కుక్కల శివశంకర్ ప్రసాద్ రూ.5 వేలు అందజేసిన వారిలో ఉన్నారునీ మొగల్తూరు హై స్కూల్ మైదానం అభివృద్ధికి దాతలు ఎవరైనా ఉన్నట్లయితే ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనంతపల్లి కృష్ణ, వేంద్ర నాగరాజు, గుండు రాంకుమార్ తదితరులు ఉన్నారు.

## మొగల్తూరులో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**మొగల్తూరు. జూలై 8 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రమైన మొగల్తూరులో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రజలకు చేపట్టిన శాశ్వత అభివృద్ధి సంక్షేమ పథకాలను అభిమానులు పలువురు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు జడ్పిటిసి తిరుమనీ బాపూజీ, మొగల్తూరు గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, మొగల్తూరు పట్టణ వైకాపా అధ్యక్షుడు కుక్కల కృష్ణమోహన్ మరియు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూర్మావతారంలో జగన్నాథ స్వామి



**అనకాపల్లి,జూలై 8 (ఆంధ్రపత్రిక):**గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథయాత్ర మహోత్సవ భాగంగా రెండవ రోజు సోమవారం గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజమ్మ హాలు వద్ద కొలువైన సుభద్రా బలభద్ర జగన్నాథ స్వామి వారు సోమవారం భక్తులకు కూర్మ అవతారాలు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమం ఆలయ ఉత్సవ్ కమిటీ చైర్మన్‌గా దాడి బుజ్జి, ఆలయం ఈవో రాజా సులోచన, ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ,డైరెక్టర్లు. బొండా రమేష్, అనకాపల్లి మోహన్ రావు, బోద్దేడ వెంకట చలపతిరావు, కాంద్రేగుల వెంకట వీర అప్పారావు, బుగత కోటేశ్వరరావు, యల్లమల్లి ధనలక్ష్మి, బుద్ద లక్ష్మీ అప్పారావు, శరగడం కృష్ణ టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# ఆదిపర్వం చిత్రానికి హైలైట్ మంచు లక్ష్మి

**పాత్రికేయుల సమావేశంలో దర్శకులు సంజీవ్ మేగోటి**





**విజయవాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక):** "ఆదిపర్వం" ఇది ఎనిమిది వందల సంవత్సరాల క్రితం తెలుగు రాష్ట్రాల్లోని ఓ అమ్మవారి గుడి చుట్టూ జరిగిన యదార్థ సంఘటనల నుండి అల్లుకున్న కథ, ఆ అమ్మవారిని నమ్ముకున్న ఓ భక్తురాలి కథ. ఆ భక్తురాలిని దుష్ట శక్తుల నుండి కాపాడే ఓ క్షేత్రపాలకుడి కథ. ఫైర్ బ్రాండ్ మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి సంజీవ్ మేగోటి దర్శకుడు. రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్-ఎ.ఐ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త నిర్మాణంలో ఐదు భాషల్లో (తెలుగు-కన్నడ-హిందీ-తమిళ-మలయాళ) ఈ సినిమా రూపుదిద్దుకుంది. 1974 నుంచి 1992 మధ్య జరిగే పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. ఇటీవల ఐదు భాషల్లో విడుదలైన ట్రైలర్‌కు అసాధారణ స్పందన లభించింది. ఈ చిత్రం పాటలు "అన్విక ఆడియో" ద్వారా విడుదలయ్యాయి. దాదాపు రెండు వందల మందికి పైగా నటీనటులు ఈ చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమవుతుండడం చెప్పుకోదగ్గ విశేషం. ఈ చిత్ర యూనిట్ సోమవారం హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ..."బహు భాషల్లో రూపొందిన "ఆదిపర్వం" అద్భుతంగా రావడానికి మాకు సహకరించిన మా ఫైర్ బ్రాండ్ మంచు లక్ష్మిగారికి ఎప్పటికీ రుణపడి ఉంటాం. ఈ చిత్రానికి వందల మంది కృషి చేశారు. మంచు లక్ష్మి గారు ఈ చిత్రానికి హైలైట్. ఈ సినిమాతో నా కెరీర్ పదింతలు పెరుగుతుందన్న విశ్వాసం ఉంది. ఇంతమంది సహకారంతో అతి తక్కువ కాలంలో ఈ చిత్రం పూర్తి చేశాం. మా కష్టాన్ని గుర్తించి మా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాను. 1974-92 సంవత్సరాల మధ్య సాగే కథ ఇది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందన్నారు.ఈ కథను రెండు భాగాలుగా చేయబోతున్నాం. ఈ చిత్రంలో ప్రతి పాత్రకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. మంచు లక్ష్మి మాట్లాడుతూ, ఈ చిత్రంలో ఏడు రకాల పాత్రలు చేశాను. ఈ చిత్రంలో నటించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ చిత్రాన్ని మా డైరెక్టర్ ఎంతో తపనతో చేశారు. ఇలాంటి సోషియో ఫాంటసి చిత్రానికి నన్ను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు అన్నారు. ఈ కథ నాకు ఛాలెంజింగ్ గా అనిపించింది.ఓ క్యారెక్టర్ ఇచ్చినపుడు, ఆ క్యారెక్టర్‌కి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటాను. ఈ కథలో కూడా అలానే చేశాను. నటనకు అంతం లేదు. ఏ రంగానికి లేని ప్రాధాన్యం నటనకు ఉంటుంది. మా నాన్న గారి దగ్గర నుంచి ఎంతో నేర్చుకున్నాను. నటుడు శివ కంఠం నేని మాట్లాడుతూ ఈ చిత్రంలో అవకాశం కల్పించిన దర్శకులు సంజీవ్‌కి కృతజ్ఞతలు. జెమిని సురేష్ మాట్లాడుతూ ఈ సినిమాలో కథలో లీనమై పోయి చేశాను. ఈ క్రెడిట్ అంతా దర్శకులు సంజీవ్‌కి దక్కుతుంది. ఈ సినిమాలో మంచు లక్ష్మి విశ్వరూపం చూపించారన్నారు. రవీందర్ మాట్లాడుతూ, ఈ చిత్రం చాలా సహజంగా తీశారు. ఈ చిత్రాన్ని ఓవర్సీస్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. లిరిసిస్ట్ సాగర్ నారాయణ మాట్లాడుతో తనకు పాటలు రాసే అవకాశం ఇచ్చిన దర్శకులకు కృతజ్ఞతలు. మ్యూజిక్ డైరెక్టర్లు ప్రవీణ్ రెడ్డి, మాధవ్ సాయిబా, డిఓపి హరీష్, నటి గోరంట శ్రావణి, నటులు గూడా రామ కృష్ణ, బిఎన్ శర్మ, సాయి రాకేష్, హీరో వెంకట్ కిరణ్ తదితరులు ప్రసంగించారు.

మంచు లక్ష్మి, జెమిని సురేష్, హీరో వెంకట్ కిరణ్, డిఓపి హరీష్, లిరిసిస్ట్ సాగర్ నారాయణ, శివ కంఠంనేని, ఘంటా శ్రీనివాసరావు, గోరంట శ్రావణి, స్పాట్ లైట్ సినిమా అధినేత రవీందర్, సంగీత దర్శకులు ప్రవీణ్ రెడ్డి, మాధవ్ సాయిబా లతో పాటు గూడా రామకృష్ణ, శర్మ ఇతర నటినటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. **నటీనటులు:** మంచులక్ష్మి, శివకంఠంనేని, ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోనా, శ్రీజిత ఘోష్, వెంకట్ కిరణ్, సత్యప్రకాష్, సుహాసిని, హ్యారీ జోష్, సమ్మెట గాంధీ, యోగి కత్రి, గడ్డం నవీన్, ఢిల్లీ రాజేశ్వరి, జెమినీ సురేష్, బీఎన్ శర్మ, శ్రావణి, జ్యోతి, అయేషా, రావుల వెంకటేశ్వరరావు, సాయి రాకేష్, వనితారెడ్డి, గూడా రామకృష్ణ, రవిరెడ్డి, దేవిశ్రీ ప్రభు, దుగ్గిరెడ్డి వెంకటరెడ్డి, రాధాకృష్ణ, స్నేహ, లీలావతి, శ్రీరామ్ రమేష్, కైపా ప్రతాప్ రెడ్డి, చీరాల రాజేష్, చిల్లూరి రామకృష్ణ, జోగిపేట ప్రేమ్ కుమార్ (జాతిరత్నాలు), మృత్యుంజయ శర్మ తదితరులు. **సాంకేతికవర్గం:** సమర్పణ: రావుల వెంకటేశ్వరరావు, సినిమాటోగ్రఫీ: ఎస్ ఎన్ హరీష్, ఆర్ట్ : కేవీ రమణ, మ్యూజిక్: మాధవ్ సైబా - సంజీవ్ మేగోటి - బి.సుల్తాన్ వలి-ఓపెన్ బనానా-లుబెక్ లీ మార్విన్, సాహిత్యం: సాగర్ నారాయణ్-రాజాపురం శ్రీనాథ్-ఊటుకూరు రంగారావు-మనేకుర్తి మల్లికార్జున-రాజ్ కుమార్ సిరా, ఎడిటర్: పవన్ శేఖర్ పసుపులేటి, ఫైట్స్: నటరాజ్, కొరియోగ్రఫీ: సన్ రేస్ మాస్టర్, పబ్లిసిటీ డిజైనర్: రమణ బ్రష్, పి.ఆర్.ఓ: ధీరజ్-అప్పాజీ, కో డైరెక్టర్: అక్షయ్ కుమార్ సిరిమల్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఘంటా శ్రీనివాసరావు, సహ నిర్మాతలు: గోరెంట శ్రావణి-ప్రదీప్ కాటుకూటి-రవి దశిక- రవి మొదలవలస- శ్రీరామ్ వేగరాజు, నిర్మాత: ఎమ్.ఎస్.కె. రచన, దర్శకత్వం: సంజీవ్ మేగోటి.

# మంత్రాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు

- హాజరైన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

-నేను, నా కుటుంబ సభ్యులు ఉన్నంత సేపు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఎవ్వరూ భయపడ్డొదని ఎమ్మెల్యే భరోసా.



**మంత్రాలయం, జులై 8 (ఆంధ్రపత్రిక):** నియోజకవర్గంలో నేను, నా కుటుంబ సభ్యులు ఉన్నంత సేపు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భయపడాల్సిన పని లేదని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి భరోసా కల్పించారు. సోమవారం వైఎస్సార్ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని రాఘవేంద్ర సర్కిల్ లో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమారెడ్డి తో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయి గా నిలిచిపోయారని కొనియాడారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్రం మొత్తం టీడీపీ గాలి వీచిన అనంతపురం, కర్నూలు ఉమ్మడి జిల్లా లో వైఎస్సార్సీపీ తరుపున ఇద్దరే ఎమ్మెల్యే లుగా గెలవడం జరిగిందని అందులో ఒక్కటి బీసి సోదరుడు విరుపాక్షి, రెండో నేనే అని అన్నారు. నిజంగా నా నియోజకవర్గ ప్రజలే నాకు దేవులన్ని నాకు నాలుగు సార్లు ఓట్లు వేసి వేయించి గెలిపించిన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న,అధికారం లేదని ఎవ్వరూ అధైర్య పడొద్దని సూచించారు. జోహార్ వైఎస్సార్ అంటు నినాదాలు చేశారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య పూలమాల వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రోగప్ప, పెట్రోలు బంక్ శ్రీనివాసులు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, చెట్నేహల్లి సర్పంచ్ అంజిని, వగరూరు సర్పంచ్ వగరూరు లింగారెడ్డి, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, వీరనాగప్ప, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, రామాంజనేయులు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఓసీ అన్ని కులాల వారు తదితరులు పాల్గొన్నారు.

# "లక్కీ భాస్కర్"

## సెప్టెంబర్ 7న విడుదల

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న భారీ పాన్-ఇండియా చిత్రం



**విజయవాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక):** వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ "మహానటి", "సీతా రామం" వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న దుల్కర్, ఇప్పుడు "లక్కీ భాస్కర్" అనే మరో వైవిధ్యమైన పీరియడ్ డ్రామా చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. 1980-90 ల కాలంలో అసాధారణ స్థాయికి చేరుకున్న ఒక సాధారణ బ్యాంక్ క్యాషియర్ యొక్క ప్రయాణాన్ని "లక్కీ భాస్కర్" చిత్రంలో చూడబోతున్నాం. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్ మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఈ సినిమాని సెప్టెంబర్ 7వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు తాజాగా చిత్ర బృందం ప్రకటించింది."లక్కీ భాస్కర్" చిత్రీకరణ పూర్తయింది. ఈ చిత్రం కోసం నిర్మాతలు 80ల నాటి ముంబై నగరాన్ని హైదరాబాద్లో భారీ సెట్లతో పునర్నిర్మించారు. అలాగే ఆ కాలం నాటి బ్యాంకులను పోలి ఉండే భారీ బ్యాంక్ సెట్ను కూడా రూపొందించారు. నాణ్యమైన కంటెంట్ను అందించడమే లక్ష్యంగా, ఎక్కడా రాజీ పడకుండా అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటిగా దూసుకుపోతున్న సితార ఎంటర్టైన్మెంట్స్, "లక్కీ భాస్కర్" విషయంలో కూడా వెనకడుగు వేయకుండా అత్యంత భారీ స్థాయిలో చిత్రాన్ని రూపొందిస్తోంది. ఈ క్రమంలో భారీ సెట్లను నిర్మించింది. ఈ సినిమా పట్ల నిర్మాతలు ఎంతో నమ్మకంగా ఉన్నారు. "లక్కీ భాస్కర్" ప్రయాణం అందరినీ కట్టి పడేస్తుందని, ప్రతి ఒక్కరూ భాస్కర్ యొక్క అసాధారణ ప్రయాణంలో లీనమై పోతారని తెలిపారు. ప్రముఖ కళా దర్శకుడు బంగ్లాన్ విస్తృతంగా పరిశోధించి, అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతి సెట్లో సహజత్వం ఉట్టిపడేలా చేసి, 80ల నాటి ముంబై నగరాన్ని అందంగా సృష్టించారు. అలాగే, దర్శకుడు వెంకీ అట్లూరి ఆలోచనకు తగ్గట్టుగా ప్రముఖ ఛాయగ్రాహకుడు నిమిష్ రవి లక్కీ భాస్కర్ ప్రయాణాన్ని ఆకర్షణీయంగా కెమెరాలో బంధించారు.ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుద లైన టీజర్, "శ్రీమతి " గీతం విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను పెంచేశాయి.శ్రీకర స్టూడి యోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు, మలయాళం, హిందీ, తమిళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. తారాగణం: దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి,సంగీతం: జి.వి. ప్రకాష్ కుమార్,ఛాయాగ్రహణం: నిమిష్ రవి,కూర్పు: నవీన్ నూలి,రచన, దర్శకత్వం: వెంకీ అట్లూరి,నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, బ్యానర్స్: సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సమర్పణ: శ్రీకర స్టూడియోస్, పీఆర్ఓ: లక్ష్మీ వేణుగోపాల్

## శ్రీ కావమ్మ మారయ్య దేవాలయముకు

# వెండి కిరీటాలు బహూకరణ



**శ్రీకాళహస్తి ,జూలై 8 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తి గాంధీ వీధి శ్రీ కావమ్మ మందిరం నందు శ్రీకావమ్మ మారయ్యల తిరునాళ్లు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజు సోమవారం సారే సందర్భంగా శ్రీకాళహస్తి కావమ్మ గుడి వీధి వాస్తవ్యులు కాట్రపల్లి గోపి, రాజేశ్వరిలు శ్రీ కావమ్మ, మారయ్యల విగ్రహాలకు వెండి కిరీటాలు ఆలయ నిర్వాహకులు నెల్లూరు రవికుమార్, నెల్లూరు జగదీష్, నెల్లూరు కన్నయ్యలకు అందించారు. తిరుపతి బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, వారి సతీమణి కళ్యాణి విచ్చేసి శ్రీ కావమ్మ మారయ్యలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గాంధీ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**నందవరం, జులై 9(ఆంధ్రపత్రిక):** నందవరం మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు కోటేకల్ గ్రామంలో జరిగిన మోర్చి,రాజు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని నూతన దంపతులకు బహుమతిగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం ప్రధాన కార్యదర్శి శవల శాంతిరాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల కన్వీనర్ శవాల సత్యానందం, మాల సోమేశ్ (సుల్తాన్ )తదితరులు పాల్గొన్నారు.

# బేస్తవారిపేటలో రైతు భరోసా కార్యాలయంలో చోరీ

ఆదివారం అర్ధరాత్రి జరిగి ఉండొచ్చని అనుమానం



**బేస్తవారిపేట, జూలై 8(ఆంధ్రపత్రిక):** ప్రకాశం జిల్లా బేస్తవారిపేట పట్టణంలో స్థానిక రైతు భరోసా కార్యాలయంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు కార్యాలయం వెనుక వైపు తలుపులను పగలగొట్టి లోపలికి ప్రవేశించి ఒక ఎల్ఈడి టీవీ. ఐదు సీలింగ్ ఫ్యాన్లు. గ్యాస్ సిలిండర్.పోయ్యుని దొంగలిం చటం జరిగింది. ఉదయం కార్యాలయం సిబ్బంది తలుపులు తెరవగా వెనక వైపు డోరు తెరిచి ఉండటంతో విషయాన్ని గుర్తించి వెంటనే బేస్తవారిపేట ఎస్సై నరసింహారావుకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. దొంగలించిన వారు బెస్తర పేట మండల పరిధిలో గ్రామాలలో ఇద్దరు వ్యక్తులు హిందీలో మాట్లాడుతూ పివిపురం ఎస్సీ పాలెంకు వెళ్లి టీవీ ని అమ్ముతు న్నట్లుగా సమాచారం రావడంతో ఎస్ఐ నరసింహారావు తమ సిబ్బందితో గ్రామాలకు వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు. మార్కాపురం నుండి క్లూస్ టీం రంగప్రవేశం చేయటం జరిగింది. బేస్తవారి పేట మండల వ్యవసాయ అధికారిని జె మెర్సీ రాణి మాట్లాడుతూ కార్యాలయంలో దొంగిలించిన వారు నార్త్ ప్రాంతముకు చెందినవారుగా ఉండొచ్చని ప్రతినిధులతో తెలిపారు.

## ఘనంగా డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి

# జన్మదిన వేడుకలు



**బేస్తవారిపేట, జూలై 8(ఆంధ్రపత్రిక):** బేస్తవారిపేట మండలంలోని స్థానిక ఆర్కె నగర్ జంక్షన్ ఆవరణం నందు గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మార్కాపురం మాజీ శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల మూడు నెలలు ముఖ్యమంత్రిగా చేసినటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అని అన్నారు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి కేకు కట్ చేసి స్థానిక కార్యకర్తలకు పంచి ఆనందం వ్యక్తం చేశారు ఇంతటి మహోన్నతమైన వ్యక్తికి జన్మదినం శుభాకాంక్షలు తెలుపుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట మండల అధ్యక్షుడు వేగినాటి ఓసూరారెడ్డి మండల నాయకులు కొండా రఘునాథరెడ్డి గుంటి చిరంజీవి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయ నేత.. వైఎస్ఆర్..



**హిందూపురం, జులై 8 (ఆంధ్రపత్రిక) :** ప్రజల సంక్షేమం కోసం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం వైఎస్ రాజశేఖరరెడ్డి అహర్నిశలు కృషి చేశారని నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త దీపిక వేణు పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన మహనీయుడు, పేదల పెన్నిధి, అపర భగీరథుడు, యుగానికి ఒక్కడు అయినటువంటి మహానేత దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం నియోజక వర్గ వైస్సార్సీపి ఇంచార్జి దీపిక వేణురెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వైయస్సార్ బస్టాండ్లో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. వైఎస్ఆర్ అమర్ రహే వైఎస్ఆర్ అమర్ రహే అని నినాదాలు చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల కోసం చేసిన మంచి పనులు ఎన్నటికీ గుర్తుంటాయని అన్నారు. భవిష్యత్ తరాలకు కూడా ఆయన మార్గదర్శకులన్నారు. ప్రజల మనసులు గెలుచుకునేలా, పేదల బతుకులు మార్చేలా అనేక నిర్ణయాలను వైఎస్ఆర్ తీసుకున్నారన్నారు. రైతాంగానికి తోడుగా నిలుస్తూ ఉచిత విద్యుత్ అందించారన్నారు. ఆరోగ్యశ్రీ, 108 వాహనాలను సమకూర్చి పేదలకు మెరుగైన వైద్యాన్ని చేరువ చేశారన్నారు. జలయజ్ఞం చేపట్టి అనేక సాగునీటి ప్రాజెక్టులు చేపట్టారని తెలిపారు. పేదల పిల్లలు ఉన్నత విద్య అభ్యసించాలన్న ఆలోచనతో ఫీజురీయింబర్స్మెంట్ పథకాన్ని తెచ్చిన ఘనత వైఎస్ఆర్దేన ని అన్నారు. రాయలసీమలో కరువును పారదోలేందుకు, కృష్ణా జలాల కోసం అనేక ఉద్యమాలు జరిగా యని గుర్తుచేశారు. అనంతపురం జిల్లాలో ఇప్పుడు సమృద్ధిగా నీరు లభిస్తోందంటే అందుకు కారణం హంద్రీనీవానేనని తెలియజేశారు. వైఎస్ఆర్ ఆలోచనలు, ఆయన స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ముందుకెళ్తున్నారని తెలిపారు. తండ్రి వైఎస్ఆర్ ఒక అడుగు ముందుకు వస్తే తనయుడిగా జగన్ రెండు అడుగులు ముందుకే వేస్తున్నారన్నారు. అదే విధంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.అదేవిదంగా మిట్టమీదపల్లిలో వైఎస్సార్సీ పీ నాయకులు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా నికి నాయకులు పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిదంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వైస్సార్సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి, వైస్సార్సీపీ నాయకులు నక్కలపల్లి శ్రీరామి రెడ్డి తదితరు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు, కో ఆప్షన్ మెంబర్లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు




**హిందూపురం, జులై 8 (ఆంధ్రపత్రిక):** ఈనెల 6,7వ తేదీలలో పాండిచ్చేరిలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో 5వ సౌత్ జోన్ పెంకాక్ సిలాట్ పోటీలు జరిగాయి. శ్రీ సత్యసాయి జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు పలు పతకాలను సాధించారు. వారిని రాష్ట్ర సౌత్ జోన్ సిలాట్ ప్రముఖులు పురిమిట్ల మనోజ్ సాయి, రాష్ట్ర కార్యదర్శి భరద్వాజ్ రెడ్డిలు అభినందించారు. విద్యార్థులు మరింత ఎక్కువగా సాధన చేసి జాతీయస్థాయి పోటీలలో రాణించాలని తమ వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఆశీర్వాదాలు విద్యార్థులకు ఎల్లపుడు ఉంటాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టును మొదటి స్థానంలో ఉంచడమే వారి ధ్యేయమన్నారు. పతకాలను సాధించిన విద్యార్థులు ఎం.తనీశ్వర్ రెడ్డి, కె.మీనా బంగారు పతకాలు, కె ఈశ్వర్, కే మధుర, ఎం.మదీహ, వి శరణ్యలు రజత పతకాలు, ఆర్. తన్విత రెడ్డి, ఎస్.నస్రిన్ లు కాంస్య పతకాలను సాధించారు. విద్యార్థులను జిల్లా కార్యదర్శి జనార్దన్ రెడ్డి, ప్రెసిడెంట్ పి.రఫిక్ అహ్మద్, ట్రెజరర్ ఎస్.రియాజ్ భాష లు అభినందించారు. విద్యార్థులకు పోటీలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన పాఠశాలల యజమాన్యాలకు, ఆర్థిక సహాయం అందిం చిన దాతలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులకు తోడ్పాటు అందిస్తే వారు మరింత నైపుణ్యాలను నేర్చుకుని జాతీయ స్థాయి పోటీలకు వెళ్లగలరని అన్నారు.

## పోలీస్ అధికారి స్వర్గీయ ఇలియాజ్ సేట్

# పుస్తక సావనీర్ ఆవిష్కరణ



**హిందూపురం, జులై 8 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని జెవిఎస్ ప్యాలెస్ లో రిటైర్డ్ ఎస్పీ మరియు మాజీ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఇలియాజ్ సేట్ జ్ఞాపకార్థం నింకంపల్లి జామియా మసీదు ముతవల్లీషేక్ అంజద్ ఆధ్వర్యంలో సామాజిక సేవకుడు ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ఉమర్ ఫారూక్ ఖాన్ అధ్యక్షతన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరు విద్యావేత్త హుదా డిగ్రీ కాలేజీ కాలేజీ ప్రిన్స్ పల్ డాక్టర్ బీ.మునీర్ అహ్మద్గ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా సేట్ మసీదు ముతవల్లి అబూబకర్ సిద్దిక్ సేట్ పాల్గొన్నారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ స్వర్గీయ రిటైర్డ్ ఎస్పీ, మాజీ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఇలియాజ్ సేట్ నిజాయతీ గల అధికారిగా దేశ వ్యాప్తంగా సేవలు అందించారని, ప్రెసిడెంట్ మెడల్ తో పాటు ఉత్తమ పోలీస్ అధికారిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు, కోట్ల విజయభాస్కర్ రెడ్డి,వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రులతో పురస్కారాలు ఉత్తమ పోలీస్ మెడల్ సాధించారని ఉత్తమ సేవలు నిజాయతీకి మారుపేరు స్వర్గీయ ఇలియాజ్ సేట్ అని కొనియాడారు. రాబోవు కాలంలో ఆయన పేరిట విద్యార్థులకు పురస్కారాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పుస్తక సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇలియాజ్ సేట్, సిద్దిక్ సేట్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుభాన్ సేట్, మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ వహీద్ సాబ్, కుటుంబసభ్యులు ఆడిటర్ హిదాయత్ లతీఫ్ సేట్, అజీజ్ సేట్, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ఘనంగా

# వైయస్సార్ జయంతి వేడుకలు

**లేపాక్షి, జూలై 8 (ఆంధ్రపత్రిక):** మండలం కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో గల వైయస్సార్ విగ్రహం దగ్గర వైయస్సార్ జయంతి వేడుకలను వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట కేక్ కట్ చేసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం నాయకులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ప్రధాత పేదల గుండెల్లో గూడు కట్టుకున్న వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థిర స్థాయి గా నిలిచిపోయాడని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి లేపాక్షి మండల వైసీపీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ ఆదినారాయణ మరియు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి కావలసిన సిమెంటు వితరణ




**లేపాక్షి, జూలై 8 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని స్థానిక పిల్ల గుండ్ల కాలనీలో కురువ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయ నిర్మాణానికి మండల కన్వీనర్ నారాయణస్వామి సిమెంటును వితరణ చేశారు. ఈ సందర్భంగా కురువ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, స్థానిక సర్పంచ్ ఆదినారాయణ జడ్పిటిసి బడాల శ్రీనివాసరెడ్డి కార్యకర్తలు, కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు వైయస్సార్



**చౌడేపల్లి,జూలై08 (ఆంధ్రపత్రిక):** ప్రజారాజక పాలనను అందించి అందరి మనసుల్లో చిరస్మరణీయుడుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలచిపో తాడని పలువురు వక్తలు అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ 75వ జయంతిని పురస్కరించుకొని, స్థానిక బస్టాండ్ నందు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విగ్రహం ముందు కేక్ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధిలో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకొని వైయస్ రాజశేఖర్ రెడ్డి అందరి గుండెల్లో గూడు కట్టుకున్నారన్నారు. అలాంటి వ్యక్తిని ప్రాతఃకాల సమయంలో తలుసు కోవాలన్నారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనను గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హరీష్ రాయల్, బోయకొండ మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు పవన్ రాయల్, రుక్మిణమ్మ, మాజీ మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగ భూషణం రెడ్డి, ఓబులేసు, వెంకటరమణ,కళ్యాణ్ భరత్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయకొండ ఈవోగా ఏకాంబరం

# బాధ్యతలు స్వీకరణ



**చౌడేపల్లి,జూలై08(ఆంధ్రపత్రిక):** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయ ముఖ్య కార్య నిర్వహణాధి కారిగా ఏకాంబరం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఈ మేరకు ఆయన బోయకొండపై కార్యాలయంలో చంద్రమౌళి, చేతుల మీదుగా తన బాధ్యతలను తీసుకున్నారు. అనంతరం అమ్మవారి ని దర్శించుకున్నారు. అధికార సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తా

- పవన్ కళ్యాణ్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
- శాసన మండలి సభ్యునిగా ధ్రువీకరణ పత్రం స్వీకరించిన పి.హరిప్రసాద్

**విజయవాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక):**రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శాసన మండలి సభ్యులు పి.హరిప్రసాద్ స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమిలో భాగంగా జనసేన తరపున నామినేషన్ దాఖలు చేసిన హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం అసెంబ్లీలో



రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రాన్ని స్వీకరించారు. అనంతరం పి.హరిప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ "ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం సంతోషంగా ఉంది. శాసన మండలి సభ్యత్వాన్ని బాధ్యతాయుతమైన పదవిగా భావిస్తున్నాను. నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఉప ముఖ్యమంత్రి మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, జనసేన, టీడీపీ నాయకులకు ధన్యవాదాలు. పవన్ కళ్యాణ్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. శాసన మండలి తొలి సమావేశాల ప్రారంభానికి సమయం ఉన్నందున కౌన్సిల్ సమావేశాలు, ప్రశ్నోత్తరాలు, చర్చ, భవిష్యత్తులో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై అధ్యయనం చేయడానికి నాకు ఈ సమయం ఉపయోగపడుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిల్లపల్లి శ్రీనివాస్, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, చోడిశెట్టి చంద్రశేఖర్, తాడిశెట్టి నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సోమవారం విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో గోదావరి, కృష్ణా జలాల శంకుస్థాపనపై పూజలు నిర్వహించిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్







ఒంగోలులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు నూతనంగా ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, జనసేన జిల్లా ఇంచార్జి షేక్ రియాజ్ మరియు పలువురు నాయకులు, అధికారులు

# ధరల స్థిరీకరణ కోసం సమావేశం



**విజయవాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలోని కందిపప్పు బియ్యం వర్తకులతో ధరల స్థిరీకరణ కోసం సమావేశము జరిగినది. ఈ సమావేశంలో హెూల్ సేలర్స్, రైస్ మిల్లర్స్ మరియు సప్లయర్స్ పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున నాతోపాటు సిద్దార్థ జైన్ ఐఎఎస్, మరియు వీర పాండియన్, ఐఎఎస్ పాల్గొన్నారు. ఈ గురువారం అనగా 11.07.2024 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లలో ప్రజలకు సరసమైన ధరలకు ఈ క్రింద విధముగా సరఫరా చేయుటకు నిర్ణయించడం జరిగినది.

| కందిపప్పు: బహిరంగ మార్కెట్ ధర : రూ.181-00. | రైస్ (స్టీమ్డ్): మార్కెట్ ధర: రూ..55.85 | రైస్ (ముడి) మార్కెట్ ధర : రూ..52.40 |
|---|---|---|
| రైతు బజార్లో అమ్ముటకు వర్తకులు అంగీకరించిన ధర 160-00 | రైతు బజార్లో అమ్ముటకు వర్తకులు అంగీకరించిన ధర : 49-00 | రైతు బజార్లో అమ్ముటకు వర్తకులు అంగీకరించిన ధర : 48-00 |



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొనేందుకు సోమవారం నగరానికి చేరుకున్న తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డా. జి.సృజన..

# దివ్యాంగ విద్యార్థులకు లోకేశ్ చేయూత




**అమరావతి, జూలై 8 (ఆంధ్రపత్రిక):**పలువురు విద్యార్థులకు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ల్యాప్ ట్యాప్‌లు పంపిణీ చేశారు. వీరంతా జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన దివ్యాంగ విద్యార్థులు. ఇటీవలే ఆ విద్యార్థులకు నారా లోకేశ్ కారణంగా మేలు చేకూరిన సంగతి తెలిసిందే. నారా లోకేశ్ ఆదేశాల మేరకు సత్వరం జీవో 225 విడుదల చేయడం వల్ల.. రాష్ట్రంలోని కొంత మంది దివ్యాంగులైన విద్యార్థులు ఎంతో సాయం పొందారు. ప్రభుత్వం జారీ చేసిన ఆ జీవో వల్ల ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో 25 మంది దివ్యాంగ విద్యార్థులు సీట్లు పొందారు. దీంతో ఆ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఉండవల్లిలోని మంత్రి నారా లోకేశ్ నివాసానికి వచ్చారు. జీవో జారీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులను మంత్రి లోకేశ్ అభినందించారు. వారికి ఉచితంగా ల్యాప్ టాప్‌లను అందించారు. 'సింపుల్ గవర్నమెంట్-ఎఫెక్టివ్ గవర్నెన్స్' విధానంతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా చెప్పారు.

# వైఎస్సార్ రైతు భరోసా పేరు మార్పు

**విజయవాడ, జూలై 8 (ఆంధ్రపత్రిక):** అధికారంలోకి వస్తే రైతులకు రూ.20 వేలు ఇస్తామని టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. అందులో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే పథకం పేరు మార్పు చేసింది. అదే విధంగా మూడు విడతల్లో ఈ మొత్తం రైతుల ఖాతాల్లో జమ చేసే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. పథకం పేరు మార్పుతో ఏపీ ప్రభుత్వం రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అందించే పథకం పేరు అన్నదాత సుఖీభవగా ఖరారు చేసింది. ఇందు కోసం కొత్తగా ఒక పోర్టల్ సిద్ధం చేస్తోంది.













## మంగళగిరిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి..





ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com